తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM గుంటూరు : fb.com/vaartha

Published from Guntur,Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

4-8-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 186 పేజీలు: 10+2 వెల: 8.00



4-8pg2exHMNWJQE.qxd:4-8pg2exHMNWJQE.qxd 01/01/01 8:13 AM Page 1





శనివారం న్యూఢిల్లీలోని అగ్రికల్చర్ సైన్స్ సెంటర్ ఎగ్జిబిషన్‌ను ప్రధాని మోడీ ప్రారంభించిన దృశ్యం

# యామినీ కృష్ణమూర్తి ఇక లేరు

>> ఢిల్లీలోని అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న యామిని శనివారం అక్కడే తుది శ్వాస విడిచారు. భరత నాట్యం,కూచిపూడి నృత్య రీతుల్లో యామిని కృష్ణమూర్తి విశేష పేరు ప్రఖ్యాతలను రాష్ట్ర, జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో సాధించారు. సంప్రదాయక నృత్యరీతులతో పాటు ఆమె నాట్యం ప్రక్రియల్లో అనేక కూర్పులు, మార్పులు చేసి తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకున్నారు.ఉమ్మడి చిత్తూరు జిల్లా మదనపల్లెలో యామిని 1940లో జన్మించారు. ప్రఖ్యాత నృత్యకారిణి,గురువు రుక్మిణీదేవి అరుండల్ వద్ద శిష్యరికం చేసారు.1957లో చెన్నపట్టణం(చెన్నయి)లో తొలి నృత్య ప్రదర్శన ఇచ్చారు.1968లో పద్మశ్రీ,1977లో సంగీత అకాడమీ అవార్డు, 2016 పద్మవిభూషణ్ పురస్కారం లభించింది.యామినీ కృష్ణమూర్తి టిటిడి ఆస్థాన నాట్యకళాకారిణిగాను సేవలు అందించారు. ఆమె ఒడిస్సీ నత్యరీతిలోను ప్రావీణ్యం సంపాదించారు. గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు వేర్వేరు ప్రకటనల్లో తీవ్ర విచారం వ్యక్తం చేసారు.ప్రపంచ తెలుగు రచయితల సంఘం గౌరవ అధ్యక్షుడు, ఎంఎల్‌ఏ మండలి బుద్ధప్రసాద్ యామిని మృతిపట్ల విచారం వ్యక్తం చేసారు.

# కౌలు రైతు చట్టం రద్దు!

>> కూడా న్యాయం జరగాలన్నారు.సాగు చేసే ప్రతిరైతుకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. టిడిపి హయాంలో నూతన సంస్కరణలతో రైతుల జీవితాల్లో మార్పు రావాలన్నారు.కౌలు రైతులను సహకార సంఘాల్లో సభ్యులుగా చేర్చి కౌలు రైతుల రుణాలు ఇవ్వాలన్నారు.పెత్తందారులకు కాకుండా పేదరికంలో ఉన్న రైతులకు రుణాలు ఇవ్వాలని స్పష్టం చేసారు.ఇప్పటి నుంచే పరిస్థితులు మారాలన్నారు.బ్యాంకులకు దీటుగా సహకార సంఘాలను తీర్చిదిద్దాలన్నారు.వ్యవస్థలో లోపాలు సరిదిద్వాలన్నారు.డిజిటైలేజషన్‌తో అక్రమాలకు చెక్ చెప్పగలమన్నారు.సహకార సంఘాల్లో అవినీతిపై విచారణ జరిపిస్తామన్నారు.ఆప్కాబ్ సేవలు విస్తృతం చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.ఆప్కాబ్, డిసిసిబి సహకార సంఘాల్లో జవాబుదారీతనం పారదర్శకంగా సేవలు అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు.సహకార వ్యవస్థలో ఇ కెవైసీ అమలు చేయడంతో పాటు ఇ-ఆఫీస్ విధానంలో కార్యకలాపాలు జరిగేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసారు. పెత్తందారులకు కాకుండా పేదరికంలో ఉన్న రైతులకే రుణాలు ఇచ్చే విషయంలో ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు.సిఎం చంద్రబాబు నేతృత్వంలో సహకార శాఖలో నూతన సంస్కరణలతో రైతుల జీవితాల్లో మార్పుకు కృషి చేస్తానన్నారు.బ్యాంకులకు దీటుగా సహకార సంఘాలను తీర్చి దిద్దాలని స్పష్టం చేసారు.వ్యవసాయరంగాభివృద్ధి సహకార బ్యాంకుల ద్వారా ప్రయోజనకరంగా రుణాలను అందిస్తామన్నారు.యాంత్రీక వినియోగానికి రుణాలు ఇవ్వనున్నట్లు తెలిపారు.

# అధికార్లను వదలం

>> కొందరు బాధితుల ఆయన ఎదుట ఆవేదన వ్యక్తం చేసారు.కొందరు మహిళలు,యువతులు సిఎం చంద్రబాబును కలిసి ఆయా అంశాలపై ఆయనకు ఫిర్యాదు చేసారు.ప్రతి ఒక్కరి సమస్యలు పరిష్కరిస్తామని చంద్రబాబు వారికి తెలిపారు.పార్టీ నాయకులు,కార్యకర్తలతో ఎన్టీఆర్ భవనం హడావిడిగా కన్పించింది.సీఎం చంద్రబాబు ఒక పక్క ఫిర్యాదులు స్వీకరిస్తే,మరో పక్క మంత్రులు ఫిర్యాదులు స్వీకరించారు.

**రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నాం**

ధాన్యం సేకరణ విధానం, రేషన్ బియ్యం సరఫరా, డోర్ డెలివరీ విధానం పనితీరు, నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణ వంటి అంశాలో ప్రభుత్వం పూర్తి మార్పులు తీసుకుని వస్తోందని సిఎం చంద్రబాబుతెలిపారు. ఎక్స్ (ట్వీటరు) వేదికగా ఈ విషయంపై ఆయన పలు విషయాలు వెల్లడించారు.గత ప్రభుత్వం ధాన్యం సేకరణ విధానాన్ని అస్తవ్యస్తం చేసి రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేసిందన్న విషయాన్ని గుర్తించాలన్నారు.ధాన్యం కొనుగోళ్ళు చేసిన గత ప్రభుత్వం చెల్లింపులు జరపలేదన్నారు. రానున్న రోజుల్లో ఆ తరహా ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించామన్నారు. 2019 ముందు వరకు సివిల్ సప్లై శాఖ అప్పులు రూ.41550 కోట్లకు తీసుకువెళ్లి సివిల్ సప్లై శాఖను నాశనం చేసిందని అన్నారు. పౌరసరఫరాలు, ధాన్యం సేకరణ తదితరంశాలపై సీఎం చంద్రబాబు సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు, ఇందులో రాష్ట్రంలో నిత్యవసర వస్తువుల ధరల నియంత్రణపై దృష్టిపెట్టాలని సీఎం అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం సివిల్ సప్లై శాఖ ద్వారా 2,372 కౌంటర్లు ఏర్పాటు చేసి మార్కెట్ రేటు కంటే చాలా తక్కువ ధరకే కందిపప్పు బియ్యం అమ్మకాలు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. రేషన్ షాపుల్లో మరిన్ని సరుకులు తక్కువ ధరకు అమ్మాలని అధికారులకు సిఎం సూచించారు.

# తిరుమలేశుని దర్శనం!

>> ఎండకు,వానకు సామాన్యభక్తుల కష్టాలు వర్ణనాతీతం. సర్వదర్శనానికి రద్దీరోజుల్లో, వారాంతంరోజుల్లో ఏకంగా 24గంటల నుండి 30 గంటలు నిరీక్షించాల్సి న పరిస్థితులు వున్నాయి. దీంతో వేలకిలోమీటర్లు దూరం నుండి తిరుమలకు వచ్చిన భక్తులకు క్యూలైన్లలోనే దేవుడు కనిపిస్తుంటాడు. గంటలతరబడి దర్శనానికి వేచి వుండాల్సి న అవసరం ఎందుకనేది ఇప్పుడు గుర్తించారు. ఆన్‌లైన్‌లో 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాలు కలిగిన భక్తులతోబాటు కాలినడకన తిరుమలకు చేరుకున్న దివ్యదర్శనమ్ భక్తులకు ఎంత సమయం పడుతుందనే కోణంలో ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ వెంకయ్యచౌదరి రంగంలోకి దిగారు. దేవదేవుని క్షణకాల దర్శనమ్ కోసం సామాన్యభక్తుడికి ఇబ్బంది లేకుండా చూడాలనే తపన ఆ ఇద్దరి అధికారుల్లో స్పష్టంగా తెలుస్తోంది. ప్రతిభక్తుడిలో దేవుని దర్శనానంతరం తిరుగుప్రయాణంలో సంతోషం చూసేలా పనిచేసే దిశగా అడుగులువేస్తున్నారు. వీలైనంత త్వరగా సాధారణ సర్వదర్శనమ్ భక్తులకేగాక టైమ్‌స్లాట్ సర్వదర్శనం భక్తులకు స్వామి దర్శనమ్ కొన్ని గంటల్లోపే చేయించాలని నిర్ణయంతో ఉన్నారు. వారాంతం, ప్రత్యేకపర్వదినాల్లో తిరుమలలో అశేష భక్తుల రద్దీ సమయాల్లో క్యూలైన్లను నియంత్రించడమే ధ్యేయంగా పెట్టుకున్నారు. ఆలయంలోపల కూడా గంటకు సరాసరి 4,500మంది భక్తులకు ఆనందనిలయుడ్ని మహాలఘులో దర్శించుకునే వెసలుబాటు కల్పిస్తున్నా గంటలతరబడి కంపార్టుమెంట్లలో నిరీక్షణ కష్టాలు తప్పడంలేదు.

**వీలైనంత త్వరగా స్వామి దర్శనం!:**

ఆ వ ద వె ఋ క ం ్క ల వా డ ు . . . వ డ్డీ కా న ు ల వేంకటేశ్వరస్వామిని క్షణకాలం దర్శనం కోసం దేశవిదేశాలనుండి రోజువారీగా తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య రెట్టింపవుతోంది. నిత్యం 1.20 లక్షలమందివరకు భక్తులు వస్తున్నారు. రోజువారీగా 80వేలమంది వరకు మాత్రమే భక్తులకు తిరుమలేశుని దర్శనం చేయించే అవకాశం కలుగుతోంది. మిగిలిన మరో 30-40వేల మంది భక్తులు వైకుంఠమ్ 2క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లలోనో, ఆరుబయటే నిరీక్షణ ఉంది. రెట్టింపవుతున్న భక్తులకు సకాలంలో ,తక్కువ సమయంలో గోవిందుని దర్శనం చేయించాలనే సదుద్దేశం రాష్ట్ర ప్రభుత్వం, సిఎం చంద్రబాబు మదిలోఉంది. దీన్ని ప్రస్తుత టిటిడి ఇఒ, అదనపు ఇఒ శ్యామలరావు, వెంకయ్యచౌదరి అమలుచేసే దిశగా అడుగులు వేస్తున్నారు. వైకుంఠమ్ కంపార్టుమెంట్లలోనికి అనుమతించిన భక్తులకు వీలైనంత త్వరగా 5-6గంటల్లోగానీ, 6-7గంటల్లోనే దర్శనమ్ ముగించేలా చూడాలని ప్రణాళికలు వేస్తున్నారు. శుక్రవారం డయల్ యువర్ ఇఒ కార్యక్రమంలో కొందరు భక్తులు త్వరగా దర్శనం చేయించడంపై చూడాలని విజ్ఞప్తి చేయడంతో అధికారుల్లో కదలిక వచ్చింది. కంపార్టుమెంట్లలో భక్తులకు కల్పించిన ఉచిత టెలిఫోన్ సౌకర్యం, నిరంతరాయంగా అన్నప్రసాదాలు, అల్పాహారం, టీ,కాఫీ, పాలు, తాగు నీరు అందించడంపై మరింత దృష్టి సారించారు.తిరుమలేశుని దర్శనం కోసం వచ్చే ప్రతి భక్తుడు సంతోషంగా స్వామిని చూశామని మనసులో ఆనందం కలిగేలా కసరత్తు మొదలుపెట్టారు. రానున్న దసరా సెలవులకు, స్వామివారి సాలకట్ల బ్రహ్మోత్సవా లకు కంపార్టుమెంట్లలో సామాన్యభక్తులు నిరీక్షణ సమయం బాగా కుదించాలనేది టిటిడి అధికారుల్లో బలమైన ఆకాంక్ష.



శనివారం ఉత్తరప్రదేశ్‌లో ఏడవ అంతర్జాతీయ ఎక్స్‌పోను ప్రారంభించిన కేంద్రమంత్రి గజేంద్ర సింగ్

# కోర్టుకు రావాలని జడ్జిని బెదరించిన ఐఏఎస్!

**శ్రీనగర్, ఆగస్టు 3 :** ఒక కేసులో పరిహారం చెల్లించాలని కోర్టు తీర్పును ఐఎఎస్ అధికారి లెక్కచేయలేదు. దీంతో ఆయన జీతాన్ని అటాచ్ చెల్లించలన్న కోర్టు తీర్పును ఐఏఎస్ అధికారి లెక్కచేయలేదు. దీంతో ఆయన జీతాన్ని అటాచ్ చేయాలని న్యాయమూర్తి తీర్పు ఇచ్చారు. అయితే ఆ జడ్జిపై ప్రతీకారం తీర్చుకునేందుకు ఐఏఎస్ అధికారి ప్రయత్నించారు. న్యాయమూర్తి నివాసానికి అధికారులను పంపి ఆయనను బెదిరించడంతో పాటు వేధింపులకు పాల్పడ్డారు. ఈ నేపథ్యంలో క్రిమినల్ ధిక్కారానికి పాల్పడిన ఐఎఎస్ అధికారికి హై కోర్టు సమన్లు జారీ చేసింది. జమ్ముకశ్మీర్‌లో ఈ సంఘటన జరిగింది. 2018 బ్యాచ్ ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ (ఐఏఎస్) అధికారి శ్యాంబీర్ సింగ్, 2022 నుంచి గందర్బాల్ జిల్లా కమిషనర్‌గా పనిచేస్తున్నారు. కాగా, ఒక కేసులో బాధిత పక్షానికి న్యాయస్థానం ద్వారా పరిహారం చెల్లించాలన్న 2022 అక్టోబరు నాటి కోర్టు డిక్రీని ఐఏఎస్ అధికారి శ్యాంబీర్ సింగ్ పాటించలేదు. దీంతో ఆయన జీతాన్ని అటాచ్ చేయాలని గందర్బాల్ జిల్లా కోర్టు జడ్జి ఫజాజ్ అహ్మద్ ఖురేషీ ఆదేశించారు. ఈ నేపథ్యంలో ఆ న్యాయమూర్తిపై ప్రతీకారం తీర్చుకునేందుకు డిప్యూటీ కమిషర్ ప్రయత్నించారు. జడ్జి ఫయాజ్ భయపెట్టేందుకు అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు. ప్రభుత్వ అధికారులను న్యాయమూర్తి ఇంటికి పంపి వేధించినట్లు ఆయనపై ఆరోపణలు వచ్చాయి.

మరోవైపు జడ్జి ఫియాజ్ అహ్మద్ ఖరేషీఫిర్యాదును జమ్మకశ్మీర్ హై కోర్టు తీవ్రంగా పరిగణించింది. గందర్బాల్ జిల్లా కమిషన్ శ్యాంబీర్ సింగ్‌కు సమన్లు జారీ చేసింది. ఆగస్టు 5న కోర్టుముందు హాజరు కావాలని పేర్కొంది. ఆ ఐఏఎస్ అధికారిపై వచ్చిన క్రిమినల్ ధిక్కార ఆరోపణలపై వ్యక్తిగతంగా సమాధానం ఇవ్వాలంటూ జస్టిస్ అతుల్ శ్రీధర్, జస్టిస్ సంజీవ్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం ఆదేశించింద. సమన్లు పట్టించుకోకపోయిన, కోర్టుకు హాజరు కాకపోయిన తీవ్రంగా పరిగనణిస్తామని హెచ్చరించింది. విచారణకు కోర్టుకు సహకరించేందుకు సీనియర్ న్యాయవాది రియాస్ అహ్మద్ జాన్‌ను అమికస్ క్యూరీగా హై కోర్టు నియమించింది.

# సమస్యలపై బాధ్యతగా స్పందించాలి

>> న్నామని, అయితే వాటిని బాధ్యతగా స్వీకరించి పరిష్కరించాలని ఆయన అధికారులను తన ప్రకటనలో స్పష్టం చేసారు. ప్రజారోగ్యం, పారిశుద్ధ్యం తదితరంశాల్లో వస్తున్న అభ్యర్ధనలపై వెంటనే స్పందించాలన్నారు. గ్రామాల్లో ప్రస్తుతం తరుణ వ్యాధులు ప్రబలే దిశలో పరిస్థితులున్నాయనే అధికారుల సమాచారాన్ని సీరియస్‌గా తీసుకోవాలన్నారు.ఎటువంటి ఆరోగ్య సమస్యలు తలెత్తకూడదన్నారు. మనకు వస్తున్న పిటిషన్‌లో బాలికలు,యువతల అదృశ్యం,వారికి వ్యతిరేకంగా జరుగుతున్న నేరాలపై ఉంటున్నందున ఆ దిశలో చర్యలు గట్టిగా తీసుకోవాలన్నారు. తమ పరిధిలోని మంత్రిత్వ శాఖలు,ఇతర ప్రభుత్వరంగ శాఖల పరిధిలో వచ్చే ఫిర్యాదుల విషయంలోను మన చర్యలు పరిష్కరించే దిశలో ఉండాలన్నారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 03/08/2024
M.R.P. ₹.2/-

SINGAM SERIES Dr No:5
1st Prize Rs.100000/- 534151
2nd Prize Rs.7000/- 98846
3rd Prize Rs.3500/-
17320 25879 26190 30495 35168
59226 60311 67773 93264 96531
4th Prize Rs.200/-
0170 0215 0478 5368 6058
6924 7343 7840 8419 9681
5th Prize Rs.100/-
0694 1718 2576 3681 4226
6366 7052 7146 7188 9865
6th Prize Rs.50/-
0088 2006 3467 5208 6972 8574
0752 2021 3566 5434 7072 8726
0837 2040 3731 5513 7210 8758
0858 2049 4093 5553 7398 8839
0985 2131 4187 5583 7575 8862
1065 2325 4236 5660 7796 8932
1080 2327 4593 5828 7875 8971
1123 2519 4716 6009 7891 9019
1174 2520 4772 6123 7944 9225
1325 2602 4878 6138 7961 9274
1415 2979 5053 6212 8067 9298
1419 3088 5063 6380 8110 9502
1685 3214 5065 6499 8170 9695
1819 3226 5068 6674 8223 9765
1865 3245 5119 6699 8251 9985
1962 3312 5127 6730 8272
1963 3354 5198 6960 8367

KUIL SERIES Dr No:5
1st Prize Rs.100000/- 600112
2nd Prize Rs.7000/- 42464
3rd Prize Rs.3500/-
08454 13867 19146 32564 42403
70086 76908 84121 85364 87810
4th Prize Rs.200/-
1371 2010 2858 3304 4452
5019 6953 7175 8293 8344
5th Prize Rs.100/-
1232 1852 2225 3228 4947
7300 7893 8673 9205 9658
6th Prize Rs.50/-
0305 1906 3046 4741 6516 8743
0394 1925 3487 4751 7011 8750
0810 1935 3715 5244 7037 9007
0907 1973 3730 5312 7160 9009
0939 2216 3815 5450 7209 9102
0946 2349 3853 5508 7232 9249
1234 2384 3882 5575 7329 9293
1365 2506 3948 5632 7593 9385
1404 2534 3957 5638 7603 9523
1418 2650 4070 5719 7788 9526
1564 2725 4078 5763 7954 9531
1578 2735 4155 6010 8162 9535
1665 2766 4190 6089 8174 9765
1792 2802 4225 6218 8308 9779
1827 2897 4359 6228 8312 9795
1872 2925 4542 6353 8591
1874 2949 4703 6479 8620

THE GOVERNMENT OF BODOLAND
Results of 03/08/2024
M.R.P. ₹.2/-

KUMARAN SERIES Dr No:5
1st Prize Rs.100000/- 336443
2nd Prize Rs.7000/- 36405
3rd Prize Rs.3500/-
35533 36871 40122 42617 47721
49356 61255 74223 90151 93983
4th Prize Rs.200/-
1072 2934 5049 5296 6003
6063 6141 7653 7933 9934
5th Prize Rs.100/-
0737 1678 3013 3668 4680
5816 7751 8051 8260 8463
6th Prize Rs.50/-
0024 1660 3186 4791 6471 8249
0231 1666 3280 5157 6596 8302
0265 1737 3314 5165 6602 8470
0316 1960 3338 5225 6636 8621
0410 2080 3406 5449 6726 8660
0500 2119 3604 5594 6826 8740
0536 2362 3645 5606 7088 9123
0701 2427 3796 5742 7106 9214
0771 2575 3955 5818 7175 9348
0950 2784 4001 5870 7233 9386
0997 2888 4060 5943 7328 9426
1016 2896 4069 5970 7352 9459
1160 2915 4169 5990 7433 9463
1163 3010 4530 6075 7682 9656
1220 3011 4613 6130 7704 9961
1446 3133 4755 6184 7780
1588 3144 4789 6192 7867

VISHNU SERIES Dr No:5
1st Prize Rs.100000/- 437542
2nd Prize Rs.7000/- 11710
3rd Prize Rs.3500/-
03166 05953 18227 28162 39412
52825 55891 80521 82513 92418
4th Prize Rs.200/-
0115 1166 3563 4084 4784
4919 6371 6739 7698 9117
5th Prize Rs.100/-
1323 2948 5311 6189 6704
7465 9257 9620 9969 9985
6th Prize Rs.50/-
0072 1804 3493 5009 6944 8401
0084 1912 3729 5144 7096 8545
0200 1996 3810 5184 7255 8548
0476 2012 4051 5536 7508 8876
0565 2014 4199 5596 7688 8877
0980 2059 4228 5608 7724 8925
1036 2180 4300 5621 7740 9002
1164 2184 4413 5698 7764 9151
1531 2565 4422 5835 7773 9262
1539 2881 4531 5846 7997 9278
1574 3052 4535 5949 8089 9295
1588 3177 4538 5989 8102 9355
1604 3223 4757 6060 8237 9475
1605 3286 4763 6078 8263 9850
1619 3330 4826 6192 8289 9880
1721 3386 4915 6489 8331
1739 3422 5002 6752 8378

ROSA SERIES Dr No:5
1st Prize Rs.100000/- 276144
2nd Prize Rs.7000/- 33838
3rd Prize Rs.3500/-
00565 05489 54060 55582 76834
83104 84688 85251 91196 98029
4th Prize Rs.200/-
0161 0328 1003 1024 1776
4229 4246 4393 8288 8552
5th Prize Rs.100/-
1774 1781 2828 3186 3337
3519 3793 4475 5178 7178
6th Prize Rs.50/-
0036 1857 4098 5457 7621 8623
0347 1921 4105 5646 7633 8729
0445 2051 4156 5704 7735 8799
0462 2073 4340 5860 7742 9121
0517 2143 4385 5871 7814 9233
0655 2339 4422 5932 8056 9257
0970 2474 4499 5942 8121 9331
1028 2500 4553 6159 8226 9465
1046 2538 4659 6220 8328 9497
1119 2543 4893 6268 8334 9604
1281 2700 4936 6324 8399 9805
1322 2867 4984 6376 8403 9867
1327 3424 5123 6385 8407 9907
1406 3630 5327 6845 8417 9949
1518 3788 5391 6866 8439 9964
1553 3989 5407 6911 8463
1653 4019 5451 7341 8486

DEAR SERIES Dr No:5
1st Prize Rs.100000/- 649672
2nd Prize Rs.7000/- 08105
3rd Prize Rs.3500/-
08910 11381 18125 24708 24950
38287 40306 42315 60774 69870
4th Prize Rs.200/-
0442 0689 0941 3066 4644
5041 5408 8046 8288 9949
5th Prize Rs.100/-
0407 2950 3513 4113 7622
7911 8713 8818 9354 9465
6th Prize Rs.50/-
0076 2242 3562 5068 6939 8991
0088 2399 3642 5101 7036 9067
0103 2409 3740 5384 7132 9089
0136 2491 3862 5515 7255 9113
0174 2522 3924 5538 7536 9140
0401 2563 4051 5545 7805 9166
0488 2642 4064 5884 8271 9268
0577 2834 4213 5924 8388 9370
0716 2900 4516 6124 8403 9491
0823 2963 4624 6215 8527 9526
1025 3096 4646 6222 8649 9559
1094 3111 4714 6348 8687 9731
1555 3127 4720 6664 8779 9735
1794 3294 4864 6849 8829 9741
1928 3313 4985 6883 8844 9822
1931 3413 5027 6896 8877
2110 3537 5035 6907 8913

SWARNALAXMI SERIES Dr No:5
1st Prize Rs.100000/- 139402
2nd Prize Rs.7000/- 41984
3rd Prize Rs.3500/-
17697 28246 39754 52626 63289
74373 74860 85656 96207 96516
4th Prize Rs.200/-
0150 0701 2526 3898 5048
7041 7431 8353 8479 8795
5th Prize Rs.100/-
0067 3463 3571 3874 4080
5588 5870 6836 7616 9124
6th Prize Rs.50/-
0116 1330 3526 5566 7082 8561
0123 1374 3604 5634 7170 8577
0369 1476 3635 5702 7229 8642
0513 1541 3824 5902 7264 8709
0652 1558 3842 5909 7420 8787
0664 1696 4124 6002 7484 8913
0723 1915 4216 6068 7508 9164
0797 1954 4292 6163 7623 9297
0857 2059 4461 6227 7632 9311
1049 2215 4549 6282 7688 9365
1083 2290 4656 6318 7939 9381
1124 2348 4663 6517 7987 9507
1139 2551 5057 6574 8190 9649
1140 2627 5104 6604 8221 9721
1290 2791 5137 6973 8229 9840
1324 3104 5342 7018 8323
1325 3165 5389 7044 8516

LION SERIES Dr No:5
1st Prize Rs.100000/- 262726
2nd Prize Rs.7000/- 95765
3rd Prize Rs.3500/-
16101 16901 27298 27902 38764
49688 51463 51876 73448 84185
4th Prize Rs.200/-
2539 2607 3323 4873 7965
8560 8824 8874 9169 9711
5th Prize Rs.100/-
0699 2121 4059 4870 4935
5431 5494 5782 8907 9099
6th Prize Rs.50/-
0062 1166 3699 5134 7423 8703
0203 1172 3752 5212 7581 8755
0319 1175 3907 5496 7587 8760
0337 1205 3966 5685 7707 9063
0347 1248 4223 5910 7719 9065
0397 1402 4334 6046 7893 9086
0408 1854 4529 6442 7899 9152
0442 2009 4593 6469 7968 9196
0505 2907 4732 6481 8038 9372
0510 3034 4761 6545 8359 9451
0531 3036 4788 6904 8420 9475
0539 3134 4796 6962 8423 9606
0638 3249 4801 7006 8430 9844
0666 3501 4861 7223 8510 9885
0757 3537 4906 7282 8542 9977
0851 3620 4929 7339 8568
0918 3678 4949 7341 8584

THANGAM SERIES Dr No:5
1st Prize Rs.100000/- 424704
2nd Prize Rs.7000/- 50314
3rd Prize Rs.3500/-
03944 46734 58104 64810 68751
72172 72222 76620 82514 98330
4th Prize Rs.200/-
0510 0861 2857 3246 3838
3916 4173 4594 5659 6900
5th Prize Rs.100/-
0237 0422 1119 3400 3405
4209 4917 6968 8800 9309

NALLANERAM SERIES Dr No:5
1st Prize Rs.100000/- 997905
2nd Prize Rs.7000/- 01507
3rd Prize Rs.3500/-
08285 17054 21790 25162 36458
49791 57096 64390 68400 81946
4th Prize Rs.200/-
0210 1590 1711 2442 3372
3587 5933 6174 6744 8537
5th Prize Rs.100/-
1416 1619 2601 2626 3681
4555 6836 7430 8826 9888

6th Prize Rs.50/-
0015 1773 2905 5172 6722 8732
0039 1844 2992 5184 6789 8813
0282 2241 3331 5264 6882 8894
0315 2243 3562 5376 6897 8951
0331 2353 3631 5396 7092 9040
0393 2361 4138 5486 7135 9113
0417 2405 4148 5524 7230 9159
0437 2443 4410 5699 7556 9221
0438 2608 4414 5785 7638 9464
0511 2655 4490 5803 7974 9488
0654 2705 4544 6022 7987 9584
0865 2710 4652 6152 8014 9622
1205 2756 4669 6237 8029 9669
1394 2785 4808 6275 8063 9840
1397 2827 4877 6487 8557 9893
1490 2853 4998 6573 8703
1534 2860 5169 6624 8730

6th Prize Rs.50/-
0109 2308 3671 5496 7240 8389
0263 2326 3750 5626 7243 8435
0295 2368 3833 5628 7276 8496
0531 2504 3876 5721 7409 8587
0571 2611 3885 5759 7599 8652
0615 2762 3932 5879 7680 8812
0790 2778 3952 5966 7790 8874
0918 2803 4057 6028 7881 8955
0991 2959 4070 6030 7936 8975
1027 3015 4407 6299 7981 9175
1037 3196 4462 6476 8000 9296
1110 3216 4502 6519 8024 9427
1264 3259 4656 6828 8127 9518
1266 3287 4695 6854 8217 9818
1903 3295 5224 6929 8239 9942
1924 3503 5241 6979 8296
1925 3539 5342 7014 8319

# పించన్లు మరో ఐదేళ్లు పొడిగింపు

>>చడం జరిగిందని, ప్రస్తుతం వారిలో 249 మంది మాత్రమే ఉన్నారని, ఇప్పుడు మిగిలిన వారిని కూడా తీసుకునేందుకు అనుమతించడం జరిగిందన్నారు. సిఆర్‌డిఎలో గతంలో 47 మంది కన్సల్టెంట్లు ఉండే వారిని, వారిలో 15 కన్సెల్టెన్సీల పనులు పూర్తి కావడంతో మిగిలిన 32 మంది కన్సల్టెంట్లను ఇప్పుడు తీసుకోవడానికి అథార్టీ నిర్ణయించిందన్నారు. గతంలో తమ ప్రభుత్వం 8,352.69 చదరపు కిలో మీటర్ల పరిధిలో సిఆర్‌డిఎ ఉండేలా నిర్ణయించడం జరిగిందనిన, ఆ పరిధిని గత ప్రభుత్వం 6993.24 చదరపు కిలో మీటర్లకు కుదించిందన్నారు. అయితే పాత విధానం మేరకు ఆ పరిధి ఉండాలని అథార్టీలో నిర్ణయించడం జరిగిందన్నారు. సిఆర్‌డిఎ నుండి ఎక్కువ భాగం తీసేసి పల్నాడు, బాపట్ల అథారిటీలు చేయడం జరిగిందని, అయితే ఆ అథారిటీలు ఉంటాయని, వాటిలోని సిఆర్‌డిఎ భాగాన్ని వెనక్కి తీసుకోవడం జరుగుతుందన్నారు. గతంలో కోర్ క్యాపిటల్ సిటీ 217 చదరపు కిలోమీటర్ల ఉండేలా మాస్టర్ ప్లాన్‌ను రూపొందించడం జరిగిందన్నారు.

అయితే ఇందులో 54 చదరపు కిలోమీటర్లు గల నాలుగు గ్రామాలను మంగళగిరి మున్సిపల్ కార్పొరేషన్‌లో కలపడం జరిగిందన్నారు. ఈ 54 చదరపు కిలోమీటర్లను తిరిగి కోర్ క్యాపిటల్ సిటీలో కలుపుతూ మొత్తం 217 చదరపు కిలోమీటర్ల పరిధిగా కోర్ క్యాపిటల్ సిటీని నిర్ణయించడమైందన్నారు.

## నిపుణులు పర్యటన

>> చింది. ఎన్జీవో నివాస భవన సముదాయాల్లో ఇనుప చువ్వలు భారీ తుప్పు పట్టాయి.వీటి విషయంలో ఏం చేయాలన్నది. ఇప్పుడే చెప్పలేమని నిపుణులు తెలిపారు.చువ్వలను పూర్తిగా తొలిగించిన తరువాత లేదా శుభ్రం చేసిన తరువాతే పనులు ప్రారంభించాల్సి వస్తుందని అభిప్రాయపడ్డారు. పూర్తి స్థాయి పరీక్షలు చేసిన తరువాతే సామర్థ్యం తేలుతుందని చెప్పారు.ఇందుకు చాలా సమయం పడుతుం దన్నారు. విభాగాధిపతులు బంగ్లాలో ఇనుప చువ్వలు, తుప్పుపట్టి.స్తంభాలు పలు చోట్ల పగుళ్లు ఏర్పడ్డాయని తెలిపారు.కట్టడాల పటిష్టతను అంచనా వేసేందుకు మట్టి పరీక్షలతో పాటు నాన్- డ్రిస్ట్రక్టివ్,కోర్ కటింగ్ పరీక్షలు నిర్వహించాలని సీఆర్డీఏ అధికారులకు నిపుణులు సూచించారు.

# రైల్వే స్టేషన్‌గా రాజమండ్రి

>> చిన వెంటనే స్పందించి, అధికారుల బృందాన్ని పంపిస్తానని, మీ ఆలోచనలు తెలియజేయాలన్నారు. అక్కడ మీరంతా ఎలా కావాలనుకుంటారో చెబితే వాటిని ఆమోదిస్తానని చెప్పారని ఆమె వివరించారు. డిఆర్ఎం నరేంద్ర పాటిల్ మాట్లాడుతూ ఎంపి, ఎమ్మెల్యేల సూచనలు తీసుకున్నామని, అన్నింటినీ క్రోడీకరించి రాజమండ్రి స్టేషన్‌ని అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. రైల్వే స్టేషన్ తూర్పు వైపు కూడా అభివృద్ధి చేస్తామన్నారు. రాజమండ్రి రోడు ్డ కం రైలు వంతెన పై భారీ వాహనాలు నిషేధించమని జిల్లా అధికారులకు స్పష్టంగా చెప్పామన్నారు. ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ తూర్పు రైల్వే స్టేషన్ రోడ్డును విస్తరణ చేయాలని నిర్ణయించామని తెలిపారు. రైల్వే మున్సిపల్ కార్పొరేషన్ సమన్వయంతో అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. హేవలాక్ వంతెన పర్యాటక రంగంగా అభివృద్ధి చేస్తామని వివరించారు. నల్లమిల్లి రామకృష్ణారెడి ్డ మాట్లాడుతూ అనేక రకాల ముడిసరుకుల దిగుమతి దృష్టిలో ఉంచుకుని బిక్కవోలు రైల్వే స్టేషన్ అభివృద్ధి చేయాలని కోరగా, డిఆర్ఎం సానుకూలంగా స్పందించారని తెలిపారు. కేశవరం దగ్గర ఆర్ఓబి ఏర్పాటు చేయాలని కోరగా సానుకూలంగా స్పందించారని చెప్పారు. ఇందుకు ల్యాండ్ ఎక్విజిషన్ చేయడానికి కృషి సాగిస్తామని చెప్పారు.

# అమెరికాలో 'పావు వంతు' భారత్!

>> డెవలప్‌మెంట్ రిపోర్టు 2024 : ది మిడిల్ ఇన్‌కమ్ ట్రాప్ పేర్కొంది. 2023 చివరినాటికి 108దేశాలను మధ్య ఆదాయ దేశాలుగా వర్గీకరించారు. వీటి వార్షిక తలసరి జిడిపి 1,136 డాలర్ల నుంచి 13,845 డాలర్ల శ్రేణిలో ఉంది. ఈ దేశాల్లో 600 కోట్ల జనాభా ఉండగా.. ఇది ప్రపంచ జనాభాలో 75 శాతానికి సమానం. ఈ జనాభాలో ప్రతి ముగ్గురిలో ఒకరు తీవ్రమైన పేదరికంలో జీవిస్తు న్నారు. వేగంగా వృద్ధాప్య జనాభా పెరుగుతుం డటం, అప్పుల పెరుగుదల, భౌగోళిక, రాజకీయ, వాణిజ్య ఘర్షణలు, పర్యావరణాన్ని కలుషితం చేయకుండా ఆర్థిక పురోగతిని వేగవంతం చేయ డంలో ఇబ్బందులు వంటివి ఇందులో ఉన్నాయని పేర్కొంది. చాలా మధ్య ఆదాయ దేశాలు గత శతాబ్ద ప్లేబుక్‌నే వాడుతున్నాయని, ముఖ్యంగా పెట్టుబడులను విస్తరించడానికి రూపొందించిన విధానాలపై ఆధారపడుతున్నా యని నివేదిక పేర్కొంది. ఇది ఫస్ట్‌గేర్‌లో కారును నడుపుతూ వేగంగా వెళ్లేందుకు ప్రయత్నించడం వంటిదని తెలిపింది. పాత ప్లేబుక్‌కే కట్టుబడి ఉంటే చాలా అభివృద్ధి చెందుతున్నదేశాలు శతాబ్దం మధ్య కాలా నికి సహేతుకమైన సంపన్న సమాజాలను సృష్టించే పోటీని కోల్పోతాయని ప్రపంచ బ్యాంకు గ్రూప్ చీఫ్ ఎకనామిస్ట్, డెవలప్‌మెంట్ ఎకనామిక్స్ సీనియర్ వైస్‌ప్రెసిడెంట్ ఇందెర్మిత్ గిల్ పేర్కొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 04-08-2024, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆషాఢమాసం, దక్షిణాయనం,
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం,
అమావాస్య సా.4.43
పుష్యమి మ.1.25
వర్జ్యం రా.3.15-4.58
దు.సా.5.01-5.53
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** సంతానం విదేశాలలో విద్య, ఉద్యోగావకాశాలు పొందుతారు. వస్త్రా కొనుగోలు.

**వృషభం :** వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది.

**మిథునం:** ఎంతటి వారినైన మాటలతో ఆకట్టుకుంటారు. ఆకస్మిక ప్రయాణాలు కలిసి వస్తాయి.

**కర్కాటకం :** రాజకీయ, పారిశ్రామిక రంగాల వారికి కొంత వరకు కలిసి వచ్చే కాలం.

**సింహం :** నూతన మిత్రుల పరియమై కొత్త వ్యాపారాలు ప్రారంభిస్తారు. ధనం లాభం.

**కన్య :** బంధువుల నుండి అరుదైన ఆహ్వానాలు అందుతాయి. క్రయ విక్రయాలలో ప్రోత్సాహం.

**తుల:** జీవిత భాగస్వామి నుండి ధన, వస్తు లాభాలు పొందుతారు. ఆహ్వానాలు అందుతాయి.

**వృశ్చికం:** వృత్తి వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు. రుణాలు తీరి ఊపిరి పీల్చుకుంటారు.

**ధనుస్సు:** ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. అందరిలోనూ గుర్తింపు రాగలదు.

**మకరం:** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన ఉంటుంది. ప్రయాణాలలో నూతన పరిచయాలు.

**కుంభం :** దూరప్రాంతాల నుండి కీలక సమాచారం అందుతుంది. కాంట్రాక్టులు దక్కుతాయి.

**మీనం :** పట్టుదలతో ముందుకు సాగుతారు. ఉద్యోగాలలో పదోన్నతులు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

గుంటూరు fb.com/vaartha

Published from Guntur,Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

4-8-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 186 పేజీలు: 10+2 వెల: 8.00



కోర్టుకు రావాలని జడ్జిని బెదరించిన ఐఎఎస్! 2లో

కమలా హారిస్‌తో డిబేట్‌కు ట్రంప్ ఓకే 5లో


# అవినీతి అధికార్లను వదలం

## ఫిర్యాదులలో ఎక్కువ రెవెన్యూ వ్యవస్థలే

### ప్రజలనుంచి వినతులు స్వీకరించిన సిఎం చంద్రబాబు

### టిడిపి కేంద్ర కార్యాలయంలో సిఎం బిజీబిజీ

### ఇక నియోజకవర్గాలు, జిల్లాలోని టిడిపి కార్యాలయాల్లో వినతుల స్వీకరణ: చంద్రబాబు



శనివారం మంగళగిరిలో ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ,ఆగస్టు 3,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో అక్రమమార్గాల్లో పేదల భూములను పెత్తందారులకు కట్టబెట్టేందుకు ప్రయత్నించిన ఏ ఒక్క అధికారిని వదిలిపెట్టేది లేదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హెచ్చరించారు.ప్రతి అవినీతి అధికారి చిట్టా ప్రభుత్వం దగ్గర ఉందని స్పష్టం చేసారు.అక్రమాలకు పాల్పడిన అధికారులను వదిలేదని సీఎం చంద్రబాబు స్పష్టం చేసారు.సీఎం చంద్రబాబు వారం రెండు రోజులు అంటే శని,ఆదివారాలు విధిగా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బసచేస్తారు. ప్రజల నుంచి ఆయన నేరుగా అక్కడ నుంచే వినతలు స్వీకరిస్తారు. ఈ శనివారం ఆయన పలు వినతి పత్రాలను పరిశీలించారు.ఆయా అంశాలపై అప్పటికప్పుడు అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరించారు.

ఈ సందర్భంగా మీడియాతో చంద్రబాబు మాట్లాడుతూ రెవెన్యూ సంబంధిత సమస్యలపైనే ఎక్కువగా ఫిర్యాదులు వచ్చాయన్నారు. భూకబ్జాదారులకు కొంత మంది అధికారులు పనిగట్టుకుని సహకరించారన్నారు.రెవెన్యూ సమస్యలకు కారణమైన అధికారులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసారు. గత ప్రభుత్వం అయిదేళ్ల కాలంలో ప్రతి మండలంలోను ఓ భూకుంభకోణం బయటపడుతుందన్నారు.కబ్జాదారులకు అనుకూల రీతిలో అధికారులు రికార్డులను కుడా తారుమారు చేసారన్నారు.

భూముల రీసర్వే అస్తవ్యస్తంగా జరగడం వల్లే ప్రజలకు ఇబ్బదులు వస్తున్నాయన్నారు.ప్రతి జిల్లాలో రెవెన్యూ సంబంధిత ఫిర్యాదుల స్వీకరణకు ప్రాధాన్యం ఇస్తామన్నారు. రెవెన్యూ శాఖను పూర్తిగా ప్రక్షాళన చేస్తామన్నారు.భూకబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. వినతులు ఇచ్చేందుకు అమరావతి రాకుండా నియోజకవర్గాలు, జిల్లాల్లో ఫిర్యాదులు తీసుకునేలా ఏర్పాట్లు చేస్తామన్నారు. ప్రజలు నుంచి వచ్చిన వినతులను దృష్టిలో ఉంచుకుని ఆయా శాఖల వారిగా సమీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. తాను ఇతర ప్రాంతాలకు పర్యటనలకు వెళ్తే తప్పించి, రాష్ట్ర సచివాలయంలోని తన ఛాంబర్‌లోనే ప్రతి రోజు ఉదయంనుంచి సాయంత్రం వరకు అందుబాటులో ఉంటున్నానన్నారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌కు శనివారం ఉదయమే ముఖ్యమంత్రి చంద్రబాబు వచ్చారు.ఆయన్ను కలిసి పలువురు వినతి పత్రాలు సమర్పించేందుకు ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. వారితో చంద్రబాబు చాలా బిజీ.బిజీగా గడిపారు.వారి నుంచి చంద్రబాబు స్వయంగా వినతి పత్రాలు స్వీకరించారు.

తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నామంటూ పలువురు ఆయనకు వినతి పత్రాలు సమర్పించారు.వైకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పాలన తీవ్ర వేధింపులకు గురయ్యామని >>2



శనివారం ఆప్కాబ్ సమావేశంలో మాట్లాడుతున్న అచ్చెన్నాయుడు

# కౌలు రైతు చట్టం రద్దు!

## కొత్త చట్టం తెస్తాం: మంత్రి అచ్చెన్నాయుడు

**విజయవాడ,ఆగస్టు3,ప్రభాతవార్తప్రతినిధి:** కౌలు రైతు చట్టాన్ని రద్దు చేయనున్నట్లు వ్యవసాయ, సహకార శాఖల మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. గత ప్రభుత్వం తెచ్చిన చట్టం కౌలు రైతులకు ఏమాత్రం ప్రయోజనకరంగా లేదన్నారు. కౌలు రైతులకు మంచి ప్రయోజనాన్ని కలిగించే నూతన చట్టం అమలులోకి తీసుకుని వస్తామన్నారు. విజయవాడ శనివారం ఆప్కాబ్ సమావేశం అచ్చెన్న అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమంలో ఆప్కాబ్ వాట్సప్ బ్యాంకింగ్ సేవలు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిట్టచివరి కౌలు రైతుకు >>2



# ప్రముఖ నృత్యకారిణి పద్మవిభూషణ్ యామినీ కృష్ణమూర్తి ఇక లేరు

## అస్వస్థతతో ఢిల్లీలో కన్నుమూత

### భరతనాట్యంలో అంతర్జాతీయ ఖ్యాతి పొందిన నర్తకీమణి

**విజయవాడ,ఆగస్టు3,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రఖ్యాత నృత్యకళాకారిణి, ప్రయోక్త, పద్మ విభూషణ్ యామినీ కృష్ణమూర్తి(84) కన్ను మూసారు.కొంత కాలం నుంచి అనారోగ్యంతో ఆమె ఇబ్బంది పడుతున్నారు. >>2

# బానిస విద్యావిధానానికి స్వస్తి

## విద్యావంతులలంతా ప్రభుత్వ ఉద్యోగాలు కోరితే కష్టమే

### జాతీయ విద్యావిధానంపై జరిగిన సదస్సులో ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్



**విజయవాడ,ఆగస్టు 3,ప్రభాతవార్త ప్రతినిధి:** విద్యావంతులలంతా ప్రభుత్వ ఉద్యోగులే కావాలంటే సాధ్యం కాదని రాష్ట్ర ఆరోగ్యశాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు.ప్రైవేటు సంస్థల్లో రాణించాలంటే నైపుణ్య శిక్షణ చాలా అవసరమన్నారు. విజయవాడలో నేషనల్ ఎడ్యుకేషనల్ పాలసీ-2020 అమలుపై అఖిల భారతీయ రాష్ట్రీయ సైక్షిక్ మహాసంఘ్,స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ అర్కిటెక్చర్ ఆధ్వర్యంలో రెండు రోజుల సదస్సు జరుగుతుంది. శనివారం సదస్సుకు ముఖ్యఅతిధిగా హాజరైన ఎపి మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ నూతన విద్యావిధానంపై ఈ సదస్సులో కీలకంగా చర్చించడం సంతోషదాయకమన్నారు.రాష్ట్రంలో 50 రోజుల పాలనలో ఇంకా తాను ఇంకానేర్చుకునే పనిలో ఉన్నానన్నారు. ఎన్నో సాదక బాధకాలు తెలుసుకుంటూ వాటిపై అవగాహన పెంచుకుంటున్నానన్నారు.గత అయిదేళ్లలో మన విద్యావిధానం భ్రష్టు పట్టిందని విమర్శించారు.భారతీయ విద్యా విధానం దారి మళ్లించి, బ్రిటీష్ విద్యను అమలు చేసారు.ఇదే బానిస ఆలోచనలతో ఇంకా ఉంటే.యువశక్తిని ఉపయోగించుకునే అవకాశం ఉండదన్నారు. భారతీయ విలువలను జోడించి,కొత్త విద్యావిధానం అమలు చేయాల్సిఉంది.

1986లో కొత్త విద్యావిధానం రాజీవ్‌గాంధీ నేతృత్వంలో వచ్చినా పూర్తిగా అమలు చేయలేదు. 2009లో నాలెడ్జ్ కమీషన్ తీసుకుని వచ్చి, అందులో కొత్త విధానం అమలు చేసారు.ఈ దేశానికి ఇంగ్లీషు అవసరమని విద్యార్థులపై బలవంతంగా రుద్దారు.ఇటీవల మళ్ళీ కొత్తగా అమలుల్లోకి వచ్చిన విద్యావిధానం వల్ల యువత భవిష్యత్తుకు ఉపయోగపడుతుందన్నారు.అందరు ప్రభుత్వ ఉద్యోగాలు కావలనుకోవడం అసాధ్యమైన విషయం అన్నారు.ప్రైవేటు సంస్థలలో రాణించాలంటే, నైపుణ్య శిక్షణ చాలా అవసరమన్నారు.మరో వైపు బట్టీపట్టే చదువులవల్ల జీవితంలో ఒడిదుడుకులు ఎలా ఎదుర్కొంటారన్నారు.ఏ భాష అయినా మాధ్యమం మాత్రమేనన్నారు.మాతృభాషను మరచిపోతే ఎలా? అని ప్రశ్నించారు. చైనా, జపాన్‌లు పారిశ్రామికంగా ఎలా ఎదుగుతున్నారో చూడాలన్నారు. ప్రాథమిక విద్య మొత్తం మాతృభాషలో ఉంటేనే వారిలో సృజనాత్మకత బయటకు వస్తుందన్నారు.అన్ని దేశాల్లో ఇది అమలవుతున్నా, మన దేశంలో మాత్రం పరభాషపై మోజు పెరిగిందన్నారు. 8వ తరగతి నుంచి ఇతర దేశల భాషలు నేర్చుకునే అవకాశం కూడా నూతన విద్యా విధానంలో ఉందన్నారు.దిగువ మధ్యతరగతి కుటుంబంనుంచి వచ్చినందువల్ల నేను ఇంజినీరింగ్ పూర్తి చేయలేకపోయాను. ప్రస్తుతం ఉన్న విద్యావ్యవస్ద ద్వారా విద్యార్థులకు ఎంతో మేలు చేస్తుందన్నారు.టెక్నాలాజీ, ఇండస్ట్రీయల్, అగ్రికల్చరల్ రెవెల్యూషన్‌హా వచ్చిన సమయంలో దేశం కూలీలను తయారు చేసిందన్నారు.

గతంలో ఉన్న విద్యావ్యవస్దల ద్వారా ఇతర దేశాలకు వెళ్లి చదువుకునే పరిస్దితి ఉండేదన్నారు.కొన్ని సంవత్సరాల పాటు ఉపాధి కోసమే కాదు, విద్య కోసం వలసలు పోయారు.ఇప్పుడు విద్యావిధానం విద్యార్థులకు ఒక వరం లాంటిదన్నారు.గత పాలకులు సరైన విద్యావిధానం, ఆర్థిక విధానం తీసుకుని రావడంలో విఫలయయ్యారు.నేడు మన దేశం అగ్రదేశాలకు దీటైన ఆర్థిక వ్యవస్థగా నిలుస్తుందన్నారు.



శనివారం మీడియాతో మాట్లాడుతున్న మంత్రి నారాయణ

# అమరావతి రైతుల కౌలు, పింఛన్లు మరో ఐదేళ్లు పొడిగింపు

## - మంత్రి నారాయణ

**విజయవాడ, ఆగస్టు3,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు ఎకరానికి ఇస్తున్న వార్షిక కౌలును, రైతు కూలీలకు ఇచ్చే పింఛన్లను మరో ఐదేళ్లపాటు పొడిగించేలా సిఆర్‌డిఎ సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. రాష్ట్ర సచివాలయంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ సిఎం నారా చంద్రబాబు అధ్యక్షతన సిఆర్‌డిఎ సమావేశం నేడు సచివాలయంలో జరిగిందని, ఈ సమావేశంలో రాజధాని అమరావతి నిర్మాణానికి సంబంధించి పలు నిర్ణయాలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. గతంలో సిఆర్‌డిఎలో పనిచేసేందుకు 778మంది ఉద్యోగులను నియమిం >>2



అమరావతిలో ఐఐటి మద్రాస్ నిపుణుల బృందం పడవలో పర్యటిస్తున్న దృశ్యం

# అమరావతిలో ఐఐటి నిపుణుల పర్యటన

## నీటిలో ఉన్న కట్టడాలను పడవలలో వెళ్లి పరిశీలించిన బృందం

**విజయవాడ,ఆగస్టు 3,ప్రభాతవార్త ప్రతినిధి:** రాజధాని అమరావతిలో ఐఐటి మద్రాస్ నిపుణులు బృందం శనివారం పర్యటించింది. నిర్మాణం తుది దశలో కట్టడాలు నిలిచిపోయిన అనేక భవనాలను ఐఐటి నిపుణుల బృందం పరిశీలించింది. సచివాలయం, హెచ్‌వోడి భవనాలు, హైకోర్టు నిర్మాణాల పటిష్టతపై ఈ బృందం అధ్యయనం చేస్తోంది. ఐకానిక్ టవర్లు వద్ద రాఫ్ట్ ఫౌండేషన్ నిపుణులు పరిశీలించారు. ఎస్డీఆర్ఫ్ సిబ్బందితో కలిసి నీటిలో మునిగిన నిర్మాణాలను ఐఐటి నిపుణుల బృందం పడవల్లో వెళ్లి పరిశీలన చేపట్టారు.ఈ నిర్మాణాలను పూర్తి స్థాయిలో పరిశీలించిన తరువాత నిపుణుల బృందం నివేదికను సీఆర్డీఏకు అప్పగించనుంది. ఈ బృందంలో నిర్మాణం, ఆకృతి,సాయిల్ తదితర అంశాల్లో నిపుణులున్నారు.వారు నీళ్లలో మునిగి ఉన్న కీలక భవనాల పరిశీలించారు. నీటిలో తడిసితుప్పుపట్టి దాదాపు పనికి రాకుండా పోయిన రాడ్‌లను గమనించారు.

చాలా వరకు భవనాల పునాదుల స్దితి అధ్వాన్నంగా ఉండటాన్ని గమనించారు.వీటన్నింటిపైన వెంటనే నివేదిక ఇవ్వలేమని తెల్చిచెప్పారు.ఇనుము పనికి వస్తుందో లేదో తెలియని స్థితిలో ఉందన్నారు.హైదారాబాద్ ఐఐటి నిపుణుల బృందం నిన్న అమరావతిలో పర్యటిం >>2

# తక్కువ సమయంలో తిరుమలేశుని దర్శనం!

## భక్తుల సుదీర్ఘనిరీక్షణ తగ్గింపుపై అధ్యయనం !



శనివారం కంపార్టుమెంట్లను తనిఖీచేస్తున్న ఇఒ జె. శ్యామలరావు, అదనపు ఇఒ వెంకయ్యచౌదరి

**పి.పద్మనాభమ్/తిరుమల**

అఖిలాండకోటిబ్రహ్మాండనాయకుడు...కోట్లాదిమంది భక్తుల ఆరాధ్యదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామిని సామాన్యభక్తులు తక్కువ సమయంలో దర్శించుకునే రోజులు దగ్గరలోనే రానున్నాయి. అశేషసంఖ్యలో భక్తులు కొండకు చేరుకున్నా కిలో మీటర్లు దూరం వ్యాపించిన వెలుపల క్యూలైన్లలోనే గాక వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లలోనూ గంటల తరబడి వేచివుండాల్సిన అవసరాన్ని కుదించేపనిలో అనుభవం ఉన్న అధికారులు కసరత్తు మొదలుపెట్టారు. ఇందుకు కార్యాచరణ అమలుచేసే దిశగా శుక్రవారం మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకు టిటిడిలో సమర్థవంతమైన అధికారులు ఇఒ జె. శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ల వెంకయ్యచౌదరి అధికారులతో కలసి వైకుంఠమ్ 1, వైకుంఠమ్ 2 క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లను, క్యూలైన్లను స్వయంగా తనిఖీ చేశారు.

కంపార్టుమెంట్లలో వేచివున్న భక్తులను పలకరించి ఉచిత సర్వదర్శనమ్ టైమ్‌స్లాట్ టోకెన్లు పొందిన సమయం, కంపార్టుమెంట్లలోకి ప్రవేశించిన సమయం, ఎన్ని గంటలు నిరీక్షిస్తున్నారనే అంశాలపై వివరాలు తెలుసుకుని నిశిత అధ్యయనం చేస్తున్నారు. వారాంతం,రద్దీ రోజుల్లో గాక సాధారణ రోజుల్లోనూ తక్కువ కంపార్టు మెంట్లలో భక్తులు ఉంటున్నా నిరీక్షణ తప్పక పోవడం, 60వేలమందిభక్తులుదాటితే ఇక క్యూలైన్లు చాంతాండంతదూరంవ్యాపిస్తాయి. ఇక్కడ >>2



శనివారం రాజమండ్రిలో రైల్వే అధికారులతో చర్చిస్తున్న ఎంపి పురందేశ్వరి

# ప్రపంచ స్థాయి రైల్వే స్టేషన్‌గా రాజమండ్రి

## తూర్పువైపు పూర్తి స్థాయిలో అభివృద్ధి

### 2027కు పనులు పూర్తి: ఎంపి పురందేశ్వరి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఆగష్టు 3, (ప్రభాతవార్త) :** రాజమండ్రి రైల్వేస్టేషన్‌ని వరల్డ్ క్లాస్ స్టేషన్‌గా తీర్చిదిద్దనున్నట్లు ఎంపి దగ్గుబాటి పురందేశ్వరి చెప్పారు. రైల్వే డీఆర్‌ఎం నరేంద్ర పాటిల్, ఇతర రైల్వే అధికారులతో రాజమండ్రిలో శనివారం సమావేశమై దాదాపు రెండు గంటల పాటుచర్చించారు. ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొని సూచనలు, విజ్ఞప్తులు చేశారు. అనంతరం ఎంపి పురందేశ్వరి మీడియాతో మాట్లాడారు. రాజమండ్రి స్టేషన్ అభివృద్ధికి సంబంధించి తాము ఏం ఆకాంక్షిస్తున్నామో అన్ని అంశాలను డిఆర్ఎంతో చర్చించామన్నారు. అధికారులు వేసిన ప్లాన్లతో పాటు తమ వైపు నుంచి కూడా సూచనలు తీసుకున్నారన్నారు. ప్రస్తుతం రోజువారీ 32వేల నుంచి 33 వేల మంది ప్రయాణికులు వస్తున్నారని అంచనా ఉందన్నారు.

రాబోయే 40, 50 సంవత్సరాల్లో రోజువారీ 95 వేల మంది నుంచి లక్ష మంది ప్రయాణికులు వస్తారన్న అధికారుల అంచనాకు అనుగుణంగా ఈ స్టేషన్ అద్భుతంగా తీర్చిదిద్దాలన్న సంకల్పం ఉందని ఎంపి పురందేశ్వరి చెప్పారు. స్టేషన్ ఆధునీకీకరణ మాత్రమే కాకుండా ఇక్కడకొచ్చే ప్రయాణికులకు అన్ని సౌకర్యాలు కల్పించనున్నట్లు ఎంపి పురందేశ్వరి చెప్పారు. పైన ఒక ప్లాజా, అందులో వెయిటింగ్ రూమ్స్, అలాగే మొత్తం అన్ని ప్లాట్ ఫార్మ్స్‌కి కనెక్టివిటీ ఉండేలా రెండు ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు వస్తాయని ఆమె సూచించారు. పెరుగుతున్న రాజమండ్రి సిటీ చూస్తే మొత్తం తూర్పు రైల్వేస్టేషన్ వైపు ఉందని, అక్కడ వంద అడుగుల రోడ్డుతో పాటు అనుసంధానంగా, రెండు రోడ్లు కూడా ఉన్నాయని అన్నారు. అందుచేత భవిష్యత్తుని దృష్టిలో ఉంచుకుని తూర్పు వైపు అభివృద్ధి చేయడం గురించి చర్చించినట్లు ఆమె చెప్పారు. రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌ని ఢీల్లీలో కలిసి సమస్యలు గురించి చర్చిం >>2



# అమెరికాలో 'పావు వంతు' భారత్!

## • ప్రపంచ బ్యాంక్ అంచనా • ప్రతి ముగ్గురులో ఒకరు తీవ్ర పేదరికం

**న్యూఢిల్లీ, ఆగస్టు 3:** వచ్చే కొన్ని దశాబ్దాల కాలంలో భారత్ సహా 100కు పైగా దేశాలు అధిక ఆదాయం కలిగిన దేశాలుగా మారడానికి తీవ్రమైన అవరోధాలను ఎదుర్కొనే అవకాశం ఉందని ప్రపంచ బ్యాంకు నివేదిక పేర్కొంది. అలాగే అగ్రరాజ్యం అమెరికా తలసరి ఆదాయంలో భారత్ కేవలం పావు వంతును చేరుకోవడానికి దాదాపు 75 యేళ్లు పడుతుందని అంచనా వేసింది. అదే చైనాకు అయితే పదేళ్లకుపైగా పట్టే అవకాశం ఉందని, ఇండోనేషియాకు దాదాపు 70 యేళ్లు పడుతుందని 'వరల్డ్ >>2



# సమస్యలపై బాధ్యతగా స్పందించాలి

## -డి.సిఎం పవన్ కల్యాణ్

**విజయవాడ,ఆగస్టు3,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలు ఎంతో నమ్మకంతో తాము గత అయిదేళ్ల కాలంలో అనుభవించిన ఇబ్బందులను పరిష్కరించాలని అందిస్తున్న వినతులపై బాధ్యత స్పందించాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అధికారులకు ఆదేశించారు.పవన్ కల్యాణ్ విజయవాడ క్యాంపు కార్యాలయంలోను, మంగళగిరిలోని జనసేన కార్యాలయంలో,సచివాలయంలోనితన ఛాంబర్‌లో ఇంచుమించు పెద్దసంఖ్యలో ప్రజల నుంచి నేరుగా సమస్యలపై అర్జీలను స్వయంగా స్వీకరిస్తున్నారు. అప్పటికప్పుడు ఆయన ఆయా అంశాలపై అక్కడిక్కడే నిర్ణయం తీసుకుని,అధికారులకు ఆ దిశలో ఆదేశాలు జారీ చేస్తున్నారు.దీంతో అనేక మంది అర్జీదారులు సమస్యలు పరిష్కారం అనుహ్య జరుగుతుండటంతో ఆయనను కలిసి తమగోడు విన్పిస్తున్నారు.అయితే ఆయా సందర్భాల్లో అధికారులను ఆయన తీవ్రంగా హెచ్చరిస్తున్నారు.ఈ అంశానికి సంబంధించి ఆయనొక కీలక ప్రకటన చేసారు. అర్జీదారుల నుంచి వినతి పత్రాలు తీసుకుంటున్నాం, సంబంధిత సమస్యలు పరిష్కరిస్తామనేవాగ్దానం చేస్తు >>2

MN 5 PAGE-GNT:MN 5 PAGE-GNT 01/01/01 9:12 AM Page 1



# గుంటూరు వార్త

## జిజిహెచ్‌లో సిటీ స్కాన్ యంత్రాన్ని ప్రారంభించిన కేంద్ర మంత్రి

**గుంటూరు క్రైమ్,ఆగస్టు 3,ప్రభాతవార్త :** విధి నిర్వహణలో వైద్యులు సమయపాలన పాటించాలి.ఇది కొందరికీ ఇబ్బంది కలిగించినా పెద్దమనస్సుతో సహకరించాలి,ప్రజలకు భద్రత కల్పించినరోజే మనం మన బాద్యత సరిగా



నిర్వహించగలుగుతాం అని గ్రామీణాభివృద్ధి,కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడారు.జిజిహెచ్‌లో నూతనంగా ఏర్పాటుచేసిన సిటి స్కాన్ కేంద్రాన్ని రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి అనగాని సత్యకుమార్ యాదవ్ తో కలసి పెమ్మసాని చంద్రశేఖర్ ప్రారంభించారు.కార్యక్రమం అనంతరం జిజిహెచ్‌లోని పలు వార్డులు,అక్కడి సమస్యలను పెమ్మసాని స్వయంగా పరిశీలించారు.సుశ్రుతహాల్లో వైద్యుల సమావేశంలో పెమ్మసాని పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు వైద్యం అందించే క్రమంలో వైద్యులు కూడా క్రమశిక్షణతో విధులకు హాజరు కావడం తప్పనిసరి అన్నారు.పలు ఘటనల్లో వైద్యులపై దాడులు భద్రత లేని పరిస్థితులపై పార్లమెంట్‌లో తాను మాట్లాడబోతున్నట్లు గా వివరించారు.నర్సింగ్ కాలేజీలను సంప్రదించి,అక్కడి నర్సింగ్ విద్యార్థిలకు ట్రైనింగ్ అందిస్తే జిజిహెచ్ లో వైద్యసేవలకు ఉపయోగపడతారని ఆయన సూచించారు. అవసరాన్ని బట్టి నర్సరీ విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ కూడా ఇస్తే ప్రోత్సాహకరంగా ఉంటుందని తెలిపారు.సమావేశంలో హెల్త్,మెడికల్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎం.టి.కృష్ణబాబు, ఎమ్మెల్యేలు మహ్మద్ నసీర్ అహ్మద్,గల్లా మాధవి,తెనాలి శ్రావణ్‌కుమార్,కలెక్టర్ నాగలక్ష్మి,డిప్యూటీ మేయర్ సజీల,జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

## ప్రతికాలనీలో విద్యుత్‌కాంతులు వెదజల్లాలి : ఎమ్మెల్యే నజీర్

**గుంటూరు క్రైమ్,ఆగస్టు 3,ప్రభాతవార్త :** గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని పేదలు నివశించే కాలనీల్లో రాత్రులు చీకటి ఉండకూడదని కాలనీలోప్రతి చివరి ఇంటివరకు విద్యుత్ బల్బులు వెలగాలని ఎమ్మెల్యే నసీర్ అన్నారు.స్థానిక మద్దిరాల కాలనీలో రూ.9లక్షలతో ఏర్పాటుచేసిన 100కెవి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను, రూ.23లక్షలతో ఏర్పాటుచేసిన విద్యుత్ లైన్లను ప్రారంభించారు.శివారు కాలనీలో లోవోల్టేజ్ సమస్య ఉందని కాలనీ ప్రజలు ఎమ్మెల్యే నసీర్ దృష్టికి తీసుకురాగా అధికారంలోనికి వచ్చిన రెండునెలల్లోనే సమస్యను పరిష్కరించారు దానికి కాలనీవాసులు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు.



కార్యక్రమంలో వేల్చూరి కిరణ్,కనకారావు, రమేష్, ఖాశీంబాబు,ఖాశీం వలీ,ఇ మ్రాన్,ఎల్.వెంకటేశ్వర్లు,శివయ్య,శివరాజ,కాజా,జనసేన నాయకురాలు నాగళ్ళ సుజాత,ఎలక్ట్రికల్ ఏడి ముస్టేక్,ఏఈ,డిఈలు తదితర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబుతో ఎస్ఆర్ఎం కులపతి భేటీ

-యూనివర్సిటీ అభివృద్ధి,విస్తరణ ప్రాజెక్టులపై చర్చ -అన్ని విధాల వర్సిటికి సహకరిస్తామని సీఎం హామీ

**మంగళగిరి,ఆగస్టు 3,ప్రభాతవార్త :** ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయం వ్యవస్థాపక కులపతి,మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ పారివేందర్,వర్సిటీ ప్రెసిడెంట్ డాక్టర్ పి.సత్యనారాయణన్ లు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతో భేటీ అయ్యారు.సచివాలయంలోని సీఎం కార్యాలయంలో సీఎం ను కలసిన డాక్టర్ పారివేందర్ అమరావతిలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీ అభివృద్ధి నూతన విస్తరణ ప్రాజక్టుల గురించి ముఖ్యమంత్రికి వివరించారు.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్,స్కిల్లింగ్ అకాడమీల ప్రాముఖ్య తలను ముఖ్యమంత్రికి వివరించిన డాక్టర్ సత్యనారాయణన్ ఇందుకోసం యూనివర్సిటీ చేపట్టనున్న నూతన ప్రాజక్టులకు ప్రభుత్వ పరమైన సహకారం అవసరమని కోరారు.యూనివర్సిటీ ఏర్పాటు సమయంలో జరిగిన ఒప్పందం మేరకు యూనివర్సిటీకి మరో 100ఎకరాలను



కేటాయించాలని కోరారు.ఇందుకు సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు వర్సిటీకి అన్ని విధాలన సహకారం అందిస్తామని హామీ ఇచా ్చరు.సీఎం చంద్రబాబును కలసిన వారిలో ఎస్ఆర్ఎం వర్సిటీ వైస్ చాన్సలర్ ఆచార్య మనోజ్‌కుమార్ ఆరోరా,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆచార్య డి.నారాయణరావు,వైస్ ప్రెసిడెంట్ జానకిరామన్,రిజిస్ట్రార్ డాక్టర్ ప్రేమ్‌కుమార్‌లు ఉన్నారు.

## నేడు చౌడేశ్వరిదేవి జయంతి మహోత్సవం

**రెంటచింతల, ఆగస్టు 3 ప్రభాతవార్తః** మండల కేంద్రమైన రెంటచింతలలోని చౌడేశ్వరిదేవి ఆలయం ముస్తాబవుతోంది. బాలవికాస్ పాఠశాల వద్ద ఉన్న ఆలయంలోని చౌడేశ్వరి దేవి అమ్మవారి జన్మదిన మహోత్సవ వేడుకలు వైభవంగా జరగనున్నాయి. ఆదివారం ఉదయం 7 గంటలకు కలశాల గ్రామోత్సవం నిర్వహించనున్నట్లు దేవస్థాన ట్రస్ట్ అధ్యక్షుడు పెద్దశెట్టి పల్లా వెంకటేశ్వర్లు తలెఇపారు. అదే రోజు అమ్మవారికి అభిషేకం, మధ్యాహ్నం 12 గంటల నుంచి అన్నదానం, ప్రసాద వితరన జరుగుతుంది. మధ్యాహ్నం 3 గంటల నుంచి అమ్మవారికి కుంకుమార్చన, మహా మంగళహారతి జరగనుంది. భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## దైద గ్రామంలో వేట కొడవళ్లు గుర్తింపు



**గురజాల, ఆగస్టు 3, ప్రభాతవార్త:** గురజాల మండలం దైద గ్రామంలో వేటకొడవళ్ల గుర్తింపు గ్రామంలో కలకలం రేపింది. శనివారం సాయంత్రం వీటిని గుర్తించారు. సంఘటనాస్థలానికి గురజాల పోలీసులు చేరుకుని వేటకొడవళ్లు, కొడవళ్లు ఎక్కడి నుంచి వచ్చాయో. అనే కోణంలో విచారణ జరుపుతున్నారు. ఓ వ్యక్తి ఫ్లెక్సీలో కట్టుకుని వెళ్తున్న సమయంలో టిడిపి నేతలు కనపడటంతో అక్కడ ఉన్న గడ్డివాములో వాటిని ఓ వ్యక్తి విరిసివేసి పరారయ్యాడు. కాగా దైద ఫ్యాక్షన్ గ్రామం కావటంతో గ్రామస్థులు ఒకింత ఆందోళనకు గురవుతున్నారు. సిఐ బాలకృష్ణ ఆధ్వర్యంలో గ్రామంలో సిబ్బంది సోదాలు నిర్వహిస్తున్నారు.

## అవకాశాలున్నా ఇళ్ళు ఇవ్వలేక పోయారు

### కేంద్ర సహాయక మంత్రి పెమ్మసాని

**గుంటూరు క్రైమ్,ఆగస్టు 3,ప్రభాతవార్త :** జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న గ్రామీణ అభివృద్ధి,కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం దేశవ్యాప్తంగా 2కోట్ల ఇళ్ళ నిర్మాణం చేపట్టేందుకు అనుమతులు ఇచ్చింది,గత ప్రభుత్వం తీరు వల్ల ఇంటి నిర్మాణాలు చేపట్టడంలో రాష్ట్రం వెనుబడింది.కేంద్రం ఇచ్చాన అవకాశాన్ని,నిధులను వినియోగించుకుంటే 5-6లక్షల ఇళ్ళు కటి ్టంచి పేదలకు ఇవ్వవచ్చు,జాతీయ ఉపాధి హామీ పధకానికి సంబంధించి కేంద్ర నిధులు మంజూరు చేస్తుంది.నరేగా నిధులు దుర్వినియోగం చేసుకోవడంలోనూ గత ప్రభుత్వం విఫలమైంది.జల్ జీవన్ మిషన్‌కోసం కేంద్రం నుంచి రూ.14వేల కోట్ల కేటాయింపులు జరిగాయి,గత ప్రభుత్వంలో కేవలం రూ,2-3వేల కోట్ల పనులు మాత్రమే జరిగాయి.పూర్తిస్థాయిలో నిధులు వినియోగించుకొని జల్ జీవన్ మిషన్ పనులు పూర్తిచేసుకోవాలి.

**-జడ్పి చైర్ పర్సన్ క్రిస్టినా**

వైసీపీ ప్రభుత్వ హాయాంలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు జరగలేదు,గత ఐదేళ్ళుగా ఉమ్మడి జిల్లా వా్యప్తంగా ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయలేని దుస్థితిలో జిల్లా పరిషత్ చైర్మన్‌గా ఉండడం దారుణం.ఎన్నో సార్లు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డిని కలసిన ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు నిధులు మంజూరు చేయకుండా నిర్వీర్యం అయింది.దీంతో విసిగిపోయి వైసీపీకి రాజీనామాచేసి టిడిపి అధినేత చంద్రబాబు సమక్షంలో పార్టీలో చేరడం జరిగింది.కార్యక్రమంలో మాజీమంత్రి నక్కా ఎమ్మెల్సీలు వైసీపీ చంద్రగిరి ఏసురత్నం,పిడిఎఫ్ ఆనంద్‌బాబు,జూలకంటి బ్రహ్మారెడ్డి,నరేంద్ర ఎమ్మెల్సీ కే.ఎస్.లక్ష్మణరావు, బాపట్ల, వర్మ,తెనాలి శ్రావణ్‌కుమార్,అరవింద్ బాబు, గుంటూరు,పల్నాడు,జిల్లా కలెక్టర్లు,తదితరులు




సమావేశంలో ప్రసంగిస్తున్న కేంద్ర సహాయక మంత్రి పెమ్మసాని

## తాగునీటి శాంపిల్స్ తప్పనిసరి

### నగర కమీషనర్

**గుంటూరు నగరపాలక సంస్థ,ఆగస్టు 3, ప్రభాతవార్త :** తాగునీటి సరఫరా సమయంలో శ్యాంపిల ్స్ తప ్పనిసరిగా తీయాలని,ఎక్కడైనా కలుషిత నీటి సరఫరా జరిగితే యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని నగర కమీషనర్ ఎస్.హరికృష్ణ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.సిడిఎంఏ నిర్వహించిన వీడియో కాన ్ఫరెన్స్ అనంతరం నగరపాలక సంస ్థ ప్రధాన కార్యాలయంలో ఇంజనీరింగ్ ప్రజారోగ్య అధికారులతో కమిషనర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ జిఎంసి పరిధిలో వార్డు సచివాలయ ఎమినిటి కార్యదరు ్శలు ప్రతిరోజు త్రాగునీటి సరఫరా సమయంలో తప్పనిసరిగా శ్యాంపిల్స్ తీయాలన్నారు.ఎక్కడైనా త్రాగునీరు కలుషితం అయినట్లు గుర్తిస్తే యుద్ధప్రాతిపదిన చర్యలు తీసుకోవాలని,త్రాగునీటి కాలుష్యంపై అందే ఫిర్యాదులను అధికప్రాధాన్యతతో పరిష్కరించాలని స్పష్టంచేశారు.ప్రధాన



అధికారులతో మాట్లాడుతున్న నగరపాలక సంస్థ కమీషనర్

అవుట్‌ఫాల్ డ్రైన్లలో పూడికతీత ఎక్కడైనా పెండింగ్ ఉంటే వెంటనే తీయించాలని సోమవారం నాటికి పూడికతీతపై సమగ్ర నివేదిక ఇవ్వాలన్నారు.నగరంలో ప్రజారోగ్య పరిరక్షణలో పారిశుద్యం కీలకమని ,ఇంటింటి చెత్త సేకరణ నూరు శాతం జరగాల న్నారు.సమావేశంలో అదనపు కమీషనర్ కె.రాజ్యలక్ష్మి,ఎస్ఈ, ఎం.శ్యామ్‌సుందర్, ఎంహెచ్ఓ మధుసూదన్, ఈఈలు సుందర్రామిరెడ్డి కోటేశ్వరరావు,శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మొక్కలు,పర్యావరణ మార్పు అనే అంశంపై ఉపన్యాసం

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఆగస్టు 03,ప్రభాతవార్త : వర్సిటీలోని బోటనీ,మైక్రోబయాలజీ విభాగం ఆధ్వర్యంలో ట్రీస్,గ్లోబల్ వార్మింగ్ అండ్ క్లైమేట్ చేంజ్ అనే అంశంపై ఉపన్యాస కార్యక్రమం జరిగింది,కార్యక్రమానికి ఇన్‌చార్జ్ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కె.గంగాధర్‌రావు అధ్యక్షత వహించారు.అసా ్సం అగ్రికల్చర్ యూనివర్సిటీకి చెందినప్రొఫెసర్ ఎల్లా రత్తయ్య ముఖ్యవక్తగా పాల్గొని మాట్లాడుతూ గ్లోబల్ వార్మింగ్ అనేవి సిఓ2లో మార్పులు పెరగటం వలన వస్తుందన్నారు.ప్రస్తుతం కార ్బన్ ఫుట్ ప్రింట్స్ వలన కార్బన్ డయాక్సైడ్ తగ్గించవచ్చన్నారు.అమెరికా అధికంగా గ్లోబల్ వార్మింగ్‌కి కారణమవుతుందని పేర్కొన్నారు.పొల్యూషన్ రహిత దేశంగా భూటాన్ ఉందని ఇందులో 70శాతం అటవీ ప్రాంతం ఉంటుందని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్రమోడీ నెట్ జీరో లేదా సీఓ2 పొల్యూషన రహిత దేశంగా 2070కి భారతదేశాన్ని నిలిపేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారని పేర్కొన్నారు.ఎక్కువ లేయర్స్ రకాలైన మొక్కలను గుంటూరులోని కొరిటెపాడు ట్యాంక్,వాకింగ్ ట్రాక్ లోఏర ్పరచినట్లు



తెలిపారు.విసి గంగాధరరావు మాట్లాడుతూ మారుతున్న గ్లోబల్ క్లైమేట్ కండిషన్ వల్ల విపరీత మారు ్పలు వస్తున్నాయని దీన్ని తట్టుకోవడానికి మొక్కలు మీద సరైన అవగాహన కల్పించడానికి ప్రకృతిలోని జంతువుల్లో మొక్కల్లో సమిష్టిగా ఉండి వాటి సరంక్షణ మరియు పోషణ బాధ్యత చూపాలన్నారు.కార్యక్రమంలో బోటనీ,మైక్రోబయాలజి విభాగానికి చెందిన అధ్యాపకులు ప్రొఫెసర్ వి.ఉమామహేశ్వరరావు,డాక్టర్ ఎ.అమృతవల్లి,డాక్టర్ జే.మాధవి,వైఆర్‌కెవి తిరుపతిరావు,.రాజు,బాబు, నాగరాజు,విజయ్‌కుమార్,పరిశోధక విద్యార్థులు,పర్యావరణ శాస్త్ర విభాగం,బయోటెక్నాలజీ అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్రాన్ని అభివృద్ధిబాటలో పయనించే దిశగా చంద్రబాబు పాలన

**మంగళగిరి,ఆగస్టు 3,ప్రభాతవార్త :** స్థానిక ఎర్రబాలెంలోని ఖాదీ విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు కార్యాలయాన్ని రాష్ట్ర బీసీ సంక్షేమ,చేనేత,జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత సందరి ్శంచారు.ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ 2014నుంచి 2024వరకు ఖాదీలో జరిగిన అభివృద్ధిపై అధికారులతో సమీక్షించినట్లు ఆమె తెలియజేశారు.మహాత్మాగాంధీ కన్న కలలు ఆశయాలతో చంద్రబాబునాయుడు పరిపాలన కొనసాగుతున్నట్లు స్పష్టంచేశారు.కక్షసాధింపు చర్యలతో కాకుండా రాష్ట్రాని ్న అభివృద్ధి బాటలోపరిపాలన కొనసాగించాలన్న చంద్రబాబు నాయుడు ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు.ప్రతి జిల్లా ముఖ్యనగరంలో యువతకు ఉగ్యోద అవకాశాలు కల్పించేందుకు ట్రైనింగ్ సెంటర్స్‌ను ఏర్పాటుచేస్తున్నట్లు చెప్పారు.ఖాదీ బోర్డు ద్వారా యువతకు ఉపాధి కల్పించేందుకు 25వేల ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషిచేస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.రాష్ట్రంలోని ఖాదీ విలేజ్ బోర్డును అభివృద్ధి చేసేందుకు మంత్రి సవిత సంసిద్ధంగా ఉన్నట్లు విజయ రాఘవ నాయక్ తెలియజేశారు.పిఎం ఈజిపి ద్వారా 1226యూనిట్లు టార్గెట్‌గా ఇంప్లిమెంట్ చేసేందుకు బ్యాంకుల ద్వారా 179యూనిట్లను రుణాలు పొందేందుకు అనుమతి పొందినట్లు స్పష్టం చేశారు.భారత ప్రభుత్వంతో చర్చించి ఎక్కువ యూనిట్లను అనుమతి పొంది సబ్సిడీ పొందేందుకు అవకాశాలున్నాయని అన్నారు.



## నారా లోకేష్ సహకారంతో 60 మంది మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ

**మంగళగిరి,ఆగస్టు 3,ప్రభాతవార్త :** మానవవనరులు,ఐటీ,ఎలక్ట్రానిక్స్,ఆర్టీజీ శాఖల మంత్రి నారా లోకేష్ సహకారంతో నిర్వహిస్తున్న స్త్రీశక్తి కార్యక్రమం ద్వారా దుగ్గిరాల్లో కుట్టు మిషన్ శిక్షణ పూర్తిచేసుకున్న 60మంది మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ చేశారు.టిడిపి కార్యాలయంలో నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మీల అధ్వర్యంలో కుట్టుమిషన్లు,సర్టిఫికేట్లు పంపిణీచేశారు.61వ బ్యాచ్‌లో 60రోజుల పాటు శిక్షణ పొందిన 60మంది మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి మాట్లాడుతూ మంత్రి నారాలోకేష్ నియోజకవర్గంలోని మహిళందరికీ ఉపాధి కల్పించాలన్న ఉద్దేశ్యంతో స్త్రీశక్తి కార్యక్రమాన్ని అమలుచేసు ్తన్నట్లు చెప్పారు.కార్యక్రమంలో దుగ్గిరాల మండల అధ్యక్షురాలు కేశంనేని శ్రీఅనితి,మంగళగిరి నియోజకవర్గ తెలుగు మహిళా ప్రధానకార్యదర్శి మంచికలపూడి వైష్ణవి,మాజీ జెడ్పిటీసీ యాళ్ళ జయలక్ష్మి,మంగళగిరి నియోజకవర్గ తెలుగు మహిళా కార్యదర్శి తోట భూలక్ష్మి,అలేఖ్య తదితరులు పాల్గొన్నారు.




## కందుల రత్నంకు పిహెచ్‌డి ప్రధానం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఆగస్టు 3,ప్రభాతవార్త :** ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చైర్‌లో పరిశోధన చేసినందుకు కందుల రత్నంకు పిహెచ్‌డి ప్రధానం చేసినట్లు రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెల్ కో-ఆర్డినేటర్ డాక్టర్ పి.సుధాకర్ తెలిపారు.కందుల రత్నం "ఇంపాక్ట్ ఆఫ్ పాలసిస్ అండ్ ప్రోగ్రామ్స్ ఆన్ లివింగ్ కండిషన్స్ ఆఫ్ అగ్రికల్చరల్ లేబర్ ఏ కేస్ స్టడీ ఇన్ గుంటూరు డిస్ట్రిక్ట్ ఆఫ్ ఆం ధ్రప్రదేశ్" అనే అంశంపై పరిశోధన గ్రంధాన్ని సమర్పించారు.డాక్టర్ కె.సోమశేఖర్ పరిశోధన పర్యవేక్షణలో జరిగిన ఈ పరిశోధనకు పిహెచ్‌డి ప్రధానం చేయడం జరిగిందని సుధాకర్ వెల్లడించారు.ఈ సందర్భంగా డాక్టరేట్ పొందిన కందుల రత్నంకు విభాగాధిపతి ఆచార్య వై.అశోక్‌కుమార్,అధ్యాపకులు,సహచర పరిశోధకులు అభినందనలు తెలియజేశారు.

## డాక్టర్ శ్రీరామమూర్తికి నివాళులర్పించిన ప్రముఖులు

గురజాల, ఆగస్టు 3 ప్రభాతవార్తః పేదల డాక్టర్ శ్రీరామమూర్తికి కడసారిగా కన్నీటి వీడ్కోలు పలికారు. డాక్టర్ శ్రీరామమూర్తి చివరి చూపునకు వివిధ ప్రాంతాల నుంచి ప్రముఖులతోపాటు ప్రజలు భారీగా తరలివచ్చారు. పట్టణంలోని శ్రీరాంపురంలో గల స్వగృహం నుంచి ఆయన అంతిమయాత్ర ప్రారంభమై ప్రభుత్వోన్నత పాఠశాల, మెయిన్ బజారు, రామాలయ, చిన బావి మీదుగా దూబచెరువు వద్ద గల శ్మశాన వాటిక వరకు సాగింది. ఆయన కుమారుడు డాక్టర్ శ్రీనివాస్ అంత్యక్రియలు నిర్వహించారు. నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు, గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర, మాజీ ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, టీడీపీ మండల అధ్యక్షుడు జమ్మిగుంపుల లక్ష్మీనారాయణ తదితర ప్రముఖులు డాక్టర్ శ్రీరామమూర్తి భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.



## నేడు ఉచిత దంత పరీక్షల శిబిరం

గుంటూరు కల్చరల్,ఆగస్టు 3,ప్రభాతవార్త : అవగాహన సంస్థ ఆధ్వర్యంలో ఆగస్టు 4వ తేది ఆదివారం ఉదయం 9గంటల నుండి సంస ్థ కార్యాలయంలో ఉచిత దంత పరీక్షల శిబిరం ఏర్పాటు చేయబడిందని సంస ్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు.దంత వైద్యనిపుణురాలు డాక్టర్ ప్రత్యూష కొండా సారధ్యంలో ప్రత్యూష దంత వైద్యశాల సిబ్బంది నిర్వహించే ఈ ఉచిత దంత వైద్యశిబిరంలో ఉచిత డెంటల్ ఎక్స్‌రే,ఇంట్రా ఓరల్ స్రీ ్కనింగ్ డెంటల్ చెకప్‌లు చేయబడతాయని,దంత సమస్యలున్నవారికి తగు సలహాలు,సూచనలు ఇవ్వబడతాయని సంస్థ తెలియజేస్తుంది.పరీక్షలు చేయించుకో దలచినవారు ఆదివారం ఉదయం 9గంటలకే అవగాహన సంస్థ కార్యాలయానికి చేరుకోవాలని నిర్వాహకులు కోరుతున్నారు.

## ఎస్సీ వర్గీకరణ హర్షణీయం

**గుంటూరు విద్య, ఆగస్టు 3,ప్రభాతవార్త :** అత్యంత క్లిష్టమైన ఎస్సీ వర్గీకరణపై భారత అత్యున్నత న్యాయస్థానం చారిత్రాత్మక తీర్పు వెలువరించిందని స్వర్ణాంధ్ర ఎమ్మార్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఏసుబాబు మాదిగ హర్షం వ్యక్తం చేశారు.గోరంట్లలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..కులాల ఉపవర్గీకరణపై రాష్ట్రాలకు సంపూర్ణ హక్కుందని తీర్పు ఇచ్చింది.అనేక వీరుల పోరాటాల ఫలితమే నేటి మన విజయమని అన్నారు.ఈ విజయం కోసం అనేకమంది తమ ప్రాణాలర్పించారని,కొందరు జీవితాలను త్యాగం చేశారన్నారు.మందకృష ్ణ మాదిగ ఎమ్మార్పిఎస్ ను స్థాపించి,మాదిగల్లో చైతన్యం కలిగించి 30ఏళ్ళ సుదీర్ఘ పోరాటం చేశారన్నారు.అనేకసార్లు జైలు జీవితం,నిందలు,అవమానాలు పొందారన్నారు.ప్రధాని మోడీ,ఎంపి కిషన్ రెడ్డి ఈ వర్గీకరణకు కృషిచేశారని,ఆనాడు హైదరాబాదులో మాదిగ మహా సభలో ఇచ్చినమాట నిలబెట్టుకున్నారన్నారు.ఈ విజయం కొరకు పాటుపడిన మోదీ,కిషన్‌రెడి ్డలకు మంద కృష్ణ మాదిగ,ప్రతి కార్యకర్తకు మరి ముఖ్యంగా భారత అత్యున్నత న్యాయస్థాన ధర్మాసనాసీనులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.సమావేశంలో పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా ఇన్‌చార్జ్ మక్కెన ప్రభాకర్,నగర అధ్యక్షులు సుబ్బయ్య మాదిగ,రమణ,ప్రసాద్, అబ్రహాము,రమేష్,చంద్రశేఖర్,బాబురావు,ఎస్‌కె మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.



## సమాజ శ్రేయస్సుకు ఎఫ్ఆర్టీఐ కృషి : ప్రత్తిపాటి

మంగళగిరి,ఆగస్టు 3,ప్రభాతవార్త : సమాజ శ్రేయస్సుకు ఫోరమ్ ఫర్ ఆర్టీఐ కృషి చేసు ్తందని జాతీయ అధ్యక్షులు ప్రత్తిపాటి చంద్రమోహన్ చెప్పారు.జాతీయ అధ్యక్షులు ప్రత్తిపాటి చంద్రమోహన్ ను తిరుపతి జిల్లా లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు నాగపట్ల రేవతి గౌరవపూర్వకంగా కలిశారు.5జాతీయ అవార్డులు పొందిన చంద్రమోహన్ ను రేవతి టీమ్ ఘనంగా సన్మానించారు.ఈ సందర ్భంగా చంద్రమోహన్ మాట్లాడుతూ సమస్యను పరిష్కరస్తూ పేద ప్రజల ఆదరణ పొందాలని సూచించారు.సమాచారహక్కుచట్టం,హ్యూమన్ రైట్స్ పై అవగాహన కలి ్పస్తూ సమావేశాలు నిర్వహించాలని కోరారు.తిరుపతి జిల్లాలో బలమైన టీమ్‌ను ఏర్పాటుచేస్తున్నట్లు రేవతి తెలిపారు.అనంతరం రాష్ట్ర టిడిపి కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలిశారు.కార్యక్రమంలో ఏవి మహాలక్ష్మి,కొణిదల మాతయ్య,తుళ్ళూరు మండల అధ్యక్షులు నల్లగొండ రాము తదితరులు పాల్గొన్నారు.



## చెత్తకుప్పలో ప్రభుత్వ ఫైల్స్ ..

### కాసేపటికే మాయం

**గుంటూరు క్రైమ్,ఆగస్టు 3,ప్రభాతవార్త :** గుంటూరు పశి ్చమ ఎమ్మార్వో కార్యాల యంలోని ప్రభుత్వ ఫైళ్ళు బయట దర్శనమి చ్చాయి.ఇటీవల కాలంలో ఏపి ప్రభుత్వ ఫైల్స్ దగ్ధం అయిన ఘటనలు సంచలనంగా మారిన విషయం తెలిసిందే, మదనపల్లి,విజయవాడలో ప్రభుత్వ శాఖలకు చెందిన ఫైల్స్‌ను దగ్ధం చేశారు.ఈ ఘటనలపై విచారణ కొనసాగుతుండగానే మరోఘటన కలకలం రేపింది.గుంటూరు పశ్చిమ ఎమ్మార్వో కార్యాలయంలోని ప్రభుత్వ ఫైళ్ళు బయట దర ్శనమిచ్చాయి.ఎమ్మార్వో కార్యాలయం గేటుకు సమీపంలో ఫైల్స్ పడి ఉన్నా యి.పోలీస్, రెవెన్యూ శాఖాధికారుల ఫైల్స్‌గా అనుమానిస్తున్నారు. ఎవరు,ఎందుకు పడేశారోతెలియదు కానీ ఈ ఘ టన పలు అనుమానాలకు తావిస్తుంది.అయితే చెత్తకుప్పలో ఉన్న ఈ ఫైల్స్ మీడియా సోషల్ మీడియాలో వైరల్ అయింది.దీంతో ఈ ఫైల్‌ను



అక్కడినుంచి తీసివేశారు.ఈ ఫైల్ మాయంపై ఎమ్మార్వో సంచలన వ్యాఖ్యలు చేశారు.కార్యాలయం చుట్టూ సిసి కెమెరాలు ఉన్నాయని,వీడియోను పరిశీలిస్తామని చెప్పారు.అనంతరం పోలీసులకు ఫిరా ్యదు చేస్తామని తెలిపారు.నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## అవయవదానం మహత్తర ఆశయం

**గుంటూరు కల్చరల్,ఆగస్టు 3,ప్రభాతవార్త :** అవయవదానం మహత్తర ఆశయమని, అవయవదానం చేయడం ద్వారా ఎంతోమందికి ప్రాణదానం చేసి నూతన జీవితాన్ని ప్రసాదించవచ్చని అవగాహన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన అవయవదాన దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఆరోగ్య ప్రచారకులు,సంస్థ సీనియర్ సభ్యులు విజ్ఞప్తిచేశారు.సంస్థ కార్యాలయంలో "అవయవదానం పై విస్తృత ప్రచారం నిర్వహిద్దాం" అంటూ సంస్థ సభ్యులు కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో హెల్త్ అవేర్‌నెస్ అధ్యక్షుడు,యోగాచార్యులు అచ్యుత ఇందుశేఖర్ మాట్లాడుతూ ఆరోగ్యసమస్యలతోనో,ఎదురుచూడని ప్రమాదాలతోనో చనిపోయిన వారి మొత్తం శరీరాన్ని లేదా మొత్తం అవయవాలను దానం చేయవచ్చని చనిపోయిన తర్వాత కూడా మరికొంతమందిలో కొన్నేళ్ళపాటు బతికే ఉంటారన్నారు.

MN 6 PAGE-GNT:MN 6 PAGE-GNT 01/01/01 8:30 AM Page 1



## పంట నమోదు పక్కాగా చేపట్టాలి -ఏడిఎ రామకోటేశ్వరి

**పొన్నూరు, ఆగస్టు 3,ప్రభాతవార్త:** పొన్నూరు వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలోని అన్ని మండలాలు, అన్ని గ్రామాల్లో పంట నమోదు కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహించాలని పొన్నూరు వ్యవసాయ సహాయ సంచాలకురాలు(ఏడిఎ) వి.రామకోటేశ్వరి ఆదేశించారు. స్థానిక మండల వ్యవసాయాధికారి కార్యాలయంలో శనివారం జరిగిన మండలస్థాయి సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రస్తుతం రైతన్నలు వ్యవసాయ సాగు చేపడుతున్న నేపథ్యంలో ప్రతి రైతు యొక్క పంట నమోదు చేయాలని ఆదేశించారు. అన్ని గ్రామాల అగ్రికల్చరల్ అసిస్టెంట్లు శ్రద్ధతో, చిత్తశుద్ధితో కార్యక్రమాన్ని వేగవంతంగా నాణ్యమైన విధంగా చేపట్టాలన్నారు. రైతుల పేర్లను నమోదు చేసే సందర్భంలో ఎలాంటి తప్పులు దొర్లకుండా చూడాలన్నారు. సంబంధిత యాప్‌లో నమోదు చేయాలన్నారు. వ్యవసాయశాఖ రూపొందించిన వివిధ రకాల సాంకేతిక పరిజ్ఞానంపై విలేజి అగ్రికల్చరల్ అసిస్టెంట్లు దృష్టి పెట్టాలన్నారు. సమావేశంలో వ్యవసాయాధికారి డేగల వెంకట్రామయ్య ఉన్నారు.



# బాపట్ల జిల్లా వార్త

## దోమల కట్టడికి కొబ్బరి బోండాల వ్యాపారులు సహకరించాలి

**- మునిసిపల్ కమిషనర్ సీఎంఎ నయీం అహ్మద్**

పొన్నూరు, ఆగస్టు 3,ప్రభాతవార్త: పట్టణంలో దోమల నివారణకు ఉధృతి కట్టడిలో భాగంగా ఖాళీ కొబ్బరి బోండాలను రెండు



సమావేశంలో మాట్లాడుతున్న మునిసిపల్ కమిషనర్ సీఎంఎ నయీం అహ్మద్:

కొబ్బరి బోండాల వ్యాపారులు సహకరించాలని మునిసిపల్ కమిషనర్ సీఎంఎ నయీం అహ్మద్ కోరారు. స్థానిక మునిసిపల్ కార్యాలయంలో శనివారం పట్టణంలో కొబ్బరి బోండాలు విక్రయిస్తున్న వ్యాపారులతో సమావేశం నిర్వహించారు. కొబ్బరి బోండాలను ఎక్కడపడితే అక్కడ ఎలాగపడితే అలాగ పడేయవద్దని సూచించారు. దోమల భాగాలుగా పగలకొట్టి గోతాలలో నిలువ చేసుకోవాలన్నారు. ఖాళీ కొబ్బరి బోండాలను కంపోస్టు యార్డుకు మాత్రమే తరలించాలని సూచించారు. నిబంధనలకు విరుద్దంగా ప్రవరిస్తే సంబంధితులపై జరిమానా విధించడంతోపాటు కేసులు కూడా నమోదు చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ టివిఎస్ఎన్ ప్రసాద్ తదితరులున్నారు.

## ఇన్నర్‌వీల్ కార్యవర్గం ఎన్నిక

**పొన్నూరు, ఆగస్టు 3,ప్రభాతవార్త:** పట్టణంలోని ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శుల ఎన్నికల శనివారం



జరిగింది. అధ్యక్షురాలుగా ఎం.సరోజిని, కార్యదర్శిగా నాగరాజకుమారిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కొత్తమాసు పద్మ నూతన కార్యవర్గం చేత ప్రమాణస్వీకారం చేయించారు. కేక్ కట్ చేసి ఇన్నర్‌వీల్ క్లబ్ సిల్వర్ జూబ్లీ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షురాలు సరోజిని మాట్లాడుతూ తనపై నమ్మకంతో అధ్యక్షురాలుగా ఎన్నుకున్నందుకు శక్తివంచన లేకుండా క్లబ్ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. సేవా కార్యక్రమాలు విరివిగా నిర్వహించి ఆపదలో వున్నవారికి సహాయపడే విధంగా కార్యక్రమాల రూపకల్ప చేయపట్టనున్నట్లు చెప్పారు. క్లబ్ సభ్యులందరి సహకారంతో ముమ్ముందు అనేక కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. నూతన కార్యవర్గాన్ని క్లబ్ సభ్యులు అభినందించారు.

## శాకాంభరి అలంకరణలో అమ్మవారు

**దుర్గి, ఆగస్టు 3, ప్రభాతవార్త :** అడిగొప్పల శ్రీనిదానంపాటి శ్రీలక్ష్మీఅమ్మవారిని ఆషాడమా సాన్ని పురస్కరించుకొని ఆదివారం శాకాంభరి అలంకరణలో భక్తులకు ధర్శ నం ఇవ్వనున ్నట్లు ఆల య వ్యవస్థాపక ధర ్మకర్త యాగంటి వెంకటేశ్వ ర్లు, ఆలయ కార్యనిర్వహ ణాధికా రి సైదమ్మభాయి తెలిపారు. భక్తులు అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారికి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.



## కృష్ణా నది పరివాహన మండలాల్లోని అధికారులు అప్రమత్తం కావాలి

బాపట్ల,ఆగస్టు03,ప్రభాతవార్త: కృష్ణా నదికి వరద ప్రవాహం పెరుగుతున్నందున బాపట్ల జిల్లాలోని లంక గ్రామాల ప్రజలను తరలించడానికి అధికారులు సిద్ధం కావాలని జిల్లా సంయుక్త కలెక్టర్ బి.సుబ్బారావు తెలిపారు.స్థానిక కలెక్టర్ కార్యాలయంలో శనివారం జిల్లా అధికారులు,ఆర్డీవోలు,తహశీల్దార్‌లు,ఎంపిడివోలతో విపత్తు నిర్వహణపై అత్యవసర టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణా నది పరివాహన మండలాల్లోని అధికారులంతా అప్రమత్తం కావాలన్నారు.కృష్ణానది ఎగువ ప్రాంతం నుంచి వరద నీటి ప్రవాహం పెరుగుతున్నందున రిస్క్యూ,అపరేషన్ చేపట్టాలన్నారు. ముఖ్యంగా గర్భిణులు,చిన్నారులు,వృద్దులను తరలించడానికి అవసరమైన వాహనాలను ఏర్పాట్లు,పునరావాస కేంద్రాలను సిద్ధం చేసుకోవాలన్నారు. వైద్య శిభిరాలకు అవసరమైన ఔషదాలు,104, 108 అంబులెన్స్ వాహనాలు సిద్దంగా ఉంచాలన్నారు. రెండు నెలలకు సరిపడా గ్యాస్ సిలిండర్‌లు,నిత్యవసర సరుకులు,నిల్వ చేయాలని పౌరసరఫరా శాఖ అధికారిని అదేశించారు. అత్యవసర పరిస్థితులలో వరద నుంచి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేలా అవసరమైన బోట్లు సిద్ధం చేయాలని మత్స్య శాఖ అధికారులను అయన అదేశించారు. విపత్తు నుంచి బయటపడేలా అత్యవసరంగా చేపట్టే అంశాలపై అధికారులకు పలు సూచనలు అందించారు. ఈసమావేశంలో జిల్లా అధికారులు, ఆర్డీవోలు,తహశీల్దార్‌లు,ఎంపిడివోలు,తదితరులు పాల్గొన్నారు.

## నేడు తెనాలిలో గృహనిర్మాణ లబ్ధిదారుల సమస్యలపై సదస్సులు: ఓఎస్‌డి ఏసురత్నం

తెనాలి, ఆగస్టు 3 (ప్రభాతవార్త) : తెనాలి నియోజకవర్గ పరిధిలో గృహనిర్మాణాల ప్రక్రియ లోపభూయిష్టంగా ఉందని వచ్చిన అనేక ఫిర్యాదుల నేపథ్యంలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ లబ్ధిదారులను సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్ళే విధంగా వాస్తవ పరిస్థితులను విశదీకరించే క్రమంలో



ఈనెల 4వ తేది వివిధ విభాగాల అధికారులతో లబ్దిదారుల సమస్యలు తెలుసుకునే అవగాహన కార్యక్రమాలకు జరుగుతున్న ఏర్పాట్లను ఓఎస్‌డి ఏసురత్నం శనివారం పలు శాఖల అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం నియోజకవర్గ పరిధిలోని పలు లేఔట్లు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులను లబ్ధిదారులందరూ అందరూ వినియోగించుకుని తమ సమస్యలు మంత్రిదృష్టికితీసుకువెళ్ళి పరిష్కరించుకోవాలని పేర్కొన్నారు. ఈ అవగాహన సదస్సుల్లో ఉదయం 9.30గంటలకు పెదరావూరులోని లే ఔట్ నందు, మధ్యాహ్నం 3గంటలకు శిరిపురంలోని లే ఔట్ నందు,సాయంత్రం 5గంటలకు కొల్లిపరమండలం దావులూరులోని లే ఔట్ నందు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సదస్సుల్లో హౌసింగ్, మున్సిపల్, రెవెన్యూ,ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయితీరాజ్, ట్రాన్స్‌కో, ఎపిఎం, ఎపిపిఓ, ఎన్నార్జై, జిఎస్ విభాగాల అధికారులు పాల్గొని లబ్దిదారుల సమస్యల పరిష్కారానికై చర్యలు సుకుంటారన్నారు.

## అభిమానుల త్యాగం మరువలేనిది

**-ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్**

**పొన్నూరు, ఆగస్టు 3,ప్రభాతవార్త:** తన గెలుపు కోసం అభిమానుల త్యాగాన్ని మరువలేనని



జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. చేబ్రోలు మండల పరిధిలోని గుండవరం గ్రామానికి చెందిన పలువురు టిడిపి అభిమానులు, ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ ఆప్తులు, మిత్రులు ధూళిపాళ్ళ గెలుపు సందర్భంగా మొక్కులు చెల్లించుకున్నారు. గుండవరం గ్రామం నుంచి కంతంరాజు కొండూరు మహంకాళి అమ్మవారి దేవాలయం వరకు కాలినడకన వెళ్ళి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చుక్కా మాధవరావు, దానబోయిన హరికృష్ణ, మాక్కె గోపి తదితరులున్నారు.

## ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పు హర్షణీయం

**రేపల్లె, ఆగస్టు 3 (ప్రభాతవార్త) :** ఎస్సీ రిజర్వేషన్లను వర్గీకరించే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉందని సుప్రీం కోర్టు ధర్మాసనం తీర్పు ఇవ్వటం హర్షణీయం అని తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ నాయకులు బిక్షాలు, ఆలూరు దానియేలు సంతోషం వ్యక్తం చేశారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం గత 30సంవత్సరాలు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ల్లో అనేక ఉద్యమాలు జరిగాయి అన్నారు. ఉద్యమ నేపథ్యంలో ఎందరో మాదిగ సోదరులు ప్రాణాలు కోలో ్పయారని గుర్తు చేశారు. మందకృష్ణ మాదిగ నాయతక్వంలో మాదిగలు చేసిన పోరాటాల ఫలితంగా భారత ప్రధాన మంత్రి నరేంద్రమోదీ, సహకారం మరువలేనిదన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2000-2004మధ ్య ఎస్సీ వర్గీకరణను అమలు చేసిన నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని కొనియాడారు. అప్పట్లో ఎందరో మాదిగ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు వచ్చాయని తెలిపారు. ఈ మేరకు సిఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్‌కు, రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎస్సీ రిజర్వేషన్‌ను ఎబిసిడిలుగా వకీర్గకరించి ఎస్సీలోని అన్ని ఉపకులాలకు సమాన వాటా కల్పించాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అలుపెరగని పోరాటాలు చేశామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాదిగ, ఉప కులాలకు జనాభా ప్రాతిపధిక విద్య, ఉద్యోగ రంగాలలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ రాష్ట్రంలో అమలు చేసి చరిత్ర సృష్టించారని కొనియాడారు. అయితే మాలలు కొంత మంది ఆనాడు సు ప్రీం కోర్టుకు వెళ్ళడంతో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు లేదనే కారణాన్ని చూపుతూ 2004నవంబర్ 5వన ఎస్సీ వర్గీకరణను కొట్టి వేయడం జరిగిందని చెప్పారు. అప్పటి నుండి 20ఏళ్ళ పోరాటాల ఫలితంగా సుప్రీం కోర్టు వర్గీకరణను సమర్థించింది. ఈ మేరకు ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు ఎస్సీసామాజిక వర్గాలకు చెందిన మాల మాదిగలతో పాటు ఉప కులాలకు సమాన ప్రాతినిధ్యం ప్రాధాన్యత లభిసుత ందని తెలిపారు. ఈ మేరకు సుప్రం కోర్టు ధర్మాసనానికి నేతలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ నాయకులు బి.సత్యనారాయణ, పోలమల నాగేశ్వరరావు, సంగీతరావు, ఎమ్మార్పీఎస్ నాయకులు భాస్కర్‌రావు, కిషోర్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అనాధాశ్రమంలో అన్నదానం

**రాజుపాలెం, ఆగస్టు 3 ప్రభాతవార్త :** మండలంలోని అనుపాలెం గ్రామ సర్పంచ్ సానికొమ్ము సుబ్బమ్మ శ్రీనివాసరెడ్డి తండ్రి సానికొమ్ము వెంకటరెడ్డి నాల్గవ వర్ధంతి సందర్భంగా జూలై 28న కొండమోడు వీరమ్మకాలనీలో ఉన్న దీనమ్మ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ అనాథ పిల్లల వృద్ధుల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం



నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ అనాధ పిల్లలు, వృద్ధుల ఆశ్రమంలో అన్నదానం నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ పుట్టినరోజు వేడుకలకు, వర్ధంతి కార్యక్రమాలకు ఎంతో ఖర్చుపెడుతూ ఉంటారని, కాలనీ సమాజంలో ఎవరూ లేని అనాథ పిల్లలు, వృద్ధులకు అన్నదాన కార్యక్రమాలు, ఆర్థిక సహాయ సహకారాలు అందిస్తే ఎంత సంతృప్తిగా ఉంటుందని, అనాథలకు ఆహారం అందించడం వల్ల ఆ భగవంతుని యొక్క కటాక్షం సహాయం చేసిన కుటుంబాలపై ఉంటుందని తెలిపారు.

## మహిళ అనుమానాస్పద మృతి

**కర్లపాలెం,ఆగస్టు3,ప్రభాతవార్త:** అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి చెందిన సంఘటన బాపట్ల జిల్లా కర్లపాలెం మండల పరిదిలో ని నల్లమోతువారిపాలెంలో శనివారం చోటు చేసుకుంది. పోలీస్‌లు కథనం ప్రకారం మండల పరిదిలోని నల్లమోతువారిపాలెం గ్రామంలో దివ్యాంగుడు సూరగాని శ్రీనివాసరావు బార్య పోలంలో అనుమానాస్పద స్థితిలో పురుగుల మంది తాగి మృతి చెందింది. మృతురాలు సూరగాని భవాని వివాహిత అమెకు ఇద్దరు కుమార్తెలు అమె పోలంలో పనిచేసు కుటుండగా ఏట్రావారిపాలెం కు చెందిన ఏట్రా గోపిరెడ్డి అనే వ్యక్తి అమెతో అసభ్యకరంగా ప్రవర్తించి అవమానించాడని దాంతో అమె అవమాన భారాన్ని తట్టుకోలేక పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకుందని కుటుంబ సభ్యులు అరోపించారు. దీనిపై బీసి సంఘాలు గౌడ సంఘ నాయకులు జై గౌడ్ ఉద్యమ నాయకులు,నల్లమోతువారిపాలెం గౌడ పెద్దలు,గౌడ మహిళలు డిఎస్పీ ,సిఐ ని కలిసి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.పూర్తిస్థాయిలో బాధ్యత కుటుంబానికి న్యాయం చేస్తామని గోపిరెడ్డిని అరెస్టు చేస్తామని హామీ ఇచ్చారు.దాంతో కుటుంబీకులు ఆందోళన విరమించారు. అనుమానితుడు గోపిరెడ్డి కోసం పోలీసులు ముమ్మరంగా గాలిస్తున్నారు.దీనిపై కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించారు. మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.



## నేషనల్ రూరల్ గేమ్స్‌లో పబ్లిక్‌స్కూల్,ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

**బాపట్ల,ఆగస్టు03,ప్రభాతవార్త:** నేషనల్ రూరల్ గెమ్స్‌లో బాపట్ల పబ్లిక్‌స్కూల్,ఆర్ట్స్ అండ్ సైన్సు కళాశాల విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారని బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక పబ్లిక్ స్కూల్‌లో అద్భుత ఫలితాలు సాధించిన విద్యార్థులకు శనివారం అభినందన సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్య అతిధిగా పాల్గొన్న సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు మాట్లాడుతూ గోవాలో జులై 27,28 తేదిలలో నేషనల్ రూరల్ గేమ్స్ 2024 ని నిర్వహించారన్నారు.ఈ గేమ్‌లను వరల్డ్ రూరల్ గేమ్స్ ఫెడరేషన్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియావారి అధ్వర్యంలో గోవాలో జరిగాయన్నారు. బాపట్ల బిసిఎఎస్ ,పిడి ,కోచ్ రామారావు నిర్వహణలో మన సంస్థల విద్యార్థులు పాల్గొని 14 మరియు19 కేటగిరిలలో ఓవరాల్ చాంపియన్ షిప్‌ను సాధించారన్నారు. క్రీడలు శారీరక పుష్టితో పాటు మానసిక ఉల్లాసాన్ని కల్గిస్తాయన్నారు. అందువల్లనే మా సొసైటీ నిర్వహించే అన్ని సంస్థలలో విద్యతో పాటు క్రీడలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తామన్నారు. సొసైటీ సెక్రటరీ మానం నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులందరూ క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించుకొని వాటి వలన కలిగే లాభాలను పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో కరస్పాడెంట్ కొమ్మినేని హరిపద్మప్రసాద్,పబ్లిక్‌స్కూల్ ప్రిన్సిపల్ రఘురామ్,పిఈటిలు అన్వర్‌బాష,వెంకటరాజులు ,తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పును పున పరిశీలన చేయాలి

**కర్లపాలెం,ఆగస్టు03,ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పును పున పరిశీలన చేయాలని అంబేద్కర్ సేవా సమాజం గౌరవ అధ్యక్షులు మందపాటి పరమానందకుమార్ కోరారు.మాల సామాజిక వర్గం నాయకులతో కలిసి శనివారం కర్లపాలెం సెంటర్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ సామాజిక వర్గంలోనే వర్గీకరణ చేయడం అ కులంలో చిచ్చుపెట్టడమేనన్నారు. దీనిపై మాల సామాజిక వర్గం మరళ తిరిగి సుప్రీంకోర్టును అశ్రయిస్తుందన్నారు. ఈ తీర్పుపై వెంటనే పున:పరిశీలన చేయాలని అందరి అభిప్రాయం తీసుకుని వర్గీకరణ పై అలోచన చేయాలనానరు.అన్నదమ్ముల్లా కలిసి మెలిసి ఉంటున్న వారిని వర్గీకరణ పేరుతో విడగొట్టడం సమంజసం కాదన్నారు. దీనిపై కచ్చితంగా తాము మరళ తిరిగి కోర్టును అశ్రయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు కాగిత బుల్లి,మాజి ఎంపిటిసి మీరయ్య,పెరికల ఇర్మియ,కాగిత మహేష్,కాగిత జ్ఞాన ,మల్లెల పౌలు,దళితనాయకులు,తదితరులు పాల్గొన్నారు.



## సర్వతి విద్యాపీఠం స్వచ్ఛంద సేవలు అభినందనీయం

**- కుమార్ పంప్స్ అధినేత సుబ్రమణ్యం**

**తెనాలి, ఆగస్టు 3 (ప్రభాతవార్త) :** జాతీయ స్థాయిలో విద్యా భారతి సంస్థ దేశ వ్యాప్తంగా వేలాది పాఠశాలలకు 36లక్షల మందికిపైగా బాలబాలికలకు జాతీయ విద్యను అందిస్తూ వారిలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు స్కూల్ గేమ్ ఫెడరేషన్ ద్వారా పాఠశాల స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు క్రీడలను, ఆటపాటలను ప్రోత్సహించడం స్వచ్ఛందంగా విద్యా వికాసం కోసం పాటుపడటం అభినందనీయమని కుమార్ పంప్స్ అధినేత కొత్త సుబ్రమణ్యం అన్నారు. స్థానిక సుల్తానాబాద్ నవదోయ కళ్యాణం మండపం వేదికగా రాష్ట్రంలో విశేషంగా స్వచ్ఛంద విద్య సేవలు అందిస్తున్న శ్రీ సరస్వతి శిశు మందిర్ విద్యాపీఠం ద్వారా 11జిల్లాలోని ఆయా శిశు మందిర్ పాఠశాలలో ఎంపిక చేసిన విద్యార్థులకు శని, ఆదివారములు రెండు రోజులు ఆటపాటలు, క్రీడల పోటీలు నిర్వహించే కార్యచరణలో భాగంగా శనివారం ప్రారంభసభలో కుమార్ పంప్ ్స అధినేత ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాలకు స్వాగతం పలికారు. ఆయా ప్రాంతాల శిశు మందిర్ సంస్థల ప్రతినిధులు క్రీడల ప్రాధాన్యతను వివరించారు. 11జిల్లాల నుండి 300మంది బాలబాలికలు ఖేల్‌కూద్ పోటీల్లో పాల్గొంటున్నట్ ్ల వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతి, జానపద కోయ నృత్య ప్రదర్శనలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార ్యక్రమాలను కోడూరు రమాదేవి జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. విజయవాడ సరస్వతి విద్యాపీఠం సమితి ప్రాంత కార్యదర్శి కొసనం జగదీష్, చందు సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.



## సంగండైరీలో పాలు పోయండి..రాయితీలు పొందండి

**-సంగం డైరీ సూపర్‌వైజర్ వెంకట్రావు**

**కొల్లిపర,అగష్టు 3 ప్రభాతవార్త:** సంగండైరీలో పాలు పోయటం వలన అనేక రాయితీలు పొందవచ్చని సంగం డైరీ సూపర్‌వైజర్ వెంకట్రావు అన్నారు.శనివారం మండల పరిధిలోని హనుమాన్‌పాలెంలో బోనస్ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు.పాలకేంద్రం అద్యక్షుడు పాలడుగు శ్రీనివాసరావు అద్యక్షతన జరిగిన కార్యక్రమంలో వెంకట్రావు మాట్లాడుతూ ఎమ్మెల్యే,సంగం డైరీ చైర్మన్ దూళిపాళ్ళ నరేంద్రకుమార్ ఆద్వర్యంలో సంగండైరీ మరింత అభివృద్ధి చెందుతుందన్నారు.మేలు జాతి పశువులను పెంచుకోవటంతో ఆర్థిక పరిస్థితి మెరుగుపర్చుకోవచ్చన్నారు.అనంతరం హనుమాన్‌పాలెంలో 52 మంది రైతులకు రూ.2 లక్షల 33 వేలు బోనస్‌ను పంపిణీ చేసారు.తరువాత మున్నంగిలో జరిగిన కార్యక్రమంలో 73 మంది రైతులకు రూ.2 లక్షల 45 వేలు రైతులకు బోనస్‌గా అందజేసారు.ఆ తరువాత దంతలూరు వెళ్ళిన వెంకట్రావు అక్కడ పాల ఉత్పత్తిదారుల సంఘం ఆద్వర్యంలో 18 మంది రైతులకు రూ.28 వేలు బోనస్‌గా ఇచ్చారు.తరువాత ప్రక్క గ్రామమైన కుంచవరం పాలకేంద్రంలో 22 మంది రైతులకు రూ.42 వేలు బోనస్‌గా పంపిణీ చేసినట్లు తెలిపారు.కార్యక్రమంలో పాలకేంద్రం అద్యక్షులు ఆరిగ శ్రీనివాసరెడ్డి,గణేష్‌రెడ్డి,జాన్‌బాబు,భాస్కర్,డైరీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



మున్నంగిలో రైతులకు బోనస్ పంపిణీ చేస్తున్న సంగం డైరీ అధికారులు,పాలకవర్గ సభ్యులు

## జనసేనకు పెరుగుతున్న ఆదరణ

**-జనసేన జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వరరావు**

పొన్నూరు, ఆగస్టు 3,ప్రభాతవార్త: జనసేనకు ప్రజల్లో ఆదరణ పెరుగుతోందని, అందులో భాగంగానే సభ్యత్వాలను కూడా పెంచుకోవడం జరిగిందన్నారు. ఇక పోతే వివిధ పార్టీల నుంచి కార్యకర్తలు, నాయకులు జనసేన పార్టీలో చేరేందుకు ఉవ్విళ్ళూరుతున్నారన్నారు. రాష్ట్రంలో రానున్న రోజుల్లో కూటమి ప్రభుత్వం అభివృద్ధి చేసే దిశగా అడుగులు వేస్తుందన్నారు. జనసేన అధ్యక్షుడు ఇప్పటికే చేస్తున్న పాలనకు మెచ్చిన చాలా మంద్రి కార్యకర్తలు జనసేనపార్టీలో చేరేందుకు ఉత్సాహంగా ఉన్నారన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు నాగిశెట్టి సుబ్బారావు నేతృత్వంలో కొంతమంది నాయకులు జనసేనలో చేరడమే నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో జొన్నావుల శ్రీనివాసరావు, వి.రత్నాకర్, వి.ఆనందబాబు, హరిశివరామకృష్ణ, అయివోలు కళ్యాణ్‌చక్రవర్తి, పట్టణాధ్యక్షులు షేక్ కరీముల్లా, పట్టణ ఉపాధ్యక్షుడు యరసాని నాగభూషణం, వల్లంశెట్టి శ్రీధర్, మేకల రామయ్య, శివకోటేశ్వరరావు, వేంపాటి ఆంజనేయులు, రాజేష్, పసుపులేటి వంశీకృష్ణ, హరి మహేష్, ఉమాశంకర్ తదితరులున్నారు.

## తల్లిపాలు బిడ్డకు శ్రేష్టం

**కారంపూడి, ఆగస్టు 3 ప్రభాతవార్త:**

తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేష్టమని మండల ప్రత్యేక అధికారి, డ్వామా పీడీ జోసఫ్‌కుమార్, ఎంపీడీఓ ఘంటా శ్రీనివాసరెడ్డి అన్నారు . శనివారం మండలంలో తల్లిపాల వారోత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు ఎంతో అవసరమని ఆరు నెలల వరకు తల్లిపాలు ఇవ్వడం వల్ల బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని అన్నారు.



ముర్రుపాలు బిడ్డకు రోగనిరోధక శక్తి పెంచుతుందని, టీకా లాంటిదని అన్నారు. ఆగస్టు 1వ తేదీ నుంచి వారం రోజులపాటు మండలంలోని గ్రామాల్లో వారోత్సవాలు జరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ సరళ, సూపర్‌వైజర్ ఉమాదేవి, ఏపీఓ కోటిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి భూతేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


## ఎస్సై అమీర్‌ను కలిసిన నూర్‌బాషా సంఘం సభ్యులు

**కారంపూడి, ఆగస్టు 3 ప్రభాతవార్త:** కారంపూడి ఎస్సై అమీర్‌ను మండల నూర్‌బాషా సంఘం సభ్యులు శనివారం స్థానిక పోలీసు స్టేషన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో నూర్‌బాషా సంఘం సభ్యులు ఎస్‌కే సైదా, ఖాసిం, నజీర్ టైలర్ తదితరులు పాల్గొన్నారు.



## పేద విద్యార్థులకు పలకలు, నోట్ పుస్తకాల పంపిణీ

**రాజుపాలెం, ఆగస్టు 3 ప్రభాతవార్త :** మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల గణపవరంలోని ఇద్దరు విద్యార్థులకు (ఒకరు తల్లిదండ్రులు లేని బాలిక మరొకరు తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితి సరిగా లేని బాలుడు) పాఠశాలలోని ఉపాధ్యాయుడు కె.పురుషోత్తం (నెలకు ఒక్కొక్కరికి 500ల చొప్పున ఆర్థిక సాయం) వారిరువురిని దత్తత తీసుకోవడం జరిగింది. అంతేకాక పాఠశాలలోని విద్యార్థులందరికీ ప్రతి శనివారం ఏదో ఒక పండును, స్వీట్‌ను అందజేస్తారని తెలియజేశారు. కొందరు పేద విద్యార్థులకు పలకలు, నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి.ఇన్నాశమ్మ, పాఠశాల తల్లిదండ్రుల కమిటీ ఛైర్మన్ పి.ధనరాజు, మాజీ ఎంపిటిసి మేడా శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు మండల పుల్లారావు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గణపవరం పూర్వ విద్యార్థులు పోలూరి శ్రీను, (ఎన్నారై), తోట చంద్రం, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ర్యాగింగ్, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి: న్యాయాధికారి శ్రీనివాసరావు

**గురజాల, ఆగస్టు 3 ప్రభాతవార్త:** విద్యార్థులు ర్యాగింగ్, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సీనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయాధికారి వై శ్రీనివాసరావు సూచించారు. స్థానిక వాగ్దేవి ఫార్మసీ కళాశాలలో విద్యార్థులకు ఎన్‌డీపీఎస్ చట్టంపై అవగాహన కల్పించడంతోపాటు మత్తు పదార్థాలకు బానిస అయితే కలిగే అనార్థాలను వివరించారు. ర్యాగింగ్ జోలికి వెళ్తే కఠిన చట్టాలున్నాయని, విద్యార్థులు ర్యాగింగ్, మత్తు పదార్థాల జోలికి వెళ్లి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీపీ బండి వీరభద్రుడు, షేక్ జానీబాషా, ప్రభుదాసు, ఎస్ఐ సౌందర్‌రాజన్, సెబ్ ఎస్ఐ రవికుమార్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



MN 7 PAGE-GNT:MN 7 PAGE-GNT 01/01/01 8:25 AM Page 1



# పల్నాడు జిల్లా వార్త



## పట్టణంలో కొనసాగుతున్న స్పెషల్ శానిటేషన్ డ్రైవ్

**నరసరావుపేట, ఆగస్టు 3 ప్రభాతవార్త :** నరసరావుపేట పురపాలక సంఘ పరిధిలో ప్రారంభించిన స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ కొనసాగింది. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు పలు ప్రాంతాల్లో శానిటేషన్ డ్రైవ్‌ను ప్రారంభించారు. ప్రత్యేకంగా చీపుర్లు పట్టి ఎమ్మెల్యే అరవింద్‌బాబు రోడ్లు శుభ్రం చేశారు. అదే విధంగా సిల్ట్ తొలగింపును డ్రైన్లలో చేపట్టారు. పట్టణ పరిధిలోని 7,10,19,20,28 వార్డులలో శనివారం ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్వహించామన్నారు. పట్టణంలోని అన్ని ప్రాంతాలను క్లీన్ అండ్ గ్రీన్ నినాదంతో తమ మున్సిపల్ సిబ్బంది పని చేస్తుందన్నారు. వర్షాకాలం రోజుల్లో మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, డయేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా శానిటేషన్ స్పెషల్ డ్రైవ్‌ను కొనసాగిస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఆయా వార్డుల మాజీ కౌన్సిలర్లు, పార్టీ నాయకులు క్రాంతికుమార్, కొట్టా కిరణ్, కమిషనర్ సి.రవిచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



శానిటేషన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు

## అమరావతి రైతులకు మంచి రోజులు : కొమ్మాలపాటి

**నరసరావుపేట, ఆగస్టు 3 ప్రభాతవార్త :** రాష్ట్ర రాజధాని అమరావతి రైతులకు తెలుగుదేశం పార్టీ పాలనలో మంచి రోజులు వచ్చాయని టిడిపి జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. శనివారం ఆయన జిల్లా పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. అమరావతి రైతులకు, పేదల పెంఛన్ కాల పరిమితిని సిఎం చంద్రబాబు పెంచడం సంతోషమన్నారు. అదే విధంగా రాజధాని రైతులకు కౌలు మరో ఐదేళ్ళు పెంచడం శుభ పరిణామం అన్నారు. రాజధానికి భూములు ఇచ్చిన రైతులను తెలుగుదేశం ప్రభుత్వం ఎప్పుడు గుర్తుంచుకుంటుందన్నారు. గత వైకాపా ఐదేళ్ళ పాలనలో అమరావతి రైతులు అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నారన్నారు. కౌలు, పింఛన్ల పెంపుతో మరోసారి చంద్రబాబు రాజధాని రైతుల పక్షపాతి అని నిరూపించుకున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో అమరావతి దేశంలోనే నెంబర్ -1 రాజధానుల్లో ఒకటిగా నిలుస్తుందన్నారు. శ్రమించేవారికి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. అమరావతి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ముందుకు రావడం సంతోషమన్నారు. అమరావతిలో కేంద్రానికి సంబంధించిన అనేక వ్యవస్థలు రాబోతున్నట్లు జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ తెలియజేశారు.



## యాంటీ ర్యాగింగ్‌పై కళాశాలల విద్యార్థుల ర్యాలీ

నరసరావుపేట, ఆగస్టు 3 ప్రభాతవార్త : ఏఎంరెడ్డి కళాశాల ఆధ్వర్యంలో యాంటి ర్యాగింగ్, యాంటి డ్రగ్స్ ర్యాలీ శనివారం పట్టణంలో నిర్వహించారు. విద్యాసంస్థల సెక్రటరీ అట్లూరి శాంతి - శ్రీనివాసరెడ్డి ఈ సందర్భంగా మాట్లాడారు. విద్యార్థులు సమాజానికి సందేశం ఇవ్వాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ ర్యాగింగ్ వంటి వాటితో భవిష్యత్తు అంధకారం అవుతుందని అట్లూరి శాంతి - శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సి.హెచ్.మల్లికార్జున, డాక్టర్ భార్గవభూషణ్, డాక్టర్ కె.కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




**ఎన్ఇసి కళాశాల ఆధ్వర్యంలో...**

ఎన్ఇసి కళాశాల ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు యాంటీ ర్యాగింగ్ బ్యానర్లు, ప్లకార్డులతో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఛైర్మన్ మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు, సెక్రటరీ మిట్టపల్లి రమేష్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ డి.సునీల్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, ఎస్పీ కె.శ్రీనివాసరావులు ర్యాలీని ప్రారంభించారు.

**ఈశ్వర్ కళాశాల ఆధ్వర్యంలో...**

ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో యాంటి ర్యాగింగ్, డ్రగ్స్ పై ర్యాలీ నిర్వహించారు. కళాశాల కార్యదర్శి కరీమ్ మొహిద్దీన్, డైరెక్టర్ షరీఫ్‌లు ఈ సందర్భంగా మాట్లాడారు. ర్యాగింగ్ బూతాన్ని తరిమికొట్టాలన్నారు. ఈశ్వర్ కళాశాల చరిత్రలో ఎన్నడూ ర్యాగింగ్ మాటే లేదన్నారు. విద్యార్థులకు పూర్తి భరోసాను, రక్షణను తమ కళాశాల అందిస్తుందని కార్యదర్శి కరీమ్, డైరెక్టర్ షరీఫ్‌లు తెలియజేశారు.

### ఎమ్మార్పీయస్ ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు పాలాభిషేకం

**నరసరావుపేట, ఆగస్టు 3 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా ఎమ్మార్పీయస్ అధ్యక్షులు చింతిరాల మీరయ్య ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ స్వాగతిస్తూ రాజ్యాంగ నిర్మాణ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్గీకరణతో 59 ఉప కులాలకు మేలు జరుగుతుందన్నారు. ప్రధాని మోడి, సిఎం చంద్రబాబునాయుడులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. అంబేద్కర్ ఆశయసాధనకు వర్గీకరణ తొలి మెట్టుగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుబ్బు, రమణారావు, దావల రవికుమార్, రమణయ్య, మధు, దినేష్, యాకోబు, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## గరుడాచలపాలెం బాధితులకు న్యాయం చేయాలి

**నరసరావుపేట, ఆగస్టు 3 ప్రభాతవార్త :** గరుడాచలపాలెం బాధితులకు న్యాయం చేయాలని ఈద్వా వ్యవస్థాపక అధ్యక్షులు జి.రాజేంద్రప్రసాద్‌బాబు, న్యాయవాది విజయ్‌కుమార్‌లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా స్థానిక కోర్టు భవనాల ఆవరణలో బాధితులతో కలిసి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. గరుడాచలపాలెంలో దళిత మహిళలపై గ్రామానికి చెందినవారే దాడి చేసి తీవ్రంగా గాయపరిచారన్నారు. ఎన్నికల ఫలితాలు వచ్చిన నాల్గవ తేదీన అధికారపార్టీకి చెందినవారు ర్యాలీ నిర్వహించి గ్రామంలో ప్రతిపక్ష పార్టీకి చెందినవారి ఇళ్ళపై దాడులు చేశారన్నారు. అదే విధంగా 8వతేదీన పలు కుటుంబాలలో సాంఘిక బహిష్కరణ చేశారన్నారు. 14వతేదీన ట్రాక్టర్ డ్రైవ్‌పై హత్యా ప్రయత్నం చేశారన్నారు. 16వతేదీన గ్రామానికి చెందిన సాగర్ అనే యువకునిపై రెండు సార్లు హత్య చేసేందుకు కుట్రలు చేశారని ఆరోపించారు. ఇటువంటి దారుణమైన సంఘటనలు నివారించాల్సిన పోలీసులు దాడి చేసిన వారితో చేతులు కలిపారన్నారు. బాధితులపైనే కేసులు పెట్టి జైలుకు పంపడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్, ఎస్పీలు తక్షణమే గ్రామాన్ని సందర్శించాలన్నారు. దాడి సంఘటనలపై విచారణ చేసి బాధితులకు రక్షణ కల్పించాలన్నారు.

## ఎమ్మెల్యే చదలవాడను కలిసిన సి.ఐ. రామకృష్ణ

**నరసరావుపేట, ఆగస్టు 3 ప్రభాతవార్త :** శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబును నరసరావుపేట రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పసుపులేటి రామకృష్ణ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కలిసి ఆయనను సత్కరించారు. ఈ సందర్భంగా సి.ఐ. మాట్లాడుతూ జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో గ్రామీణ పోలీస్‌స్టేషన్ సి.ఐ.గా తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. సర్కిల్ పరిధిలోని గ్రామాలలో శాంతిభద్రతలు, ఎంతో ముఖ్యమని, చట్టపరిధిలో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని, పోలీస్ వ్యవస్థ తీసుకునే చర్యలకు తమ సహకారం ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారన్నారు. అవాంఛనీయ సంఘటనలకు ఎక్కడా అవకాశం ఇవ్వబోమన్నారు. ప్రజా ప్రతినిధులు, ప్రజలు తమవంతు సహకారం పోలీసులకు అందించాలని సి.ఐ. పసుపులేటి రామకృష్ణ కోరారు.

## ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**చిలకలూరిపేట, ఆగస్టు3, ప్రభాతవార్త:** రాష్ట్ర, జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు చిలకలూరిపేట మండల న్యాయసేవాధికార సంస్థ చైర్మన్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కే నరేంద్రరెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని సుగాలీకాలనీ, పురుషోత్తమపట్నం ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలనందు ప్రజలకు ఉచిత వైద్యశిబిరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి కె నరేంద్రరెడ్డి మాట్లాడుతూ ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కాచి చల్లార్చిన నీరు తాగాలని, వాడిన కొబ్బరిబోండాలను దూరంగా పడవేయాలని సూచించారు. ఈ శిబిరాలలో రెండు ప్రాథమిక కేంద్రాల వైద్యులు డాక్టర్ రాణి సంయుక్త, డాక్టర్ సాయికిరణ్, పట్టణ ఎస్ఐ సుమన్, న్యాయవాదులు వెంకట్, జివిహెచ్ఎస్ ప్రసాద్, యం బానుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం వైద్య శిబిరంలో పాల్గొన్న ప్రజలందరికి వైద్యులు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందచేశారు.




వైద్యశిబిరంలో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కె నరేంద్రరెడ్డి

## సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోండి : తహశీల్దార్

యడ్లపాడు, అగష్టు 3, ప్రభాతవార్త : నిత్యం కార్యాలయానికి విచ్చేసే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగ కుండా వారికి అందుబాటులో ఉంటూ వారి సమస్యలను సత్వరమే పరిష్కారం అయ్యేవిధంగా చర యలు తీసుకోవాలని తహశీల్దార్ జె విజయశ్రీ అన్నారు. మండల నూతన తహశీల్దార్‌గా విధులు చేపట్టిన అమెను మండల గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ సర్వేయుర్లు, కార్యాలయ సిబ్బంది కలసి పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపిన సందర్భంగా సిబ్బందితో సమావేశమైనారు. కార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ ఎస్ శ్యామలత, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ ఎం చక్రవర్తి, మండల సర్వేయర్ టి శ్రీనివాసరావు, గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి మరియు మండల విఆర్‌వో సంఘం అధ్యక్షుడు కెవి చారీ, కార్యాలయ సీనియర్ మరియు జూనియర్ సహాయకులు, గ్రామ రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం

**నరసరావుపేట, ఆగస్టు 3 ప్రభాతవార్త :** జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు శనివారం జిల్లాలోని వివిధశాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వశాఖల ద్వారా చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు సంబంధించి సమగ్ర నివేదిక ఇవ్వాలన్నారు. శాఖలవారీగా ఎటువంటి వివరాలు అందించాలో వారికి దిశా నిర్దేశం చేశారు. హౌసింగ్ వాటర్ రీసోర్స్, విద్యాశాఖ, ఇరిగేషన్, పౌర సరఫరాలశాఖ, ఎం.జి. ఎన్. ఆర్.ఇజిఎస్ తదితర శాఖల వివరాలు సంపూర్ణంగా ఉంచాల న్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి రావాల్సిన నిధులు, అను మతులకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు.



హౌసింగ్‌శాఖలో నిర్దేశిత లక్ష్యాలను గడువు లోగా ప్రణాళికా బద్ధంగా పూర్తి చేయాలన్నారు. సంక్షేమ, వసతి గృహాలలో మంచినీటి వసతి, మరుగుదొడ్లు, విద్యుత్ సరఫరా, మంచాలు, బెడ్‌షీట్లు ఉండే విధంగా చూడాలన్నారు. నాగార్జునసాగర్‌లో నీటి నిల్వలు, వర్షపాతం డేటాలు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచాలని అధికారులను జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆదేశాలిచ్చారు.

## సచివాలయాలను ఆకస్మిక తనిఖీ చేసిన ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, ఆగస్టు3, ప్రభాతవార్త:** సచివాలయాలలో ఉద్యోగులు ప్రజాసమస్యల పరిష్కారంలో అలక్ష్యం చేస్తే ఉపేక్షించేది లేదని మాజీమంత్రి, టిడిపి సీనియర్ శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు హెచ్చరించారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు ప్రభుత్వసేవలు అందించేది గ్రామ, వార్డు సచివాలయాలే అని ప్రత్తిపాటి వివరించారు. శనివారం పట్టణ పరిధి లోని 26,27,28,29 వార్డులకు సంబంధించిన 17,18,19,20వ సచివాలయాలను ప్రత్తిపాటి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆ సందర్భంగా సచివాలయాలలోని పలు రికార్డులను ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. ప్రత్తిపాటి మాట్లాడుతూ సచివాలయాలలో సిబ్బంది అంకితభావంతో పనిచేస్తే వార్డులలోని సమస్యలు త్వరితగతిన పరిష్కారం అవుతాయని తెలిపారు. పట్టణంలో శానిటేషన్, తాగునీటి సరఫరా, స్ట్రీట్ లైటింగ్, దోమలు లేకుండా చర్యలు, ఆక్రమణల తొలగింపు, అనధికార లేఅవుట్‌ల నియంత్రణ వంటి పలు అంశాలను ప్రథమ ప్రాధాన్యతగా పెట్టుకొని ముందుకు వెళుతున్నామన్నారు. ఈ అంశాలు అన్నీ విజయవంతంగా అమలు చేయాలంటే మీ సచివాలయ ఉద్యోగులు మరింత మెరుగైన పనితీరును ప్రదర్శించాలని ప్రత్తిపాటి సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సిఐ పి రమేష్, తహసిల్దార్ షేక్ మహ్మద్ హుస్సేన్, మున్సిపల్ ప్రతిపక్ష నాయకుడు గంగా శ్రీనివాసరావు, టిడిపి కౌన్సిలర్లు, ఆయా వార్డులకు చెందిన టిడిపి నాయకులు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.



పట్టణంలో సచివాలయంలో ఆకస్మిక తనిఖీ సందర్భంగా ఉద్యోగిని ప్రశ్నిస్తున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి

### మోడరన్ జూనియర్ కళాశాల విద్యార్థులకు

## ఆర్థిక సహాయం అందజేత

చిలకలూరిపేట, ఆగస్టు3, ప్రభాతవార్త: అమెరికాలో సాఫ్ట్‌వేర్ రంగంలో స్థిరపడి స్వదేశంమీద ఉన్న మక్కువతో ఉమ్మడి గుంటూరుజిల్లా పొన్నూరు పట్టణానికి చెందిన కావూరి రాంబాబు, నీరజల ఏకైక కుమార్తె ఆప్తీ చౌదరి పుట్టినరోజు సందర్భంగా వారి మిత్రులైన అప్పా పురం గ్రామానికి చెందిన కందుల ఆంజనేయులు ద్వారా మోడరన్ జూనియర్ కళాశాలలో చదువుతున్న 20మంది విద్యార్థిని, విద్యార్థులకు రూ 2,20 లక్షలు ఆర్థిక సహాయాన్ని శనివారం అందచేశారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ చేబ్రోలు మహేష్‌మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించిన కావూరి రాంబాబు దంపతులకు, వారి కుమార్తె ఆప్తీ చౌదరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్‌చార్జి చేబ్రోలు శ్రీరాములు, కళాశాల ప్రిన్సిపల్ రాజు, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం, సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



మోడరన్ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఆర్థిక సహాయం అందిస్తున్న ఎన్ఆర్ఐ కావూరి ఆప్తీ చౌదరి

## విద్యార్థులకు అవగాహన సదస్సు

**నాదెండ్ల, ఆగస్టు3, ప్రభాతవార్త:** మండలంలోని గణపవరం సిఆర్ కళాశాలలో రాష్ట్ర, జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు చిలకలూరిపేట మండల న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ మరియు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఆదేశాల మేరకు విద్యార్థులకు మాదక ద్రవ్యాల దుర్వినియోగంపై అవగాహన సదస్సు నిర్వ హించారు. ఈ సందర్భంగా సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఐ స్వాతి మాట్లాడుతూ వ త్తు ప దా ర్థా లు సేవించకూడదని, అలా చేస్తే వారిపై క్రిమినల్ కేసులు పెట్టడం జరుగుతుందని వివరించారు. డ్రగ్స్‌కు అలవాటు పడినవారిని రీహ్యాబిలిటేషన్ సెంటర్‌కు పంపించి నివారించవచ్చునని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మానం శ్రీనివాసరావు, న్యాయవాదులు బి రాజేష్, మాదాసు భానుప్రసాద్, పి వెంకట్, జివిహెచ్ఎస్ ప్రసాద్‌లు పాల్గొన్నారు.




## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం స్వాధీనం

**నూజెండ్ల, ఆగస్టు3, ప్రభాతవార్త:** మండలంలోని భూమాయిపాలెం వద్ద ఆటోలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని ఐనవోలు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. డ్రైవర్ పరారైనట్లు తెలిపారు. బియ్యం ఎవరి వద్ద నుంచి ఎక్కడికి తరలిస్తున్నారు అనే సమాచారం తెలియాల్సి ఉంది. లబ్ధిదారులకు బియ్యం ఇవ్వకుండానే బ్లాక్ మార్కెట్‌కు అక్రమార్కులు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు.



## భ్రమరా టౌన్‌షిప్ బాధితుల వినతి

**వినుకొండ, ఆగస్టు3, ప్రభాతవార్త:** మండలంలోని చీకటీగలపాలెం సమీపంలోని భ్రమరా టౌన్‌షిప్‌లో ఇళ్లు, ప్లాట్ల యజమానులు తమ సమస్య పరిష్కరించాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావును, ఎంపిడివోను కలిసి సమస్య తెలియజేశారు. ఇళ్లు, ప్లాట్లు కొనుగోలు చేస్తే మౌలిక సదుపాయాలు కల్పిస్తామని యజమాన్యం చెపా ్రని అయితే ఇప్పటి వరకు ఎటువంటి వసతులు కల్పించకపోగా బెదిరింపులకు పాల్పడుతున్నట్లు తమ సమస్యను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో శేషగిరిరావు, పారా లక్ష్మయ్య, రజిని, డి. బ్రహ్మానందం, బి. శ్రీనివాసరావు, ఉప్పాల ప్రకాష్‌రావు, భాగవతుల రవికుమార్, పారా చిన్నలక్ష్మయ్య, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

### అక్రమఇసుక తరలిస్తే కఠిన చర్యలు -అడిషనల్ ఎస్పీ లక్ష్మీపతి

**నూజెండ్ల, ఆగస్టు3, ప్రభాతవార్త:** అక్రమ ఇసుక తరలింపుకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని అడిషనల్ ఎస్పీ లక్ష్మీపతి హెచ్చరించారు. మండలంలోని ములకలూరు గ్రామంలో ఇసుక తరలింపు క్రమంలో దారి వివాదం చోటుచేసుకుని గ్రామంలో ఇరు వర్గాలు ఘర్షణకు దిగడంతో ఉన్నతాధికారులు అడిషనల్ ఎస్పీ లక్ష్మీపతి, ఆర్డీవో సరోజిని, మైనింగ్ ఏడి నాగిని, మండల తహశీల్దార్ అర్జున్ నాయక్‌లు గ్రామాన్ని సందర్శించారు. ఘర్షణ చోటు చేసుకున్న ప్రాంతాన్ని సందర్శించి ఇసుకలో నాణ్యత లేదని మైనింగ్ అధికారులు నిర్ధారించారు. అక్రమ ఇసుక మైనింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.



## బాధితులకు అండగా ఉంటాం: మాజీ ఎమ్మెల్యే

**వినుకొండ, ఆగస్టు3, ప్రభాతవార్త:** అధికారపార్టీ దాడులను ఎదుర్కొంటామని, బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికార దుర్వినియోగానికి పాల్పడు తుందన్నారు. వైకాపాకు చెందిన నాయకులు, కార్యకర్తలపై విచ్చిలవిడిగా దాడులకు తెగబడుతున్నారని ఇది మంచి సంస్కృతి కాదన్నారు. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని మంచి చేయడానికి వినియోగించాలని హితవు పలికారు. మయోస్పైటిస్ వ్యాధితో బాధపడుతున్న షేక్ మెహరున్నిశ భేగంకు రూ. 2లక్షలు ఆర్థిక సాయాన్ని మాజీ సీఎం జగన్ అందించడం జరిగిందని చెప్పారు. సమావేశంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.



## భూములకు నీటిని విడుదల చేయాలి

**-సీపీఐ రైతుసంఘం ఉమ్మడి గుంటూరు జిల్లా మాజీ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి**



**మాచర్ల, ఆగస్టు 3 ప్రభాతవార్త:** నాగార్జున సాగర్ కుడికాలువ ఆయకట్టు భూములకు నీటిని అందించాలని సీపీఐ రైతుసంఘం ఉమ్మడి గుంటూరు జిల్లా మాజీ అధ్యక్షుడు మేకలపోతుల శ్రీనివాసరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా కాలం కలిసిరాక పల్నాటి రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. ఎగువ నుంచి సాగర్ జలశయానికి భారీగా నీరు వచ్చి చేరుతుండడంతో కుడికాలువ ఆయకట్టు భూములకు నీటిని అందించి బీడు భూములుగా ఉన్న 20 లక్షల ఎకరాలను సస్యశ్యామలం చేయాలన్నారు. గతంలో సకాలంలో నీరు విడుదల కాకపోవడంతో రైతులు వరి పంట సాగు చేయలేకపోయారన్నారు. గడ్డి ధరలను భరించలేక రైతులు పశువులను అమ్ముకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మరో రెండు, మూడు రోజుల్లో సాగర్ రిజర్వాయర్ పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరుతుందన్న అధికారుల అంచనాలు సంతోషకరమన్నారు. ఖరీఫ్ సీజన్‌కైనా అధికారులు సకాలంలో స్పందించి సాగునీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని శ్రీనివాసరెడ్డి కోరారు.

### మహిళా సాధికారితకు బాటలు వేసిన వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు

**టీడీపీ పట్టణ అధ్యక్షుడు దుర్గారావు**

మాచర్ల, ఆగస్టు 3 ప్రభాతవార్త: డ్వాక్రా గ్రూపుల ద్వారా మహిళా సాధికారితకు బాటలు వేసిన వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని టీడీపీ పట్టణ అధ్యక్షుడు కొమెర దుర్గారావు అన్నారు. పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయంలో ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు శనివారం ఆయన డ్వాక్రా సంఘాలు, ఆర్పీలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా దుర్గారావు మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం మహిళలకు పెద్ద పీట వేస్తోందన్నారు. మహిళల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తల్లికి వందనం, మహాశక్తి, దీపం, ఆడబిడ్డ నిధి, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలను రూపొందించారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి బండ్ల శ్రీనివాసరావు, మున్సిపల్ అధికారులు సుబ్బారావు, రాజశేఖర్, అంజలి తదితరులు పాల్గొన్నారు.

## వరద ఉధృతిని పరిశీలించిన తహశీల్దార్

**రెంటచింతల, ఆగస్టు 3 ప్రభాతవార్త:** నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్ కరుణకుమార్ శనివారం టెయిల్‌పాండ్ ప్రాజెక్ట్‌ను సందర్శించి వరద ఉధృతిని పరిశీలిం చారు. సుమారు 1900 హెక్టార్లలో ఉన్న రిజర్వాయర్ పూర్తిగా నీటితో నిండిపోయింది. ఎగువ నుంచి వచ్చిన నీటికి కొన్నిసార్లు అదనంగా మరికొన్ని క్యూసెక్కుల నీటిని పులిచింతలకు విడుదల చేస్తున్నట్లు ఎస్ఈ వెంకటరమణ చెప్పారు. విద్యుదుత్పత్తి గణనీ యంగా పెరిగిందన్నారు. సోమవారం సాయంత్రానికి డ్యాంకున్న 20 క్రస్ట్‌గేట్లకు 18 గేట్లను ఎత్తే అవకాశం ఉందని సూచన ప్రాయంగా చెప్పారు. రిజర్వాయర్లో వాటర్ డెడ్ స్టోరేజీలో 6టీఎంసీ



## విద్యార్థులకు కూటమి ప్రభుత్వంలో మంచిరోజులు

**జనసేన రాష్ట్ర నాయకుడు పెంటేల బాలాజీ**

**చిలకలూరిపేట, ఆగస్టు3, ప్రభాతవార్త:** ఎన్ని కష్టాలు పడైనా చదువుకుందామనుకున్న పేద, బలహీనవర్గాల పిల్లలకు వైసిపి ప్రభుత్వంలో విద్యను దూరం చేశారని, వసతిగృహాలలో అర్ధాకలితో చదువుకుంటున్న వారి కష్టాలను పట్టించుకోలేదని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్రా కో కన్వీనర్ పెంటేల బాలాజీ అన్నారు. శనివారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ బిసి,ఎస్‌సి,ఎస్‌టి విద్యార్థులకు కూటమి ప్రభుత్వం అధికారం లోకి రావడంతో మంచిరోజులు వచ్చాయని వెల్లడించారు. గతంలో విద్యార్థులు పడ్డ బాధలు ఇక ఉండవని ఆశాభావం వ్యక్తం చేశారు. వెనుకబడిన వర్గాలకు సామాజిక న్యాయం చేశామంటూ గత పాలకులు తమ ప్రసంగాలతో ఊదరగొడుతున్నారని, కానీ అదే సామాజిక వర్గాలకు చెందిన నిరుపేద విద్యార్థుల అవస్థలు మాత్రం వారికి పట్టలేదని విమర్శిం చారు. గతంలో నెలకొన్న సమస్యలపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించిందని బాలాజీ తెలిపారు. వసతికేంద్రాలు, ఆశ్రమ, గిరిజన పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల సంక్షేమానికి ఇప్పటికే నిధులు కేటాయించిందన్న విషయాన్ని బాలాజీ గుర్తుచేశారు. ఇందులో కొన్ని నిధులను పాతబకాయిలు చెల్లింపుకు సైతం వినియోగి ంచేందుకు అవకాశం ఇచ్చిందని అన్నారు. కాస్మోటిక్ చార్జీలు, డైట్ బిల్లులకు రూ 14వేల కోట్లు అందించేందుకు కూటమి ప్రభుత్వం ముందుకు వచ్చిందని అన్నారు. సంక్షేమ వసతిగృహాలలో మౌళిక సదుపాయాల కల్ప, వారికి పౌష్టికాహారం అందించి, నాణ్యమైన విద్యను అందించే దిశగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని బాలాజీ స్పష్టం చేశారు.



## రూరల్ సిఐని సత్కరించిన గణపవరం గ్రామ పెద్దలు

**చిలకలూరిపేట, ఆగస్టు3, ప్రభాతవార్త:** చిలకలూరిపేట రూరల్ సిఐగా భాధ్యతలు చేపట్టిన బి సుబ్బనాయుడును పట్టణంలోని రూరల్ సిఐ కార్యాలయంలో శనివారం గణపవరం గ్రామానికి చెందిన పెద్దలు కలసి సత్కరించి అభినందనలు తెలియచేశారు. గతంలో నాదెండ్ల ఎస్ఐగా పనిచేసినప్పుడు ఆయన చేసిన సేవలను, మండలంలో శాంతిభద్రతలు నెల కొల్పిన విధానాలను వారు గుర్తుచేశారు. సుబ్బనాయుడు పోలీస్‌శాఖలో మరెన్నో ఉన్నతపదవులు చేపట్టాలని వారు ఆకాంక్షించారు. కలసిన వారిలో గ్రామ పెద్దలు కెల్లంపల్లి అచ్చియ్య, మాలెంపాటి శ్రీనివాసరావు, గాలి బుచ్చయ్య, కాట్రు కృష్ణ, మున్నంగి శ్రీనివాసరావు, గాలి శ్రీనివాసరావు, కంచర్ల శ్రీనివాసరావు, మహ్మద్ అస్లాం, పావులూరి వెంకటేశ్వర్లు ఉన్నారు.



### నేడు గణపవరం గ్రామంలో విద్యుత్ సరఫరా నిలిపివేయు ప్రాంతాలు

**నాదెండ్ల, ఆగస్టు3, ప్రభాతవార్త:** మండలంలోని గణపవరం గ్రామంలో విద్యుత్‌లైన్ల మరమ్మత్తుల కారణంగా ఆదివారం ఉదయం 8.30 గంటలనుంచి సాయంత్రం 5.30 గంటలవరకు గ్రామంలోని మరబావి సెంటర్, ఎస్‌సి కాలనీ, వెటర్నరీ హస్పటల్ పరిసర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని విద్యుత్‌శాఖ డిఈఈ ఆర్ అశోక్‌కుమార్ శనివారం తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించవలసినదిగా ఆయన కోరారు.

### అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు : సిఐ

యడ్లపాడు, అగష్టు 3, ప్రభాతవార్త : మండల పరిధిలో ఎక్కడైనా అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు ఉంటాయని, అటువంటివి ఏమైనా ప్రజల దృష్టికి వస్తే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ సమాచారం ఇవ్వాలని రూరల్ సిఐ సుబ్బనాయుడు పేర్కొన్నారు. శనివారం చిలకలూరిపేట రూరల్ సిఐగా బాధ్యతలు చేపట్టిన అయన స్టేషన్ సందర్శించి సిబ్బందితో సమావేశమైనారు. కార్యాలయ రికార్డులు ఇప్పటి వరకు నమోదు అయిన కేసులు వాటి పూర్వాపరాలు తదితర అంశాలపై చర్చించారు. గ్రామాలలో ఎక్కడా అవాంచనీయ సంఘటనలకు పాల్పడకుండా ఎవరికి వారు వారి కుటుంబ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మెలగాలని, ఒకరికి ఒకరు స్నేహభావనతో ఉండి గ్రామాల అభివృద్ధిపై దృష్టిసారించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎస్సై బాలకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

### విద్యుత్ షాక్‌తో మహిళ మృతి

**నూజెండ్ల, ఆగస్టు3, ప్రభాతవార్త:** మండలంలోని పమిడిపాడు గ్రామంలో విద్యుత్‌షాక్‌కు గురై గ్రామానికి చెందిన గంగవ రపు పెదపేరమ్మ (65) మృతి చెందింది. పొలంలో తెగిపడి ఉన్న విద్యుత్ తీగను తాకడంతో ఈ ప్రమాదం జరిగి అక్కడికక్కడే మృతి చెందింది. ఆమెను రక్షించబోయిన యెండ్లూరి వీరయ్యకు విద్యుత్ షాక్ తగిలి గాయాలపాలయ్యారు.

# ఇండియాలో తన మార్క్‌ని చాటుకున్న 'డెడ్ పూల్ అండ్ వోల్వరిన్' వసూళ్లు



మర్వెల్ సినిమాలంటే ఇండియాలో క్రేజ్ మామూలుగా ఉండదు. కాని ఎండ్ గేమ్ వరకు అన్ని అవెంజేర్స్ క్యార్టర్స్‌కి కనెక్ట్ అయిన మర్వెల్ ఫాన్స్. ఎండ్‌గేమ్ తరువాత కొంచెం మక్కువ తగ్గించారు. కానీ అవెంజేర్స్ తరహాలో మళ్లీ ఆరేంజ్ సక్సెస్ ఇప్పుడు 'డేడ్ పూల్ అండ్ వోల్వరిన్' తోనే సాధ్యం అయ్యింది. రిలీజ్ అయిన మూడు రోజులలోనే ప్రపంచ వ్యాప్తంగా 3670 కోలేక్ట్ చేసి మళ్లీ మర్వెల్ పాత లెగసీని వెనక్కి తీసుకుని వచ్చింది. ఇండియాలో కూడా మొదటి వారంలోనే 100 కోట్ల క్లబ్‌ని సునాయాసంగా క్రాస్ చేసి 113.23 కోట్లు కలెక్షన్స్ సాధించింది. ఇప్పటికీ అంతే సక్సెస్ ఫుల్‌గా ప్రపంచవ్యాప్తంగా థియేటర్ రన్ ఉంది. రెండు పేవరెట్ క్యారెక్టర్స్‌ని ఒకే స్క్రీన్ మీద ఒకే కథలో భాగంగా చూస్తున్న వోల్వరిన్ ఐనా డెడ్ ఫూల్ అభిమానులకు ఇదొక కన్నుల పండుగగా వుంది. అందులోనే తెలుగు డబ్బింగ్‌కి డెడ్ ఫూల్ క్యారెక్టర్‌కి సరిగా సరిపోయింది తెలుగులో డెడ్ పూల్ డైలాగ్స్‌కి ప్రేక్షకులు బాగా ఎంజాయ్ చేస్తున్నారు. ఇండియాలో ఈ సినిమా ఇంగ్లీష్, హిందీ, తమిళ్ తెలుగు భాషలలో రిలీజ్ అయ్యింది.

# ఎంజాయ్ చేయాల్సిన సినిమా 'బడ్డీ'

అల్లుశిరీష్ హీరోగా నటించిన లేటెస్ట్ మూవీ 'బడ్డీ'. గాయత్రి భరద్వాజ్, ప్రిషా రాజేశ్ సింగ్ హీరోయిన్లుగా నటించారు. ఈచిత్రాన్ని స్టూడియో గ్రీన్ ఫిలింస్ బ్యానర్‌పై కే ఈ జ్ఞానవేల్ రాజా, అధన జ్ఞానవేల్ రాజా నిర్మించగా.. శామ్ ఆంటోన్ దర్శకత్వం వహించారు. నేహా జ్ఞానవేల్ రాజా కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరించారు. అడ్వెంచరస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన 'బడ్డీ' రీసెంట్‌గా థియేటర్స్‌లోకి వచ్చి ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటోంది. ఈ నేపథ్యంలో తాజా ఇంటర్వ్యూలో 'బడ్డీ'కి వర్క్ చేసిన ఎక్స్‌పీరియన్స్ షేర్‌చేసుకున్నారు శామ్ ఆంటోన్.

'బడ్డీ' మూవీకి అన్నిచోట్ల నుంచీ పాజిటివ్ రెస్పాన్స్ వస్తోంది. సినిమా బాగుందని, తమకు నచ్చిందని పిల్లలు, పెద్దలు చెబుతుండటం సంతోషంగా ఉంది. మార్నింగ్ షోస్ నుంచే సినిమా హిట్ అనే మౌత్‌టాక్ మొదలైంది. 'బడ్డీ' మిమ్మల్ని ఎంటర్ టైన్ చేయడం మా టీమ్ అందరికీ హ్యాపీగా ఉంది.'బడ్డీ' లోని కామెడీ, ఎమోషన్, యాక్షన్‌తో పాటు టెడ్డీ బేర్ క్యారెక్టర్ ప్రేక్షుకుల్ని బాగా ఎంటర్‌టైన్ చేస్తోంది. - మా ప్రొడ్యూసర్ జ్ఞానవేల్‌తో రెండేళ్ల క్రితమే 'బడ్డీ' గురించి డిస్కషన్ జరిగింది తమిల్ మూవీ టెడ్డీని రీమేక్ చేయాలనే ప్రస్తావన వచ్చింది. అయితే టెడ్డీలోని ఒక లైన్ మాత్రమే తీసుకుని కంప్లీట్‌గా కొత్తకథతో 'బడ్డీ' రూపొందించాలని అనుకున్నాం. అలా ఈ సినిమా మొదలైంది. ఈ మూవీకి ఒక యంగ్ హీరో అయితే బాగుంటుందని అల్లు శిరీష్‌ను అప్రోచ్ అయ్యాం. ఆయన నాకు చాలాకాలంగా పరిచయం. నా మూవీస్ చూసి ఫోన్ చేసి మాట్లాడుతుంటారు. మేము సినిమా చేయాలని గతంలోనే అనుకున్నాం.'బడ్డీ' కథ చెప్పగానే శిరీష్‌కు నచ్చి ప్రాజెక్ట్ బిగిన్ చేశాం.

ప్రేక్షకులు థియేట్రికల్ ఎక్స్‌పిరియన్స్ ఇచ్చే మూవీస్‌కు మాత్రమే థియేటర్స్‌కు వెళ్తున్నారు.'బడ్డీ' థియేటర్ కోసమే చేసిన సినిమా. ఇందులో టెడ్డీకి ఎక్స్‌ప్రెషన్స్ తీసుకురావడం మెయిన్ టాస్క్‌గా భావించాం. సీజీ వర్క్ బాగా చేయించి ఆ ఫీల్ తీసుకొచ్చాం. యాక్షన్, అడ్వెంచర్ కథలో ఉన్నాం. ఇది మెయిన్‌గా లవ్ స్టోరీ. ఏటీసీలో వర్క్ చేసే అమ్మాయి, పైలట్‌కు మధ్య జరిగే ప్రేమ కథ. 'బడ్డీ' కోసం రాజమౌళి ఈగ రిఫరెన్స్ తీసుకున్నా. ఆ సినిమాలో వర్కవుట్ అయిన ఎమోషన్ మనకూ వర్కవుట్ అవుతుందని చెప్పా. అది విలన్ క్యారెక్టర్ అయినా, లవ్ అయినా, టెడ్డీబేర్ క్యారెక్టర్ అయినా ఎమోషన్ వర్కవుట్ అవుతుందని నమ్మకం ఉండేది. ఖైదీ, విక్రమ్, కల్కిలా ఎపిసోడ్స్‌లా 'బడ్డీ' సినిమాను చేసుకుంటూ వెళ్లాం. క్లైమాక్స్‌లో ఫ్లైట్‌లో జరిగే యాక్షన్ సీక్వెన్స్ సినిమాకు హైలెట్‌గా వుంటుంది. హిప్ హాప్ తమిళ చేసిన మ్యూజిక్‌కు మంచి రెస్పాన్స్ వస్తోంది. హిప్ హాప్ ఆది హీరోగా నెక్స్ మూవీ చేయబోతున్నా.

నాకు తెలుగు మూవీస్ ఇష్టం. రెగ్యులర్ తెలుగు మూవీస్ చూస్తుంటాం. స్ట్రైట్ తెలుగు సినిమా తెలుగు సినిమా చేయాలనే ప్లాన్స్ ఉన్నాయి. దర్శకుడిగా ఒక జానర్‌కు రెస్ట్రిక్ట్ కాలేను. కామెడీ,యాక్షన్, లవ్ స్టోరీ ఇలా ఏ జానర్ అయినా చేసేందుకు సిద్ధంగా ఉన్నా.



డైరెక్టర్ శామ్ ఆంటోన్

# బ్లాక్ బస్టర్ హిట్ 'సర్దార్2'


హీరో కార్తి 'సర్దార్' సినిమా తమిళం, తెలుగు భాషల్లో బ్లాక్ బస్టర్ హిట్ అయ్యింది. ఇటీవలే సర్దార్ 2 రెగ్యులర్ షూటింగ్ చెన్నైలో భారీ సెట్స్‌లో ప్రారంభమైయింది. ప్రీక్వెల్‌కి దర్శకత్వం వహించిన పిఎస్ పిఎస్ మిత్రన్ సర్దార్2కి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రిన్స్ పిక్చర్ నిర్మించనుంది. తాజాగా మేకర్స్ ఓ క్రేజీ అప్డేట్ ఇచ్చారు. ఈ చిత్రంలో బ్యూటీఫుల్ అండ్ ట్యాలెంటెడ్ మాళవిక మోహన్ హీరోయిన్‌గా నటిస్తున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు. ఈ చిత్రంలో ఎస్‌జె సూర్య ఓ పవర్‌ఫుల్ పాత్రలో నటిస్తున్నారు. సర్దార్ 2 భారీ బడ్జెట్‌తో హ్యాజ్ స్కేల్‌లో తెరకెక్కుతోంది. ఈ సినిమా టాప్‌టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. సర్ధార్2 చిత్రానికి యువన్ శంకర్ రాజా సంగీతం అందించనున్నారు. జార్జ్ విలియమ్స్ ఫొటోగ్రఫీ డైరెక్టర్, దిలీప్ సుబ్బరాయన్ స్టంట్ డైరెక్టర్. రాజీవ్ నంబియార్ ప్రొడక్షన్ డిజైనర్. విజయ్ వేలుకుట్టి ఎడిటర్. ఎపిపాల్ పాండి ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్. ఎ వెంకటేష్ సహ నిర్మాతగా, ఎస్. లక్ష్మణ్‌కుమార్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. తారాగణం: కార్తి, ఎస్‌జె సూర్య, మాళవిక మోహన్. సాంకేతిక సిబ్బంది: దర్శకత్వం: పిఎస్‌మిత్రన్, నిర్మాత: ఎస్ లక్ష్మణ్‌కుమార్, బ్యానర్: ప్రిన్స్ పిక్చర్స్, సహనిర్మాత: ఎ వెంకటేష్, సంగీతం: యువన్‌శంకర్‌రాజా, డీవోపీ: జార్జ్‌సి విలియమ్స్, ఎడిటర్: విజయ్‌వేలుకుట్టి, ప్రొడక్షన్ డిజైనర్: రాజీవ్ నంబియార్, స్టంట్స్: దిలీప్‌కుమార్, ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్: ఎపీ పాల్ పాండి, పీఆర్వో: వంశీ-శేఖర్ తదితరులు.



# పాన్ ఇండియా ఫిల్మ్ 'ది ఇండియా హౌస్'

ది కాశ్మీర్ ఫైల్స్, కార్తికేయ 2, టైగర్ నాగేశ్వర రావు వంటి ప్రశంసలు పొందిన చిత్రాలతో సహా, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ నిర్మించిన ప్రముఖ ప్రాజెక్ట్‌లలో టైమ్‌లెస్ టైటాన్ అనుపమ్ ఖేర్ కొలాబరేట్ అయ్యారు. ఈ సక్సెస్‌ఫుల్ కొలాబరేషన్‌ని కొనసాగిస్తూ, అనుపమ్ ఖేర్, అభిషేక్ అగర్వాల్ లేటెస్ట్ ప్రొడక్షన్ 'ది ఇండియా హౌస్'లో ముఖ్యమైన పాత్రను పోషించబోతున్నారు. నిఖిల్ సిద్దార్థ్ హీరోగా, రామ్‌వంశీ కృష్ణ దర్శకత్వం వహిస్తున్న ఈ క్రేజీ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌కి గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్, విక్రమ్‌రెడ్డి వి మెగా పిక్చర్స్ ప్రొడక్షన్ పార్ట్నర్స్. ది ఇండియా హౌస్ ప్రొడక్షన్ ఇటీవలే హంపి హిస్టారికల్ బ్యాక్‌డ్రాప్లో అఫీషియల్‌గా ప్రారంభమైంది. షూటింగ్ జరుపుకుంటున్న ఈ మూవీ ప్రఖ్యాత నటుడు అనుపమ్‌ఖేర్ స్టార్ కాస్ట్ చేరారు. అనుపమ్ ఖేర్ సెట్‌లో ఎంటరవ్వడం టీంకు న్యూ డైనమిక్ ఎనర్జీని తీసుకువచ్చింది. ఆయన ప్రాజెక్ట్స్‌లోకి రావడం క్రియేటివ్ స్పిరిట్, ప్రొడక్షన్ మూమెంటమ్‌కి దోహదపడుతోంది. మేకర్స్ విడుదల చేసిన వీడియో అభిషేక్ అగర్వాల్, అనుపమ్ ఖేర్ మధ్య పరస్పరం అభిమానాన్ని చూపిస్తుంది. ఇందులో ఆయన చాలా క్రూషియ్ రోల్‌లో నటిస్తున్నారు. వీడియోలో అనుపమ్ ఖేర్‌లుక్ పూర్తిగా రివీల్ చేయనప్పటికీ, సూటు, పంచెలో కళ్లద్దాలు పెట్టుకుని కనిపించడం క్యూరియాటిని పెంచింది.1905 బ్యాక్‌డ్రాప్‌లో లవ్, రెవెల్యూషన్ థీంని ఎక్స్ ఫ్లోర్ చేసే ఈ పీరియడ్ మూవీ సాయి మంజ్రేకర్ హీరోయిన్. ఈ సినిమాకి టాప్ టెక్నీషియన్స్ పని చేస్తున్నారు. కెమరూన్ బ్రైసన్ డీవోపీ కాగా, విశాల్ అబానీ ప్రొడక్షన్ డిజైనర్. నటీనటులు: నిఖిల్ సిద్ధార్థ్, సాయిమంజ్రేకర్, అనుపమ్ ఖేర్. సాంకేతిక సిబ్బంది: ప్రెజెంటర్: రామ్‌చరణ్, నిర్మాతలు: అభిషేక్‌అగర్వాల్ ఆర్ట్స్, విక్రమ్‌రెడ్డి, రచన, దర్శకత్వం: రామ్‌వంశీ, బ్యానర్: అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్, వి మెగాపిక్చర్స్ సహ నిర్మాత: మయాంక్ సింఘానియా, డీవోపీ: కామెరాన్ బ్రైసన్, ప్రొడక్షన్ డిజైనర్ : విశాల్‌అబానీ, కాస్ట్యూమ్ డిజైనర్: రజిని, పీఆర్వో: వంశీ శేఖర్, మార్కెటింగ్: ఫస్ట్ షో.






రుహాని శర్మ నయా లుక్

# 'డార్లింగ్' లో నభా నటేష్ నటన హైలెట్

గ్లామర్‌తో పాటు పర్‌ఫార్మెన్స్‌తో మెప్పించగల హీరోయిన్ నభా నటేష్. ఆమె తన మొదటి సినిమా నుంచే అన్ని వర్గాల ఆడియెన్స్‌ను ఆకట్టుకుంటోంది. ఇండస్ట్రీలోనూ నభా అట్రాక్టివ్ లుక్స్‌తో పాటు మంచి పర్‌ఫార్మర్ అనే పేరు తెచ్చుకుంది. లేటెస్ట్ మూవీ 'డార్లింగ్' లోనూ నభా నటేష్ నటన హైలెట్ అయ్యింది. ఈ సినిమాలో ఆమె స్ప్లిట్ పర్సనాలిటీ ఉన్న ఆనంది క్యారెక్టర్‌లో తన పర్ ఫార్మెన్స్‌తో అందరినీ ఆకట్టు కుంది. 'డార్లింగ్' సినిమాలో నభా నటేష్ చెప్పిన డైలాగ్స్ సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఎంతోమంది ఇన్ఫ్లుయెన్సర్ నభా డైలాగ్‌తో రీల్స్ చేస్తున్నారు. నభా నటేష్ తన మొదటి సినిమా నన్ను దోచుకుందువటే నుంచే మంచి నటిగా పేరు తెచ్చుకుంది. అందంతో పటు ఆట్టుకునే పర్ ఫార్మెన్స్ చేయగల నాయిక గుర్తింపు దక్కించుకుంది. కెరీర్‌లో చిన్నగ్యాప్ తర్వాత టాలీవుడ్‌లో మళ్లీ వరుస క్రేజీ ప్రాజెక్ట్స్‌తో సందడి చేస్తోంది నభా నటేష్. ఆమె ఖాతాలో నిఖిల్ సరసన నటిస్తున్న భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్ 'స్వయంభు' ఉంది.



# వయనాడ్ బాధితుల సహాయార్థం రూ.10 లక్షల విరాళం



రష్మిక మందన్న

బ్లాక్ బస్టర్ మూవీస్‌తో పాన్ ఇండియా క్వీన్‌గా పేరు తెచ్చుకుంది. రశ్మిక మందన్న. సోషన్ ఇష్యూస్‌పై స్పందించే రశ్మిక పలు సందర్భాల్లో తన వంతు సాయం అందించేందుకు ముందుకొచ్చింది. ఆమె మరోసారి తన మంచి మనసు చాటుకుంది. కేరళ వయనాడ్‌లో ఇటీవల కొండచరియలు విరిగిపడి సృష్టించిన విషాదం పట్ల రశ్మికమందన్న తన దిగ్భ్రాంతిని వ్యక్తం చేసింది. బాధితులను ఆదుకునే కేరళ సీఎం రిలీఫ్ ఫండ్ కోసం 10 లక్షల రూపాయల విరాళం ప్రకటించింది. ఈ కష్ట సమయంలో ప్రజలంతా ధైర్యంగా ఉండాలని ఆమె పేర్కొంది. రశ్మిక మందన్న ప్రస్తుతం 'పుష్ప2' ది రూల్ సినిమాతో పాటు బాలీవుడ్ మూవీ 'సికిందర్'లో నటిస్తోంది. ఆమె ఖాతాలో 'ది గర్ల్ ఫ్రెండ్' అనే ఇంట్రెస్టింగ్ మూవీ కూడా వుంది.

# ఆగస్ట్ 4న 'డబుల్ ఇస్మార్ట్' ట్రైలర్

మెంటల్ మాస్ మ్యాడ్‌నెస్‌ను చూడటానికి సిద్ధంగా ఉండండి, ఉస్తాద్ రామ్ పోతినేని, డైనమిక్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ మోస్ట్ ఎవెయిటింగ్ హై -బడ్జెట్ పాన్ ఇండియా మూవీ డబుల్ ఇస్మార్ట్ థియేట్రికల్ ట్రైలర్ ఆగస్ట్ 4న విడుదల కానుంది. ట్రైలర్ లాంచ్ ఈవెంట్ వైజాగ్‌లోని గురజాడ కళాక్షేత్రంలో జరగనుంది. టీజర్, పాటలకు అద్భుతమైన రెస్పాన్స్ రావడంతో ట్రైలర్‌పై ఎక్సయిట్మెంట్ నెక్ట్స్ లెవల్‌లో చేరుకుంది. ట్రైలర్ ప్రేక్షకులను ఆకట్టుకునేలా, మూవీకి మరింత బజ్‌ని క్రియేట్ చేస్తోందని ప్రామిస్ చేయనుంది. డబుల్ ఇస్మార్ట్‌ను పూరి కనెక్ట్స్ బ్యానర్‌పై పూరి జగన్నాథ్, ఛార్మికౌర్ నిర్మించారు. ఈ చిత్రంలో సంజయ్ దత్, కావ్యా థాపర్ ఇతర ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి సంగీతం మణిశర్మ అందంచగా, డీవోపీగా సామ్ కె నాయుడు, జియాని జియానెలీ పనిచేస్తున్నారు. డబుల్ ఇస్మార్ట్ ఆసుస్టు 15న స్వాతంత్ర దినోత్సవం రోజున తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. నటీనటులు: రామ్‌పోతినేని, సంజయ్‌దత్, కావ్యథాపర్, అలీ గెటప్ శ్రీను తదితరులు. సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: పూరి జగన్నాథ్, నిర్మాతలు: పూరి జగన్నాథ్, ఛర్మికౌర్, బ్యానర్ : పూరి కనెక్ట్స్, వరల్డ్ వైడ్ రిలీజ్ : ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ (నిరంజన్‌రెడ్డి, చైతన్యరెడ్డి), సీఈఓ: విషు రెడ్డి, సంగీతం: మణిశర్మ, సినిమాటోగ్రఫీ: సామ్‌కెనాయుడు, జియాని జియోన్నెలి, స్టంట్ డైరెక్టర్: కేచ, రియల్ సతీష్, పీఆర్వో: వంశీ-శేఖర్, మార్కెటింగ్: హాష్‌ట్యాగ్ మీడియా తదితరులు.



# 'దేవర' నుంచి మెలోడీ సాంగ్

మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్, కొరటాల శివ దర్శకత్వంలో దేవర చిత్రం రాబోతోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే సినిమా మీద భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమాలో జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తుండగా, సైఫ్ అలీఖన్ కీలక పాత్ర పోషిస్తున్నారు. దేవర గ్లింప్స్, ఫియర్ సాంగ్ అందరినీ ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. తాజాగా ఈ చిత్రం నుంచి రెండో పాటకు సంబంధించిన అప్టేట్ వచ్చింది. మ్యూజికల్ ప్రమోషన్‌లను కొనసాగిస్తూ ఈ చిత్రం నుంచి రెండో పాటను ఆగస్టు 5న విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఇక మేరకు ఇచ్చిన అప్టేట్ కోసం డిజైన్ చేసిన పోస్టర్ అందరినీ ఆకట్టుకునేలా ఉంది. దేవర పూర్తి రొమాంటిక్ మోడ్‌లో మారినట్టుగా కనిపిస్తోంది. జాన్వీకపూర్ అందాలూ స్పెషల్ అట్రాక్షన్ అయ్యేలా కనిపిస్తోంది. ఈ మెలోడీకి 'పఠాన్' 'వార్','ఫైటర్' వంటి చిత్రాలలో వైలర్ స్టెప్పులకు పేరు గాంచిన బాలీవుడ్ ప్రముఖ కొరియోగాఫర్ బోస్కో మార్టిన్ కొరియోగ్రఫీ చేశారు. ఈ మ్యూజికల్ మెలోడీకోసం అభిమానులెంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. బాస్కోమార్టిన్ కొరియోగ్రఫీ, ఎన్టీఆర్ అసాధారణమైన స్టెప్పులతో ఈ పాట అందరినీ ఆకట్టుకోనుంది. ఎన్టీఆర్ ఆర్ట్స్ పతాకంపై కళ్యాణ్ రామ్ సమర్పిస్తున్న ఈ చిత్రానికి సుధాకర్ మిక్కిలినేని, కొసరాజు హరికృష్ణ నిర్మాతలు. ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్ బ్యానర్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. ఈ చిత్రంలో ప్రకాష్‌రాజ్, శ్రీకాంత్, షైన్ టామ్ చాకో తదితరులు కీలక పాత్ర పోషిస్తున్నారు.



4-8pg5fAP.qxd:4-8pg5fAP.qxd 01/01/01 8:12 AM Page 1



# ప్రాణాలకు తెగించి.. ఓ కుటుంబాన్ని రక్షించి..




## బురదలో కూరుకుపోయినవారిని వెలికి తీసిన సహాయక బృందాలు

### వయనాడ్‌లో ఇంకా హృదయ విదారక దృశ్యాలే..

**వయనాడ్, ఆగస్టు 3:** కేరళలోని వయనాడ్‌లో కొండచరిలు విరిగిపడిన ఘటనలో మృతుల సంఖ్య అంతకంతకు పెరుగుతోంది. కొండ చరియలు విరిగిపడడంతో గ్రామాల ఆనవాళ్లు లేకుండా పోయాయి. వందల ఇళ్లు నేలమట్టమ య్యాయి. వందలమంది బురదమట్టిలో కూరుకు పోయారు. విపత్తు నిర్వహణ బృందాలు, సైని కులు నేటికీ సహాయ చర్యలు కొనసాగిస్తున్నారు. కాగా కల్పేట ఫారెస్ట్ ఆఫీసర్ కె.హాషిస్ నేతృ త్వంలోని రెస్క్యూ బృందం తమ ప్రాణాలకు తెగించి ఓ గిరిజన కుటుంబాన్ని రక్షించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అధికారులు తెలిపిన వివరాల మేరకు ఇంకా అక్కడక్కడ కొండ చరియలు విరిగిపడుతున్నా సహాయక బృందం సహాయక చర్యలు కొనసా గిస్తోంది. ఈ సమయంలో అటవీ ప్రాంతంలో ఉన్న లోయకు ఎదురుగా ఉన్న కొండపై ఓ గిరి జన కుటుంబం చిక్కుకుని ఉండడాన్ని బృందం గమనించింది. వారిని ఎలాగైనా కాపాడాలనే ఉద్దే శంతో నాలుగున్నర గంటల పాటు శ్రమించి తాళ్ల సహాయంతో కొండపైకి చేరుకున్నారు. అక్కడ పనియా తెగకు చెందిన ఓ గిరిజన కుటుంబం గుహలో చిక్కుకుని ఉండగా వారిని రక్షించారు. కాగా వారు కొద్ది రోజులుగా ఆహారం తీసుకోక పోవడంతో నలుగురు చిన్నారులు, వారి తల్లిదండ్రులు నీరసించి పోయిఉన్నారని రెస్క్యూ అధికారి తెలిపారు. దీంతో తమవద్ద ఉన్న ఆహారాన్ని వారికి తినిపించామన్నారు. తమతో రావాల్సిందిగా వారినికోరగా ఆ కుటుంబం నిరాకరిం చిందని, సురక్షిత ప్రాంతానికి తరలి స్తామని ఎంతో బతిమాలగా వారి తండ్రి ఒప్పుకున్నారని తెలిపారు. పిల్లలు ఇద్దరినీ తమ శరీరాలకు కట్టుకుని తాళ్ల సహాయంతో గిరిజన కుటంబాన్ని కొండపై నుంచి సురక్షితంగా కిందకు తీసుకువచ్చామని ఆయన వెల్లడించారు. అనంతరం వారిని అత్త మాల యాంటీ పోచింగ్ కార్యాలయానికి తరలిం చినట్లుగా పేర్కొన్నారు. వర్షాలు తీవ్రరూపం దాల్చడంతో అటవీశాఖ వాయనాడ్‌లోని అటవీ ప్రాంతాల్లో ఉన్న గిరిజన తెగలకు చెందిన చాలా మందిని సురక్షితప్రాంతాలకు తరలించింది. సహాయక చర్యలు ఇంకా కొనసాగుతున్నాయని అధికారులు వెల్లడించారు.

రెస్క్యూ బృందం తమ ప్రాణాలకు తెగించి ఓ కుటుంబాన్ని కాపాడిన వీడియో సోషల్ మీడియలో వైరల్‌గా మారడంతో కేరళ సిఎం పినరయి విజయన్ స్పందించారు.వయనాడ్‌లో నెలకొన్నభీభత్సంలో అటవీఅధికారులు, రెస్క్యూ బృందాలు తీవ్రంగా శ్రమి స్తున్నారని రెస్క్యూ బృందం 8 గంటలు శ్రమించి, ప్రాణాలకు తెగించి ఓ మారుమూల గిరిజన కుటుంబంలోని ఆరుగురి ప్రాణాలను కాపాడింది.




## ఊరంతా కొట్టుకుపోయి ఒక్క ఇల్లే మిగిలింది!

**సిమ్లా, ఆగస్టు 3 :** రాత్రి నిద్ర ఉన్నవారు లేచి చూసేసరికి ఇంటి చుట్టంతా నీరుచూసి వణికిపో యారు. తమ ఇల్లుమాత్రమే మిగిలి ఉండటంతో భయంతో గుడి దగ్గరకు పారిపోయారు. హిమా చల్ ప్రదేశ్‌లో కుంభవృష్టి కారణంగా మెరుపు వరదలు పోటేత్తడంతో.. శిమ్లా జిల్లా రాంపూర్ ప్రాంతంలో సమేజ్ ఖాడ్ తీవ్ర విషాదంలో మునిగిపోయింది. గ్రామంలో తమ ఇల్లు తప్ప అంతా ధ్వంసమైందని ఆ దుర్ఘటన నుంచి బయటపడిన అనితా దేవి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఓ జాతీయ మీడియాతో మాట్లాడుతూ తన భయానక అనుభాన్ని పంచుకున్నారు. 'విలయం సంభవించినప్పుడు మేమంతా నిద్రలో ఉన్నాం. ఒక్కసారిగా పెద్ద శబ్దంతో మా ఇల్లు దద్దరిల్లింది. ఏం జరిగిందో చూసేందుకు మేం బయటకు వచ్చాం తర్వాత చూస్తే అంతా నీరే. ఊరంతా కొట్టుకుపోయింది. అది చూసి మేం వణికిపోయాం. భయంతో మేమంతా భగవతి కాళీమాతా ఆలయం వద్దకు పారిపోయి తల దాచుకున్నాం. ఈ వినాశనంలో మా ఇల్లు ఒక్కటే మిగిలింది. నా కళ్లముందే అంతా కొట్టుకుపోయంది. ఇప్పుడు ఇక్కడ ఎలా, ఎవరితో ఉండాలో తెలియదు. అని తీవ్ర ఉద్వేగానికి గురయ్యారు. అదే గ్రామానికి చెందిన బఖ్షిరామ్ ఈ విలయం తీరని నష్టాన్ని మిగి ల్చింది. ఆమె 14 మంది కుటుంబ సభ్యులను కోల్పోయింది. నెనప్పుడు రాం పూర్‌లో ఉండ టంతో ప్రాణాలతో ఉన్నాను. వెంటనే నేను ఇంటికి వచ్చి చూస్తే ఏమీ మిగల్లేద్ను అని చెప్పారు. తనవాళ్లు ఎవరైనా సజీవంగా ఉంటా రేమోనని, ఆమె వెతుకుతున్న తీరుతో అక్కడు న్నవారి కళ్లు చెమర్చుతున్నాయి. గల్లంతైన వారి కోసం ముమ్మర గాలింపు చర్యలు చేపడుతు న్నట్లు అధికారులు వెల్లడించారు. వారి జాడను కనిపెట్టేందుకు డ్రోన్లను సైతం మోహరించినట్లు చెప్పారు. ఇప్పటి వరకు 8 మృతదేహాలను స్వాధీనం చేసుకోగా 50 మందికి పైగా గ్రామస్థుల ఆచూకీ తెలియాల్సి ఉంది.

## ఢిల్లీలో యుపిఎస్సీ అభ్యర్థిని ఆత్మహత్య

### చాలా విసిగిపోయానంటూ నోట్

**న్యూఢిల్లీ, ఆగస్టు 3:** ఢిల్లీలోని ఓల్డ్ రాజేందర్ నగర్‌లో గల ఓ కోచింగ్ సెంటర్‌లోకి వరద నీరు ప్రవేశించి ముగ్గురు విద్యార్థులు మరణించిన విషయం తెలిసిందే. రావూస్ ఐఎఎస్ స్టడీ సర్కిల్‌లో శనివారం రాత్రి జరిగిన ఈ ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. ఈ ఘటన మరవకముందే అదే ప్రాంతంలో సివిల్ సర్వీసెస్ అభ్యర్థిని తాజాగా ఆత్మహత్య చేసు కుంది. మహారాష్ట్రకు చెందిన అంజలి అనే విద్యార్థిని గత కొన్ని రోజులుగా ఢిల్లీలోని ఓల్డ్ రాజేందర్‌నగర్‌లోని ఓ హాస్టల్‌లో ఉంటూ.. సివిల్ సర్వీసెస్ పోటీ పరీక్షలకు సన్నద్ధమవు తోంది. ఈ క్రమంలో తీవ్ర ఒత్తిడిని తట్టుకోలేక ఆత్మహత్య చేసుకుంది. ఈ మేరకు బలవన్మం ణానికి ముందు ఓ నోట్ కూడా రాసి పెట్టింది. 'మమ్మీ, పాపా.. నన్ను క్షమించండి. నిజంగా నేను చాలా విసిగిపోయాను. ఇక్కడ కేవలం సమస్యలు మాత్రమే ఉన్నాయి. డిప్రెషన్ నుంచి బయటపడేందుకు సాధ్యమైనంత వరకూ ప్రయత్నించాను. కానీ, నావల్ల కాలేదు' అని సూసైడ్ నోట్ రాసి పెట్టి బలవ న్మరణానికి పాల్పడింది.

ఈ ఘటనపై అంజలి స్నేహితురాలు శ్వేత మాట్లాడుతూ.. 'అంజలి యుపిఎస్సీ ఎగ్జామ్‌ను మూడుసార్లు ప్రయత్నించారు. కానీ పరీక్షల్లో ఫలితం రాలేదు. దీంతో తీవ్రమైన ఒత్తిడికి లోనైంది. దానికి తోడు కొన్ని నెలలుగా పిజిల్లో అద్దె కూడా పెరుగుతుండటంతో ఆర్థిక పరిస్థి తులు తనని చుట్టుముట్టాయి' అని తెలిపింది. మరోవైపు ఈ ఘటనపై ఢిల్లీ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ విషాద సంఘటనకు దారితీసిన పరిస్థితులపై విచారణ చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

## ఆహారభద్రతకు భారత్ విశేష కృషి

**న్యూఢిల్లీ, ఆగస్టు 3:** ప్రపంచ ఆహారభద్రతకు భారత్ విశేష కృషిచేస్తోందని మన దేశంలో ఆహార నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. శనివారం ఢిల్లీలోని అంతర్జాతీయ వ్యవసాయ ఆర్థికవేత్తల 32వ సదస్సును ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ సమగ్ర వ్యవసాయ విధానంపై దృష్టిపెట్టాలని పిలుపునిచ్చారు. 75 దేశాలప్రతిని ధులు, కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ సంస్కరణల ద్వారా వ్యవసాయ రంగాన్ని బలో పేతంచేస్తున్నట్లు ప్రధాని అన్నారు. ఆర్థిక విధా నానికి వ్యవసాయమే కేంద్రం అని చిరుధా న్యాలు, పాలు, పప్పులు సుగంధ ద్రవ్యాల ఉత్పత్తిలో భారత్ అగ్రస్థానంలో ఉందన్నారు. 2024-25 కేంద్ర బడ్జెట్‌లోసుస్థిర వ్యవసా యంపై పెద్ద ఎత్తున దృష్టిసారించామని ప్రధాని తెలిపారు. గత పదేళ్లలో ప్రభుత్వం కొత్త



వాతావరణాన్ని తట్టుకోగల వెయ్యి 900 రకాల పంటలను అందించిందని చెప్పారు. భారత దేశం వ్యవసాయ రంగంలో డిజిటల్ టెక్నాలజీని ఉపయోగిస్తోందని ప్రధాని కిసాన్ సమ్మాన్ నిధికింద ఒక్క క్లిక్‌తో పదికోట్లమంది రైతుల బ్యాంకు ఖాతాలకు నిధులు బదిలీచేస్తున్నట్లు ప్రధాని పేర్కొన్నారు. ఆహార ధాన్యాలు, పండ్లు, కూరగాయలు, పత్తి, చక్కెర తేయాకు పంటల్లో రెండో అతిపెద్ద ఉత్పత్తిదారుగా నిలిచిందన్నారు. రసాయన రహిత సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నామని వెల్లడించారు. పెట్రోల్ 20శాతం ఇథనాల్‌ను కలిపి వినియోగించాలనే లక్ష్యసాధన దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. భారత్ గత పదేళ్లలో వాతావరణపరిస్థితులు తట్టుకునే 1900 కొత్త వంగడాలను వ్యవసాయ శాస్త్రవేత్తలు రూపొందించారని ఆయన కొని యాడారు.

ఏడో తేదీవరకూ జరిగే ఈ సదస్సులో సుస్థిర వ్యవసాయం, ఆహార వ్యవస్థలదిశగా పరిమాణం అనే థీమ్‌తో ఈ ఏడాది సదస్సు నిర్వహిస్తు న్నారు. భారత్‌లో ఈసదస్సు 65 ఏళ్ల తర్వాత నిర్వహించడం గమనార్హం. వ్యవసాయ రంగానికి సంబంధించి శాస్త్రవేత్తలు ఆవిష్కరించిన వాటిని ప్రదర్శించనున్నారు. విశ్వవిద్యాలయాలు, పరిశో ధనా సంస్థలమధ్య భాగస్వామ్యాన్ని బలపరచ డమే దీనిముఖ్యోద్దేశ్యమని అన్నారు.

## మణిపూర్ తెగల హింసను సత్వరమే పరిష్కరించండి

### కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో మిజోరమ్ సిఎం భేటీ



**ఐజ్వాల్, ఆగస్టు 3:** మణిపూర్‌లో ఎగిసి పడుతున్న తెగల వివాదానికి వెంటనే పరిష్కారం చూపిం చాలని మిజోరమ్ ముఖ్యమంత్రి లాల్దు హోమా కేంద్ర హోం మంత్రి అమిత్‌షాకు విజ్ఞప్తిచేసారు. కుకిజో తెగకు చెందిన గిరిజననాయకులతో జరిగిన చర్చల్లో పాల్గొన్న మీజోరమ్ సిఎం పొరుగు రాష్ట్రంలో నెలకొన్న ఈ వివాదం ఇతర రాష్ట్రా లకు సైతం వ్యాపించే ప్రమాదం ఉందని హెచ్చ రించారు. ఇందుకు సంబంధించి హోంశాఖ అధికారులు, స్వదేశీ తెగలకు సంబంధించిన గిరిజన నాయకుల ఫోరమ్‌తో చర్చలు ఏర్పాటుచేయాలని, మణిపూర్‌లోని అన్ని గిరిజన తెగలకు ప్రాతినిథ్యం వహిస్తున్న సంఘాలను పిలవాలని ఆయన కోరారు. తనను సమావేశానికి రావాలని మణిపూర్ సిఎం బీరేన్‌సింగ్ కోరారని అలాగే ఇంఫాల్‌ను కూడా సందర్శించాలనికోరారని ఆయన చెప్పారు. త్వరలోనే ఆయన కోసం తాను మణిపూర్‌లో పర్యటిస్తానని చెప్పారు. నీతి ఆయోగ్‌సమావేశం సందర్భంగా గతవారంలోనే ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ వివిధ అంశాలకు సంబంధించి చర్చలు జరిపారని, ఈశాన్య ప్రాంతంలోని రాష్ట్రాల సీఎంలు లాల్దుహోమా, నాగాలాండ్ సిఎం నైఫ్యూరియోలతో కూడా చర్చలుజరిపారని మణిపూర్ సిఎంఒ ప్రకటన విడుదలచేసింది. మిజోరమ్‌లో తలదాచుకుంటున్న మణిపూర్ వాసులకోసంకేంద్రహోంశాఖ పదికోట్లుమంజూరు చేయడంపై మణిపూర్‌సిఎం ధన్యవాదాలు తెలి పారు. 35,120 మంది శరణార్థులు మైన్మార్ నుంచి వచ్చినవారు మిజోరమ్‌లో ఆశ్రయం పొందుతున్నారు. మరో రెండువేలమంది బంగ్లా దేశీ గిరిజనులు కూడా మిజోరమ్‌లోనే ఉంటు న్నారు.ప్రస్తుతం అంతర్గతంగాజరిగిన ఘర్షణల్లో నిరాశ్రయులైన 4215 మంది మణిపూర్‌లో షెల్టర్‌లలో ఉన్నారు.

## కమలాహారిస్‌తో డిబేట్‌కు ఓకే..

### డేట్ ఫిక్స్ చేసిన ట్రంప్!



**వాషింగ్టన్, ఆగస్టు 3 :** కమలాహారీస్‌తో ముఖాముఖి చర్చకు తాను సిద్ధమేని మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అంగీకరించారు. వచ్చే నెలలో వీరిద్దరి మధ్య డిబేట్ జరగనుంది. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో అధికార డెమోక్రటిక్ పార్టీ తరఫున కమలా హారిస్ అభ్యర్థిత్వం ఖరారైంది. ఈ నేపథ్యంలో ఆమెతో ముఖాముఖి చర్చ జరిపేందుకు రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి, మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సిద్ధమయ్యారు. ఈ మేరకు ఫాక్స్‌న్యూస్ ఆఫర్‌ను ఆయన అంగీక రించారు. ఈ విషయాన్ని ట్రంప్ తన ట్రూత్ సోషల్ వీడియా ఖాతాలో తాజాగా వెల్లడించారు. వచ్చే నెలలో వీరి మధ్య డిబేట్ జరగనుంది. 'సెప్టెంబర్ 4న ఫాక్స్ నిర్వహించే ఈవెంట్‌లో కమలా హారిస్‌తో డిబేట్ జరిపేందుకు అంగీకరించా. వాస్తవానికి ఇదే తేదీన ఎబిసి ఛానల్‌లో జో బైడెన్‌తో నేను ముఖాముఖి చర్చలో పాల్గొనాల్సింది అధ్యక్ష రేసు నుంచి ఆయన వైదొలగడంతో ఆ డిబేట్ రద్దయ్యింది.

ఫ్యాక్స్‌న్యూస్ డిబేట్ పెన్సిల్వేనియాలో జరుగు తుంది. బైడెన్‌తో జరిగిన చర్చలోని రూల్స్ అన్నీ దీనికి వర్తిస్తాయి. కానీ ఈసారి పూర్తిస్థాయిలో ప్రేక్షకులు కూడా ఉంటార్హు అని ట్రంప్ వెల్ల డించారు. అయితే.. ఈ డిబేట్, దాని కండీ షన్స్‌కు హారీస్ అంగీకరించారా, లేదా అన్నది మాత్రం ఇంకా తెలియరాలేదు. ట్రంప్‌తో చర్చ గురించి ఆమె ప్రతినిధులు ఇంకా స్పందించ లేదు. అయితే, ఆయనతో ముఖాముఖి చర్చకు తాను సిద్ధమేనని గతంలో కమలాహారిస్ ప్రకటించిన సంగతి తెలిసిందే. అప్పటి ఆమె అభ్యర్థిత్వం ఖరారు కాకపోవడంతో ట్రంప్ దానిపై స్పందించలేదు.

తాజాగా హారీస్ పోటీ ఖాయమవడంతో డిబెట్‌కు అంగీకరిస్తున్నట్లు మాజా అధ్యక్షుడు పేర్కొ న్నారు. కమలాహారీస్, ట్రంప్ మధ్య ముఖా ముఖీ చర్చ జరిగితే.. అదే ఈ ఎన్నికల్లో అధ్యక్ష అభ్యర్థుల మధ్య జరగనున్న రెండో డిబేట్ కానుంది. జూన్‌లో బైడెన్, ట్రంప్ మధ్య తొలి డిబేట్ జరిగిన సంగతి తెలిసిందే.ఆ చర్చకు ప్రేక్షకులను అనుమతించలేదు. ఆ డిబేట్ తర్వాతే బైడెన్ అభ్యర్థిత్వంపై సొంత పార్టీ నేతల నుంచి వ్యతిరేకత మరింత తీవ్రమైంది. దీంతో అధ్యక్ష రేసు నుంచి ఆయన వైదొలగి కమలా హారిస్ పేరును ప్రతిపాదించారు.

## పారిస్ ఒలింపిక్స్‌కు వెళ్లేందుకు పంజాబ్ సిఎంకు అనుమతి నిరాకరణ

**చండీగఢ్, ఆగస్టు 3:** పారిస్ ఒలింపిక్స్‌లో సత్తా చాటుతున్న భారత హాకీ జట్టుకు దగ్గరుండి మద్దతు తెలపాలని పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ భావించారు. ఇందుకోసం పారిస్ పర్యటనకు అనుమతి కోరగా కేంద్రం అందుకు నిరాకరించింది. భద్రతా కారణాల రీత్యా పొలిటికల్ క్లియరెన్స్ ఇవ్వలేమని చెప్పినట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. దౌత్య పాస్‌పోర్టు కలిగిన భగవంత్ మాన్ నేటి నుంచి ఆగస్టు 9వ తేదీ వరకు పారిస్ పర్యటన చేపట్టేందుకు షెడ్యూల్ ఖరారు చేసుకున్నారు. ఈ క్రమంలోనే సిఎం కార్యాలయం కేంద్ర విదేశాంగ శాఖను అనుమతులు కోరింది. సీనియర్ రాజకీయ నాయకుల విదేశీ పర్యటనలకు విదేశాంగ శాఖ నుంచి పొలిటికల్ క్లియరెన్స్ తప్పనిసరి. అయితే సిఎం మాన్‌కు జడ్‌ప్లస్ భద్రత ఉండటంతో ఇంత తక్కువ సమయంలో ఆయనకు పారిస్‌లో ఆ స్థాయి భద్రత కల్పించడం సాధ్యం కాదని అధికారులు వెల్లడించినట్లు సమాచారం. ఆయన పర్యటనకు అనుమతి నిరాకరించినట్లు సదరు వర్గాలు



పేర్కొన్నాయి. ఒలింపిక్స్‌లో జోరుమీదున్న భారత హాకీ జట్టు మరోసారి అదరగొట్టింది. 52 ఏళ్ల తర్వాత ఒలింపిక్‌లో ఆస్ట్రేలియాపై విజయం సాధించి క్వార్టర్‌ఫైనల్‌కు దూసుకెళ్లింది. ఈ సందర్భంగా సిఎం భగవంత్ మాన్ ఎక్స్ వేదికగా అభినందనలు తెలియజేశారు. ఆగస్టు 4న మన జట్టు క్వార్టర్స్ మ్యాచ్ జరగనుంది. ఇదిలా ఉండగా క్రీడాకారులకు పంజాబ్ ప్రభుత్వం నుంచి సరైన ప్రోత్సాహం దక్కడం లేదంటూ షూటర్ అర్జుణ్ బబుతా నిన్న సంచలన వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే.




## సరిహద్దుడ్రగ్స్ సిండికేట్‌పై ఫోకస్

### ఐదుగురు పోలీసులు, ఒక టీచర్ డిస్మిస్

**శ్రీనగర్,ఆగస్టు 3:** డ్రగ్స్, ఉగ్రవాద కార్యకలాపాల్లో ప్రమేయం ఉందన్న అభియోగాలపై జమ్ము కాశ్మీర్‌లో ఐదుగురు పోలీసులు, ఒక ఉపాధ్యా యుడిని విధులనుంచి డిస్మిస్‌చేసారు. ఉగ్రవా దులకు నిధుల సాయం చేస్తున్నట్లు వస్తున్న నిఘా సంస్థల సమాచారంపై జమ్ముకాశ్మీర్ యంత్రాంగం ఫోకస్‌పెంచింది. వేర్పాటు వాదుల వాతావరణాన్ని ఈప్రాంతంనుంచి తరిమేసే లక్ష్యంతోనే విస్తృత స్థాయిలో తనిఖీలుచేస్తోంది. డిస్మిస్ అయిన పోలీసుల్లో అధికశాతం సరిహద్దుప్రాంతాలకు చెందినవారేనని వీరంతా కూడా డ్రగ్స్ స్మగ్లింగ్ కార్యకలాపాల్లో సహకరిం చారన్న అభియోగాలున్నాయి. అలాగే అంతర్జాతీయ సరిహద్దుప్రాంతంలోని నార్కో టిక్స్ సిండికేట్లతో సంబంధాలున్నాయని చెపుతున్నారు. ఫరూక్ అహ్మద్‌షేక్, ఖలీద్ హుస్సేన్‌షా, రెహమత్‌షా, ఇర్ఫాన్ అహ్మద్ చాకో, సైఫుల్దీన్‌లు కాగా స్కూలు టీచర్ నజీమ్ ఉద్దీన్ ను కూడా ఈకేసుల్లోప్రమేయం ఉందని తేల్చారు. దీనితో అధికారులు వెంటనే వీరిని విధులనుంచి శాశ్వతంగా డిస్మిస్‌చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీచేసారు.ఇటీవలి కాలంలో అనేక మంది పోలీసులు, ఆర్మీ, పారామిలిటరీ సిబ్బందిని ఈ డ్రగ్స్ స్మగ్లింగ్‌కు సంబంధించి జమ్ముకాశ్మీర్‌లో అరెస్టులుచేసారు. అంతర్జాతీయ సరిహద్దుల్లో ఉన్న డ్రగ్స్ సిండికేట్ ఇపుడు భద్రతా సిబ్బందిని సవాల్‌చేస్తోంది. వీరి సాయంతోనే ఉగ్రవాదం, ఉగ్రవాదులకు నిధుల సాయం వంటివి జరుగుతున్నట్లు నిఘా సంస్థలు నివేదికలిచ్చాయి. ఎన్ఐఎ ఒక బిఎస్ఎఫ్ అధికారిని అరెస్టు చేసింది. కుప్వారా జిల్లాలోని హంద్వారా ప్రాంతంలో పనిచేస్తున్న ఈ అధికారి సరిహద్దుడ్రగ్ సిండికేట్‌ను నిర్వహించారన్నది అభియోగం.

## జమ్ముకాశ్మీర్ ఎన్నికల నిర్వహణకు సిఇసి కసరత్తు





**శ్రీనగర్, ఆగస్టు 3:** జమ్ముకాశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించేందుకు జరుగుతున్న ఏర్పాట్లను సమీక్షించేందుకుగాను వచ్చేవారం కేంద్ర ఎన్నికల సంఘం అక్కడ పర్యటిస్తోంది. సుప్రీంకోర్టు నిర్దేశించిన సెప్టెంబరు 30వ తేదీ గడువులోపు ఎన్నికలు నిర్వహించే లక్ష్యంతో కేంద్ర ఎన్నికల సంఘం కసరత్తులు ముమ్మరం చేసింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ జమ్ముకాశ్మీర్‌లోనిఅధికార యంత్రాం గంతో సమావేశం నిర్వహిస్తారు. అలాగే అన్నీ రాజకీయ పార్టీల ప్రతినిధులతో శ్రీనగర్, జమ్ము కేంద్రాలుగా సమావేశం అవుతారు. ఈనెల 8నుంచి పదవ తేదీవరకూ అక్కడే ఉండి మొత్తం ఏర్పాట్లను సమీక్షిస్తారని ఎన్నికల సంఘం ప్రకటించింది. అసెంబ్లీ ఎన్నికలను బహుశా ఆగస్టు 15 తర్వాత ప్రకటించవచ్చని, సెప్టెంబరు 30వ తేదీ గడువు లోపు నిర్వహించాల్సి ఉన్నందున స్వాతంత్ర్య దినోత్సవం తర్వాత తేదీలుకూడా ప్రకటించవచ్చని రాజకీయ పార్టీలు ఆదిశగా సమాయత్తం అవుతున్నాయి.

370వ అధికరణంపై తీర్పు చెపుతూ సుప్రీం కోర్టు ఐదుగురుసభ్యుల ధర్మాసనం ఖచ్చితంగా ఎన్నికలు నిర్వహించాలని, సెప్టెంబరు 30వ తేదీలోపు ఎన్నికల ప్రక్రియను పూర్తిచేయాలని ఆదేశించింది. అలాగే సాధ్యమైనంత సత్వరమే జమ్ముకాశ్మీర్‌కు రాష్ట్రహోదా కల్పించాలని కేంద్రాన్ని ఆదేశించింది. మూడేళ్లకుపైబడి పని చేస్తున్న ఉద్యోగులు, అధికారులు అందరినీ బద లీలుచేయాలని సిఇసినుంచి ఆదేశాలు అందాయి. అదేవిధమైన మార్గదర్శకాలు హర్యానా, మహారాష్ట్ర, జార్ఖండ్‌రాష్ట్రాల ప్రధాన కార్య దర్శులకు కూడా జారీచేసింది. గడచిన ఆరేళ్లుగా జమ్ముకాశ్మీర్‌లో ఎన్నికలు లేని ప్రభుత్వం నడుస్తోంది. 2014 డిసెంబరులో మాత్రమే అసెంబ్లీ ఎన్నికలు చివరిసారిగా జరిగాయి. వచ్చేవారానికి జమ్ముకాశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతంగా ఏర్పడి ఐదేళ్లు పూర్తిచేసుకుంటుంది. 2019 ఆగస్టు ఐదో తేదీ కేంద్రపాలిత ప్రాంతంగా ఆవిర్భవించింది. రెండు కేంద్రపాలితప్రాంతాలుగా విభజించిన కేంద్రం అసెంబ్లీతో కూడిన యుటిగా జమ్ముకాశ్మీర్, లడక్‌నుప్రత్యేక కేంద్రపాలిత ప్రాంతంగాను ప్రకటించింది.

ఇటీవలే జమ్ముకాశ్మీర్ పునర్ వ్యవస్థీకరణ చట్టానికి కూడా సవరణలు తెచ్చింది. లెఫ్టినెంట్ గవర్నర్‌కు విస్తృత అధికారాలను కల్పించింది. ఢిల్లీ కేంద్రపాలిత ప్రాంత నమూనాతోనే ఇక్కడ కూడా అవే అధి కారాలు లెఫ్టినెంట్ గవర్నర్‌కు ఉంటాయని కేంద్రం వెల్లడించింది. ఎన్నికైన ప్రభుత్వానికి కేవలం పరిమిత అధికారాలు మాత్రమే ఉంటాయి. విస్తృత అదికారాలన్నీ లెఫ్టి నెంట్ గవర్నర్‌కే ఉంటాయి. ఈతీరు అప్రజాస్వా మికమని రాజకీయ పార్టీలు తీవ్ర నిరసన వ్యక్తంచేసినా అధికారాల సవరణ జరిగింది. ఎల్జీకి విస్తృత అధికారాలు ఇవ్వడం ఎన్నికైన ప్రభుత్వాన్ని రబ్బరుస్టాంప్‌గా మార్చడానికేనని ఆరోపించాయి. గత జూన్‌లో శ్రీనగర్ పర్య టనలో ప్రధానిమోడీ కూడా జమ్ముకాశ్మీర్‌కు సత్వరమే ఎన్నికలు నిర్వహిస్తామని ప్రకటించిన అంశం తెలిసిందే.

## వయనాడ్ బాధితులకు 100 ఇళ్లు కట్టిస్తా : కర్ణాటక సిఎం

**బెంగళూరు, ఆగస్టు 3 :** కర్ణాటక ప్రభుత్వం కూడా కేరళ రాష్ట్రానికి ఆపన్నహస్తం అందించింది. కొండచరియలు విరిగి పడిన ఘటనలో బాధితులకు 100 ఇళ్లు నిర్మించి ఇస్తామని ప్రకటించింది. కేరళరాష్ట్రం వయనాడ్‌లో కొండ చరియలు విరిగిపడిన ఘటన యావత్తు దేశాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేస్తోంది. ఈ ఘటనలో ఇప్పటి వరకు 358 మంది ప్రాణాలు కోల్పో యారు. ఇప్పటికే పలువురు సినీ తారలు, రాజకీయ నేతలు కేరళ సీఎం డిజాస్టర్ రిలీఫ్ పండ్‌కు విరాళాలు అందించిన విషయం తెలి సిందే.ఈ నేపథ్యంలో తాజాగా కర్ణాటక ప్రభుత్వం కూడా కేరళ రాష్ట్రానికి ఆపన్న హస్తం అందించింది. కొండచరియలు విరిగిపడిన ఘటనలో బాధితులకు 100 ఇళ్లు నిర్మించి ఇస్తామని ప్రకటించింది. ఈ మేరకు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఎక్స్‌వేదికగా వెల్లడించారు. మరోవైపు సీఎండీ ఆర్ఎఫ్‌కు ఇప్పటి వరకు సినీతారలు విరాళాలు అందించిన విషయం తెలిసిందే. నయనతార-విఘ్నేష్ దంప తులు రూ.20లక్షలు, విక్రమ్.రూ.20 లక్షలు, హీరో సూర్యఫ్యామిలి జ్యోతిక, హీరో కార్తితో కలిసి సంయుక్తంగా సీఎం రిలీఫ్ ఫండ్‌కు 50 లక్షలు అందించారు. అదే విధంగా మలయాళ నటుడు మమ్ముట్టి, ఆయన తనయుడు దుల్కాన్ సల్మాన్ కలిసి 35 లక్షలు, మోహన్‌లాల్ 25 లక్షలు, షహాజ్ ఫాజిల్ రూ.25 లక్షలు, రష్మిక రూ.10 లక్షలు విరాళంగా అందించారు.

## సోమాలియాలో ఆత్మాహుతి దాడి.. 32 మంది మృతి!

**మొగదీషు, ఆగస్టు 3 :** బీచ్ హోటల్‌పై ఉగ్రవాదులు ఆత్మాహుతి దాడికి పాల్పడిన ఘటన సోమాలియాలో చోటు చేసుకుంది. ఈ ఘటనలో పదుల సంఖ్యలో పౌరులు ప్రాణాలు కోల్పోయారు. సోమాలియా ఉగ్రవాదులు మళ్లీ రెచ్చిపోయారు. వారాంతంలో ఉల్లాసంగా గడిపేందుకు వచ్చిన పౌరులను లక్ష్యంగా చేసుకుని కాల్పులు, బాంబు పేలుళ్లకు తెగ బడ్డారు. రాజధాని మెగదీషులోని ఓ బీచ్ హోటల్‌లో ఉగ్రవాదులు సృష్టించిన బీభత్సంలో 32 మంది మృతి చెందారు. మరో 63 మంది గాయపడ్డారు. మొగదీషులోని లిడో బీచ్ హోటల్‌లోకి ఉగ్రవాదులు చొరబడ్డారు. తొలుత కాల్పులు జరిపి భయభ్రాంతులకు గురిచేశారు. అనంతరం ఉగ్రవాదుల్లో ఒకడు తనను తాను పేల్చుకుని ఆత్మాహుతి దాడికి పాల్పడ్డాడు. దీంతో అనేకమంది ప్రాణాలు కోల్పోయారు. పేలుడు తీవ్రతకు బీచ్‌లో మృతదేహాలు చెల్లాచెదరుగా పడి ఉన్న దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. మృతుల్లో సైనికుడు కూడా ఉన్నట్లు అధికారులు తెలిపారు. సమాచారమందుకున్న భద్రతా సిబ్బంది వెంటనే అక్కడకు చేరుకుని ముగ్గురు ఉగ్రవాదులను మట్టుపెట్టారు. మరో దుండగుడిని పట్టు కున్నారు.

క్షతగాత్రుల్లో పలువురి పరిస్థితి విషమంగా ఉందని,మృతుల సంఖ్య మరింత పెరిగే అవ కాశం ఉందని అధికారులు వెల్లడించారు. ఈ దాడికి పాల్పడింది తామేనని ఆల్‌ఖైదాతో సంబంధాలున్న ఆల్ షబాబ్ ఉగ్ర సంస్థ ప్రకటించుకుంది. సోమాలియాలో ఇటీవల కాలంలో జరిగిన ఉగ్రదాడుల్లో ఇదే అతి పెద్దదని పోలీసులు వెల్లడించారు.

## కోల్‌కతాను ముంచెత్తిన వర్షం

### ఎయిర్‌పోర్ట్ రన్‌వేపైకి చేరిన వర్షపు నీరు

**కోల్‌కత్తా, ఆగస్టు 3 :** పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కత్తాను భారీ వర్షం ముంచెంత్తింది. ఈ భారీ వర్షానికి నేతాజీ సుభాష్ చంద్రబోస్ అంతర్జాతీయ విమానం సైతం నీటమునిగింది. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయమ య్యాయి. ఈ ప్రాంతంలో ఇళ్లలోకు నీరు చేరి, ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఎయిర్ పోర్టు రన్‌వేపైకి భారీ వర్షపు నీరు చేరింది. రానున్న రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణశాఖ అంచనావేసింది. కాగా, దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాలను భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. కుండపోత వర్షాలకు వరదలు సంభవిస్తున్నాయి. ఇప్పటికే భారీ వర్షాలకు కేరళరాష్ట్రం అతులా కుతులం అయింది. వయనాడ్‌లో కొండచరి యుల విరిగిపడి 360 మందిపైగా ప్రాణాలు కోల్పోయారు. ఇక హిల్‌స్టేట్స్ హిమాలచ్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లోనూ మెరుపు వరదలు సంభవించాయి. దీంతో పలుచోట్ల గ్రామాలకు గ్రామాలే కొట్టుకుపోయాయి. ప్రస్తుతం మూడు రాష్ట్రాల్లోనూ సహాయక చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయి.

4-8Pg6exHMNWJQE.qxd:4-8Pg6exHMNWJQE.qxd 01/01/01 8:35 AM Page 1



# పులికాట్ జాలర్లకు పూడికతీత ఆశలు



పులికాట్ సరస్సు అభివృద్ధిపై అధికారులతో మాట్లాడుతున్న తిరుపతి కలెక్టర్ వెంకటేశ్వర్

**- ముఖద్వారం తెరిచేందుకు అధికారులతో కలెక్టర్ సమావేశం**

**తడ, ఆగస్టు 3 ప్రభాతవార్త** కూటమి ప్రభుత్వంలో పులికాట్ సరస్సు ముఖద్వారం పూడికతీత పనులు పూర్తిచేసేలా అధికారులు ముందడుగు వేస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం తిరుపతి జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ జిల్లా కేంద్రంలో సంబంధిత అధికారులతో సమావేశమయ్యారు. ఇక్కడ పూడిక తీస్తే సముద్రం నీరు సరస్సులోకి వచ్చి వేలాది మత్స్యకార కుటుంబాలకు ఉపాధి లభించడంతో పాటు పర్యాటకరంగం అభివృద్ధి జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. మత్స్యకార కుటుంబాలకు ఉపాధి, పర్యాటక అవకాశాలు మెరుగుపడటం కాకుండా తడ మండలంలోని వివిధ గ్రామాల ప్రజల రహదారి, మౌలిక సదుపాయాల కల్పన సమస్యలు పరిష్కరించబడతాయన్నారు. ఇందుకు సంబంధించి కొన్ని సూచనలు చేసిన కలెక్టర్ తడ మండలానికి చెందిన వేలాది మత్స్యకారులకు విస్తారంగా మత్స్యసంపద లభిస్తుందన్నారు. సరస్సులో ఎప్పుడూ నీరు నిలిచి ఉండటం వల్ల ఎకో సెన్సిటివ్ జోన్‌లో ఉన్న పులికాట్ మరియు నేలపట్టు పక్షుల అభయారణ్యం అభివృద్ధి చెంది రకరకాల పక్షులు వస్తాయని, సందర్శకులు విరివిగా వచ్చే అవకాశం ఉందన్నారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు సమానంగా నిధులు సమకూర్చి రూ.97.09 కోట్లకు సాగరమాల పథకం కింద అనుమతులు వచ్చాయని, నిధులు విడుదల కావాల్సి ఉందన్నారు. పులికాట్ సరస్సుకు మూడు ముఖద్వారాల్లో రాయ దొరువు, కొండూరు పాలెంలు మన రాష్ట్రంలో ఉండగా, మూడవ ముఖద్వారం పల్లువర్‌కాడ్ తమిళనాడు రాష్ట్రంలో ఉందని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపి.. ఏపీలో ఉన్న రెండు ప్రాంతాల్లో ఇసుకమేటలు పేరుకుపోయి సముద్రపు నీరు పులికాట్ సరస్సులోకి రాకుండా అడ్డుగా ఏర్పడటం వల్ల జూన్ నుంచి ఫిబ్రవరి దాకా మాత్రమే మనకు పులికాట్ సరస్సులో నీరు నిలిచి ఉందని, తమిళనాడులో మాత్రం సరస్సు సంవత్సరం పొడవునా నీరు నిలిచి ఉంటుందని ఆయన చెప్పారు. ఇదిలావుంటే గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ నేరుగా పులికాట్ సరస్సు ముఖద్వారాల పూడికతీత పనులకు శంకుస్థాపన జరపాలని పర్యటన ఖరారు చేసి ఆఖరు సమయంలో భారీ వర్షం కారణంగా ఈ కార్యక్రమం రద్దయింది. ప్రస్తుతం ఆ నిధులను కొత్త ప్రభుత్వం వెచ్చించి ఈ పనులకు చొరవ చూపించడంతో ముఖ్యంగా తడ మండలంలోని పులికాట్ జాలర్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. శనివారం నాటి సమావేశంలో జాయింట్ కలెక్టర్ శుభంభన్సల్, జిల్లా రెవెన్యూ అధికారి పెంచలకిషోర్, సూళ్లూరుపేట ఆర్డీఓ చంద్రముని, వైల్డ్‌లైఫ్ డిఎఫ్ఓ శామ్యూల్, జిల్లా మత్స్యకార అధికారి ఎ.నాగరాజు, పర్యాటకశాఖ అధికారి రూపేంద్రనాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జలవనరుల శాఖ ఇఎన్‌సిగా బాధ్యతలు చేపట్టిన ఎం.వెంకటేశ్వరరావు

**విజయవాడ.ఆగస్టు3,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ జలవనరుల శాఖ ఇంజీనీర్ ఇన్ చీఫ్‌గా ఎం.వెంకటేశ్వరరావును ప్రభుత్వం నియమించింది. వెంకటేశ్వరరావును ఈఎన్‌సీగా నియమిస్తూ జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.సాయిప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ఈఎన్‌సీ పోస్టులో ఉన్న సి. నారాయణరెడ్డి ఇటీవల పదవీ విరమణ చేశారు. దాంతో వెంకటేశ్వరరావును నియమించ డంతో ఆయన బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఈయన రాష్ట్ర ప్రభుత్వ జలవనరుల శాఖ సలహాదారుగా పని చేస్తున్నారు. వెంకటేశ్వరరావు గతంలోనూ జలవనరుల శాఖ ఈఎన్‌సీగా పనిచేశారు. 2019 డిసెంబరులో పదవీ విరమణ చేశారు. ఆ తర్వాత నుంచి ఆయన జలవనరుల శాఖలో సలహాదారుగా కొనసాగుతున్నారు. చంద్రబాబు ప్రభుత్వం కూడా ఆయన్ను సలహాదారుగ నియమించింది. ప్రస్తుతం ఇంజీనీర్ ఇన్ చీఫ్‌గా అదనపు బాధ్యతల్లో ఉన్న నారాయణ రెడ్డి కమిషనర్ ఆఫ్ టెండర్స్, కృష్ణా డెల్టా చీఫ్ ఇంజినీరు పోస్టులు కూడా నిర్వర్తిస్తున్నారు. ప్రస్తుతం ఆ రెండు స్థానాలు కూడా ఖాళీ అయ్యాయి. జలవనరుల శాఖలో సంయుక్త కార్యదర్శి పోస్టులో ఉన్న కె. వెంకటాచార్యులు కమిషనర్ ఆఫ్ టెండర్స్ పోస్టులో అదనపు బాధ్యతల్లో నియమితులయ్యే అవకాశం ఉంది. చీఫ్ టెక్నికల్ ఎగ్జామినర్ పోస్టులోనూ అదనపు బాధ్యతలు ఇచ్చారు.

# తిరుమల సమాచారం

## పటిష్టంగా బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు

**- అక్టోబర్ 4నుండి12వరకు ప్రత్యేక దర్శనాలు, ఆర్జితసేవలు రద్దు - అదనపు ఇఒ వెంకయ్యచౌదరి**



**తిరుమల,ఆగస్ట్ 3ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామికి అక్టోబర్ 4వతేదీ నుండి 12వతేదీ వరకు అంగరంగవైభవంగా జరగనున్న సాలకట్ల బ్రహ్మోత్సవాలు పటిష్టంగా ఉండాలని, సమన్వయంతో విస్తృత ఏర్పాట్లు చేయాలని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి అధికారులను ఆదేశించారు. అన్ని విభాగాలు సమన్వయంగా ఏర్పాట్లపై పర్యవేక్షణ ఉండాలన్నారు. ఆ తొమ్మిదిరోజులు అన్ని ప్రత్యేక దర్శనాలు, ఆర్జితసేవలు రద్దు చేయడం జరుగుతుందన్నారు. పూర్తిగా సర్వదర్శనం మాత్రమే అమలవుతుందన్నారు. బ్రహ్మోత్సవాల్లో ప్రధానంగా అక్టోబర్ 4న ధ్వజారోహణం, 8న గరుడసేవ, 9న స్వర్ణ రథం, 11న రథోత్సవం, 12న చక్రస్నానం ఉంటుందన్నారు. గరుడసేవరోజు అశేష భక్తులకు అపసరమైన సేవలందిం చేందుకు ఇప్పటినుండే అదనపు సిబ్బంది విధులపై కార్యాచరణ సిద్ధంచేయాలని సూచించారు. భక్తులకు ఇబ్బంది లేకుండా వాహనసేవల వీక్షణకు సౌకర్యాలు పక్కాగా ఉండాలన్నారు.

## శ్రీవారి సేవలో గజల్‌శ్రీనివాస్



**తిరుమల,ఆగస్ట్ 3ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో దేశ ప్రజలందరూ సంతోషంగా ఉండాలని వేడుకున్నట్లు జానపద సినీ గాయకుడు గజల్ శ్రీనివాస్ తెలిపారు. శనివారం ఉదయం శ్రీవేంకటేశ్వరస్వామిని ఆయన దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగ నాయకుల మండ పంలో వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## టిటిడి సివిఎస్ఒగా శ్రీధర్



**తిరుమల,ఆగస్ట్ 3ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమల తిరుపతిదేవస్థానం ముఖ్యనిఘాభద్రత అధికారిగా(సివిఎస్ఒ) సుసారపు శ్రీధర్ నియమితులయ్యారు. 2017 ఐపిఎస్ బ్యాచ్‌కు చెందిన ఈయన ప్రస్తుతం బిఆర్ అంబేద్కర్ కోనసీమజిల్లా ఎస్పీగా పనిచేస్తున్నారు. గతంలో ఆయన అమలాపురం డిఎస్పీగా పనిచేశారు. పోలీసుశాఖలో మంచి సమర్థవంతమైన, నిజాయితీ కలిగిన అధికారిగా పేరు ఉంది. ప్రజల సేవనుండి భక్తుల సేవకు వస్తున్న ఆయన ఇక్కడ భిన్నంగా పనిచేయాల్సి ఉంది. శనివారం శ్రీధర్‌ను టిటిడి సివిఎస్ఒగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఇదివరకు ఇక్కడ సివిఎస్ఒగా పనిచేసిన నరసింహకిశోర్‌ను బదిలీ చేయడంలో ఆ స్థానంలో శ్రీధర్‌ను నియమించింది.

## పరిశ్రమల ఏర్పాటుకు అనువైన పరిస్థితి

**- రాష్ట్రానికి ప్రత్యేకహోదాకు మించిన అదనపు ప్రయోజనాలు**

**- కేంద్ర పరిశ్రమల సహాయమంత్రి శ్రీనివాసవర్మ**



**తిరుమల,ఆగస్ట్ 3ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో గత రెండునెలల కాలంలో పరిశ్రమల ఏర్పాటుకు అనువైన పరిస్థితి నెలకొందని, పరిశ్రమలు తీసుకువచ్చే దిశగా రాష్ట్రప్రభుత్వం కూడా సిద్ధమవుతోందని కేంద్ర ఉక్కుభారీ పరిశ్రమలశాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ తెలిపారు. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి పెద్దపీట వేశారన్నారు. అమరావతి,పోలవరం విషయంలో, ఇతర ఫెండింగ్ ప్రాజెక్టులకు నిధుల కేటాయింపులు జరిగాయన్నారు. విశాఖ ఉక్కువల్ల సంవత్సరానికి 4వేల కోట్ల రూపాయలు నష్టం వస్తోందని, అయినా విశాఖ ఉక్కును ప్రైవేట్ పరం కాకుండా కాపాడుతామన్నారు. విశాఖ ఉక్కును లాభాలబాటలో నడిపించేందుకు ప్రయత్నం చేస్తున్నామన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక ప్యాకేజీ కేంద్రం ఇచ్చిందని, ఇదే సమయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి బిజెపి కట్టుబడి ఉందన్నారు. ప్రత్యేక హోదాకు మించిన అదనపు ప్రయోజనాలు ఆంధ్రప్రదేశ్‌కు చేకూరుతున్నాయని కేంద్రమంత్రి శ్రీనివాసవర్మ తెలిపారు. ఎన్డీయే పాలనలో ఆంధ్రరాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందని ఉద్ఘాటించారు. తిరుమల శ్రీవారి దర్శనం కోసం వచ్చిన కేంద్రమంత్రి శ్రీనివాసవర్మ శనివారం సాయంత్రం తిరుపతి అలిపిరిలో మీడియాప్రతినిధులతో మాట్లాడారు.

## నంద్యాల చాగలమర్రి ఘటన పట్ల సిఎం చంద్రబాబు విచారం

**విజయవాడ,ఆగస్టు3,ప్రభాతవార్తప్రతినిధి:** నంద్యాల జిల్లా చాగలమర్రి మండలం చిన్నవంగలి గ్రామంలో మట్టె మిద్దె కూలి ఒకే కుటుంబంలో నలుగురు మృతి చెందిన ఘటనపై సీఎం చంద్రబాబు తీవ్ర విచారం వ్యక్తం చేసారు.ఈ ఘటన తీవ్ర ఆవేదనకు గురిచేసిందన్నారు.ఇంట్లో నిద్రిస్తున్న కుటుంబంపై అర్ధరాత్రి మట్టి మిద్దె కూలడంతో తల్లపురెడ్డి గురుశేఖర్‌తో పాటు ఆయన భార్య,ఇద్దరు పిల్లలు మృతి చెందారు.గురుశేఖర్ రెండో కుమార్తె ప్రసన్న ప్రొద్దుటూరులో నాయనమ్మ నాగమ్మ సమక్షంలో 10వ తరగతి చదువుతోంది. రాత్రికి రాత్రి తల్లిదండ్రులు,తోబుట్టువులు చనిపోవడంతో ప్రసన్న అనాధగా మారింది.ప్రసన్నకు తాము అండగా ఉంటామని సీఎం చంద్రబాబు ప్రకటించారు.ప్రసన్నకు రూ.10లక్షలు ఆర్థిక సహాయం,.ఆమె నాయనమ్మకు రూ.రెండు లక్షలు ఆర్థిక సాయం ప్రకటించారు.

# ఉచిత బస్సుపై మహిళలకు త్వరలో శుభవార్త

**- ఐదేళ్లలో విస్తృతంగా ఎలక్ట్రిసిటీ బస్సులు - చిత్తూరులో కొత్త సర్వీసులను ప్రారంభించిన మంత్రి రాంప్రసాద్‌రెడ్డి**



చిత్తూరులో నూతన ఆర్టీసీ బస్సులను జెండా ఊపి ప్రారంభిస్తున్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి, కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎమ్మెల్యేలు గురజాల జగన్మోహన్‌నాయుడు, డాక్టర్ మురళీమోహన్‌లు

**చిత్తూరుటౌన్, ఆగస్టు 3 ప్రభాతవార్త:** మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణంపై రాష్ట్ర ప్రభుత్వం త్వరలో శుభవార్త చెప్పబోతున్నదని, ఇందుకు సంబంధించిన కసరత్తు జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. చిత్తూరు ఆర్టీసీ-2 డిపోలో శనివారం రాష్ట్ర రవాణా, యువజన, క్రీడలశాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి కలెక్టర్ సుమిత్‌కుమార్, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు, పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్, మేయర్ అముదలతో కలిసి 17 ఆర్టీసీ నూతన బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి రాం ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గత ఐదేళ్ళుగా రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నిర్వీర్యం అయ్యిందని, సిఎంగా నారా చంద్రబాబునాయుడు బాధ్యతలు స్వీకరించిన అనంతరం సుమారు 1,400 బస్సులు ఎపిఎస్ ఆర్టీసీ పరిధిలోకి వచ్చాయన్నారు. అలాగే సుమారు 400 బస్సులు రోడ్ల మీదికి వచ్చాయన్నారు. గత ఐదేళ్ళుగా నిర్వీర్యమైన ఆర్టీసీని సిఎం నారా చంద్రబాబునాయుడు గాడిలో పెట్టడానికి చర్యలు చేపట్టారన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడానికి సిఎం నారా చంద్రబాబునాయుడు చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఎపిఎస్ఆర్టీసీ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా వుందని, మన జీవనంలో ఆర్టీసీ బస్సు ఒక భాగమని, కుగ్రామాలకు సైతం ఆర్టీసీ బస్సులు వెళ్ళడం జరుగుతుందన్నారు. రానున్న ఐదు సంవత్సరాల్లో రాష్ట్రంలో ఎక్కడా చూసినా ఎలక్ట్రిసిటీతో నడిచే బస్సులను తీసుకురావడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు, డిప్యూటీ మేయర్ రాజేష్‌కుమార్‌రెడ్డి, ఆర్టీసీ ఆర్ఎం జితేంద్రనాథ్, మాజీ ఎమ్మెల్సీ బిఎన్. రాజసింహులు, తెలుగుదేశం నాయకులు కాజూరు బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి సీమలో రైల్వే ట్రాఫిక్ పనులు

**- రైల్వే నిర్వహణకు అంతరాయం**

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 3 ప్రభాతవార్త:** రాయలసీమలోని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలోని గుత్తి రైల్వే స్టేషన్‌లో జరుగుతున్న రైల్వే ట్రాఫిక్ పనుల కారణంగా రైళ్ల నిర్వహణకు అంతరాయం ఏర్పడింది. డోన్-గుత్తి-డోన్‌ల మధ్య తిరిగే నెంబర్07 289/90 డెమో ప్రత్యేక పాసింజర్ రైలు సర్వీసులను నేటి నుంచి ఈ నెల 04 నుంచి 07 వరకు రద్దు చేశారు. అలాగే గుంతకల్లు-హిందూపురం-గుంతకల్లు మధ్య తిరిగే నెంబర్ 07693/94 ప్రత్యేక పాసింజర్ రైలు సర్వీసులను ఈ నెల 04 నుంచి 07 వరకు హనుమాన్ సర్కిల , గూళ్యపాళెం, వెంకటాంపల్లి, ఇమాంపురం, ఖాదర్‌పేట, కల్లూరుల మీదుగా మళ్లించామన్నారు.

## పెద్దిరెడ్డి అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి టిడిపిపై బురద

**- ఆయనవల్ల నష్టపోయిన వారికి న్యాయం - రవాణా మంత్రి రాంప్రసాద్‌రెడ్డి**

**చిత్తూరుటౌన్, ఆగస్టు 3 ప్రభాతవార్త:** మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గత ప్రభుత్వంలో ఐదేళ్ళుగా మంత్రిగా వున్న సమయంలో చేసిన అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలపై ప్రస్తుతం బురద చల్లుతున్నారని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి రాంప్రసాద్‌రెడ్డి ధ్వజమెత్తారు. చిత్తూరు జిల్లా చిత్తూరు నగరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం మంత్రి రాంప్రసాద్‌రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ చిత్తూరు, కడప, తిరుపతి జిల్లాల్లో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలుగుదేశం క్యాడర్‌ను ఇబ్బందులు పెట్టారని, ఎక్కడ పడితే అక్కడ అవినీతి అక్రమాలకు పాల్పడిన మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి ఇప్పుడు వాటిని కప్పి పుచ్చుకోవడానికి తెలుగుదేశం పార్టీపై బురద చల్లే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. తాను పుంగనూరు, పీలేరు, మదనపల్లిల్లో పర్యటిస్తుంటే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గత ఐదేళ్ళ కాలంలో చేసిన అక్రమాలపై బాధితుల నుండి ఫిర్యాదులు అందుతున్నాయన్నారు. పెద్దిరెడ్డి కుటుంబం వల్ల తాము ఆర్థికంగా నష్టపోయామని, భూములు లాక్కున్నారని ఇలాంటి ఫిర్యాదులు ఇస్తున్నారన్నారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎవరికైతే అన్యాయం చేశారో వారికి కచ్చితంగా ఈ ప్రభుత్వంలో న్యాయం జరుగుతుందని మంత్రి భరోసా ఇచ్చారు. ఎవరైతే అవినీతికి పాల్పడ్డారో వారికి తెలుగుదేశం పార్టీ వడ్డీతో సహా తిరిగి చెల్లిస్తుందన్నారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రాండ్డి పుట్టిన గడ్డపైనే తాను పుట్టానన్నారు. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడి నెల రోజులు తిరక్కుండానే హత్యలు జరిగాయని ఢిల్లీలో ఎమ్మెల్యేలతో కలిసి ఆ పార్టీ అధ్యక్షుడు విహార యాత్రకు వెళ్ళి వచ్చారన్నారు.

## యూజిసి జాయింట్ సెక్రటరీని మర్యాదపూర్వకంగా కలిసిన ఎఎన్‌యు విసి

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఆగస్టు 02,ప్రభాతవార్త :** న్యూ ఢిల్లీలోని యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్ జాయింట్ సెక్రటరీ డాక్టర్ అవిచల్ రాజ్‌కపూర్‌ను ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఇన్‌చార్జ్ కులపతి ఆచార్య కంచర్ల గంగాధరరావు మర్యాదపూర్వకంగా కలిశారు. విజయవాడలో ఓ అకడమిక్ వర్క్‌షాప్‌లో పాల్గొనేందుకు వచ్చిన ఆయనతో భేటీ అయ్యారు.ఈ సందర్భంగా ఆచార్య నాగార్జున యూనివర్సిటీ దూరవిద్యా కేంద్రం వివరాలను ఆయన దృష్టికి తీసుకెళ్ళారు.డిస్టెన్స్ ఎడ్యుకేషన్ బ్యూరో ఇచ్చిన అనుమతితో కోర్సులు నడుస్తున్నాయని ప్రస్తుతం ఆర్ట్స్ విభాగంలో కోర్సులు మాత్రమే ఉన్నాయని సైన్స్ కోర్సులకు దరఖాస్తులు చేసుకున్నామని ఆయన దృష్టికి తీసుకెళ్ళారు.సైన్స్ కోర్సుల ద్వారా ఎక్కువ మంది విద్యార్థులు విద్యనభ్యసించే అవకాశం ఉంటుందని ఆయనకు తెలియజేశారు.ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం దూర విద్య కేంద్రానికి ప్రపంచవ్యాప్త గుర్తింపు ఉందని అందుకు నాణ్యమైన బోధన,స్టడీ మెటీరియల్,విద్యార్థి సేవలు ముఖ్యకారణం అని వివరించారు. విశ్వవిద్యాలయ దూరవిద్య సేవలను విస్తృతం చేసే క్రమంలో సైన్స్ కోర్సులను త్వరితగతిన మంజూరు చేయాలని కోరారు.సైన్స్ కోర్సులు వచ్చినట్లయితే విశ్వవిద్యాలయ అభివృద్ధి వేగంగా జరుగుతుందని తద్వారా మెరుగైన విద్యార్థి సేవలకు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ వేదికగా నిలుస్తుందని ఆయన దృష్టికి తీసుకెళ్ళారు. వీసి వినతిపై యూజిసి జాయింట్ సెక్రటరీ డాక్టర్ రాజ్‌కపూర్ సానుకూలంగా స్పందించారు. దూరవిద్య కేంద్రానికి సైన్స్ కోర్సులు వచ్చేందుకు సహకారం అందిస్తానన్నారు.

## మామ తీరుకు నిరసనగా అల్లుళ్ల నిరాహార దీక్ష

**ప్లీజ్ మామ.. మా భార్యలను కాపురానికి పంపండి!**

**ఏలూరు ఆగష్టు 3 ప్రభాతవార్త:**ఎఫ్1,ఎఫ్2 సినిమాలు గుర్తుండేవుంటాయి అత్తామామల తీరుకు అళ్ళుళ్ళకు ఫ్రస్టేషన్ ఎలా వస్తుందో సినిమాల్లో అళ్ళుళ్ళు కష్టాలను చూపిస్తారు. ఏలూరులో కలెక్టర్‌రేట్ ఎదురుగా ఇద్దరు అళ్ళుళ్ళు తమ మామ శాడిజంపై తిరుగుబాటు చేసారు.అన్ని శక్తులు యుక్తులు ఉపయోగించినా మామ ముందు పారలేదు. కూతుళ్ళను కాపురానికి పంపేది లేదని నిర్విద్దంగా తేసి పుచ్చారు. దీంతో అళ్ళుళ్ళు ఉన్నతాధి కారులను పట్టుకుని పిర్యాదు కూడా చేసారు. అక్కడా న్యాయం జరగలేదు.దీంతో అళ్ళుళ్ళు ఒకరు గుజరాత్ నుండి మరొకరు విజయవాడ నుండి వచ్చి మామపై సవాల్ అంటూ ఏలూరు కలెక్టర్‌రేట్ ఎదుట రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ స్థితికి రావటానికి తన మామ శ్రీనివాస రామానుజం అయ్యంగార్ భాద్యులని ఎంత వేడుకున్నా కట్టుకున్నదాన్ని కాపురానికి పంపడంలేదని పిల్లల మనసులో కూడా తమ పట్ల విషభీజాలు నాటుతున్నారని వాపోయారు. ఏలుకుంటాం మొర్రో అంటే కుంటి సాకులు చెబుతూ పుట్టిల్లు మెట్టు దిగనీయడంలేదని వాపోయారు.

## కొండపై నాణ్యతలేని ఫాస్ట్‌ఫుడ్ !

**- మూతలు ఉండని అల్పాహారం**



**తిరుమల,ఆగస్ట్ 3ప్రభాతవార్తప్రతినిధి:** భక్తుల సేవలో తిరుమలలో వ్యాపారాలు చేసుకుంటున్న హోటళ్ళు,ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాల నిర్వాహకులు ఆహారపదార్థాలు నాణ్యత లేకుండా తయారు చేస్తూ వడ్డిస్తున్నారు. లక్షమందివరకు రోజు వారీగా తిరుమలకు వస్తున్న భక్తులు చాలావరకు కొండపై హోటళ్ళు, ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాల్లో తయారుచేసి వడ్డించే ఆహారపదార్థాలు తింటున్నారు. ఏదో ఒకరోజు ఇలా వచ్చాం కదా అని యాత్రికులు కూడా ధరలతో సంబంధం లేకుండా ఇష్టమొచ్చిన, నచ్చిన ఆహారపదార్థాలు భోంచేస్తున్నారు. యాత్రికులు ఒకపూట భోంచేసి వెళ్ళిన వాళ్ళు మళ్ళీ ఏడాదికో, రెండేళ్లకో తిరుమలకు వస్తారు. ఇక్కడ యాత్రికులకు రుచికరంగా, నాణ్యతతో ఆహారపదార్థాలు, తినుబండారాలు తయారుచేయాల్సిన హోటళ్ళు, ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాల నిర్వాహకులు వాటిని గాలికొదిలేశారు. ఏకంగా తిరుమలలో మరుగుదొడ్లు, మూత్రశాలలకు సమీపంలోనే ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాలు నడుపుకుని రెండు చేతుల్లా వ్యాపారాలు చేసుకోవడం ఆశ్చర్యం కలిగిస్తుంది. గత ఐదేళ్ళలో తిరుమలలో విచ్చలవిడిగా హోటళ్ళు, ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాలు ఆహార పదార్థాలు రుచిగా లేకున్నా, నాణ్యత పాటించకున్నా అడిగే అధికారిగానీ, పట్టించుకున్న పాపాన లేదు. భక్తుల నుండి ఫిర్యాదులు వచ్చినా కనీసం నామమాత్రం స్పందన కరువైంది. ఇప్పుడు రాష్ట్రంలో టిడిపి కూటమిప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇష్టదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి వస్తున్న భక్తులకు వీలైనంత వరకు సంతోషకర సేవలందించాలని టిటిడి అధికారులకు ఆదేశించారు. తొలుత నాణ్యతగా ఉన్న ఆహారపదార్థాలు వడ్డించేలా, రుచిగా శుచిగా ఉండేలా చూడాలని సూచించారు. టిటిడి ఇఒగా బాధ్యతలు చేపట్టిన జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి హోటళ్ళు, ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాలపై తనిఖీలు మొదలుపెట్టారు. కౌస్తుభం విశ్రాంతి గృహం ప్రాంతంలో ఉన్న ఓ హోటల్ నిర్వాహకులు రుచి,శుచి,నాణ్యత పాటించడంలేదనే ఫిర్యాదులతో హోటల్‌ను సీజ్ చేసిన విషయం విదితమే. ఇంకా ఇలాంటి దోరణిలోనే సిఆర్ఓ సమీపంలో అనేక ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాల్లో కూడా కనీసం శుభ్రత పాటించడంలేదనేది భక్తుల ఆవేదన. ఇక్కడ మురుగునీరు క్రింద ప్రవహిస్తున్నా, హోటళ్ళలో వండిన అల్పాహారం ఇడ్లీ, దోస,పూరీలు, పులిహోర, లెమన్‌రైస్, వడలు, సాంబారు తదితర వాటికి కనీసం మూతలు ఉండవంటే అతిశయోక్తి లేదు.

## సిబిఐ రైల్వే లంచం కేసులో నిందితులకు మధ్యంతర బెయిల్

**- సొంత పూచీకత్తుపై షరతులతో బెయిల్ మంజూరు**

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 3 ప్రభాతవార్త** రైల్వే గుత్తేదారుల నుంచి అక్రమంగా లంచం తీసుకుంటూ పట్టుబడ్డారన్న నేరారోపణలపై జులై 05న సిబిఐ అరెస్టు చేసిన కేసుల్లో ఇద్దరు నిందితులకు సొంత పూచిపై, షరతులతో కూడిన మధ్యంతర బెయిల్‌ను హైకోర్టు న్యాయమూర్తి డాక్టర్ విఆర్‌కె కృపాకర్ మంజూరు చేశారు. క్రిమినల్ రివిజన్ కేసు నెంబర్ 620 ఆఫ్ 2024 కేసుల్లో భాగంగా ఐఏ నెంబర్ 1 ఆఫ్ 2024 కేసు శుక్రవారం విచారణకు వచ్చింది. కేసులో నింధితులైన ఏ-1, ఏ-2లు ఒక్కొక్క రూ.30వేలు రూపాయలను సెల్ఫ్ బాండ్ల (పూచీ)లను కర్నూలులోని సిబిఐ కోర్టులో సమర్పించడంతో పాటు, ప్రతి శనివారం ఉదయం 11:00 గంటల నుంచి మధ్యాహ్నాం 2:00 గంటల వరకు సిబిఐ విచారణాధికారి ఎదుట హాజరయ్యేందుకు అందుబాటులో ఉండాలని, అధికారి విషయాలలో, పరిపాలన పరమైన అంశాలలో ఎలాంటి జోక్యం చేసుకోరాదని, ఈతరహా నేరారోపణల కేసుల్లో ఎలాంటి జోక్యం చేసుకోరాదని న్యాయమూర్తి జస్టిస్ కృపాసాగర్ తన ఎనిమిది పేజీల మధ్యంతర బెయిల్ ఉత్తర్వుల్లో నింధితులకు షరతులతో కూడిన మధ్యంతర బెయిల్‌ను మంజూరు చేశారు.

## అపజయాల నుండి విజయాల దిశగా ఇస్రో

**- ఎన్నో పాఠాలు నేర్చుకొని ఇంతదాకా ఎదిగాం: ఛైర్మన్ సోమనాథ్**

**శ్రీహరికోట (తడ), ఆగస్టు 3 ప్రభాతవార్త** అంతరిక్ష పరిశోధనలు, ప్రయోగాల్లో ఎన్నో అపజయాలు తట్టుకొని విజయాల వైపు దూసుకెళ్లామనిఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ పేర్కొన్నారు. శనివారం ఆయన ఇస్రో ప్రధాన కార్యాలయం బెంగళూరు నుంచి పలువురు విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. ప్రత్యక్ష ప్రసారంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఒక విద్యార్థి ఇతర దేశాలకన్నా మించి ఇటీవల మనం సాధిస్తున్న విజయాలను కొనియాడుతూ ఇందుకు మీరు ఎలా స్పందిస్తారని ప్రశ్నించారు. దీనికి ఛైర్మన్ తన సమాధానంలో కొన్ని ప్రపంచ దేశాలతో పాటు ఇస్రో కూడా అపజయాలకు కొత్తేమీ కాదన్నారు. ఎన్నో పరీక్షలను తట్టుకొని తాము విజయవంతంగా రాకెట్లను ఎగరవేయగలుగుతున్నామన్నారు. భవిష్యత్‌లో గగన్‌యాన్‌తో పాటు ఇతర ప్రయోగాలు విజయవంతంగా జరిపి మరోసారి అందరి ప్రశంసలు పొందుతామని ఛైర్మన్ అన్నారు.

# ఆర్‌టిసి ఉద్యోగుల విలీన సమస్యలు పరిష్కరించాలి

## ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కెఆర్ సూర్యనారాయణ


నూతన కార్యవర్గం ప్రభుత్వానికి తమ డిమాండ్లు తెలుపుతున్న దృశ్యం

**విజయవాడ, ఆగస్టు 3, ప్రభాత'వార్త' :** ప్రజారవాణా (ఏపిఎస్ఆర్‌టిసి) ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర మహాసభ శనివారం సంఘం అధ్యక్షులు బి కేదారేశ్వరరావు అధ్యక్షతన విజయవాడలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కెఆర్ సూర్యనారాయణ మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆర్టీసి ఉద్యోగులను ప్రభుత్వంలో కలిపింది కానీ వారి సంక్షేమాన్ని విస్మరించిందని, రిటైరైన ఆర్టీసి ఉద్యోగులకు పెన్షన్ సౌకర్యం కల్పించేదని, అందుబాటులో వున్న కార్పొరేట్ వైద్య సౌకర్యాలను తొలగించారని, కోర్టులు వద్దంటున్నా వినకుండా డ్రైవర్లచే చట్టవిరుద్ధంగా కండక్టర్ ఉద్యోగం చేయిస్తున్నారని,

అనాగరిక క్రమశిక్షణా చర్యలు అమలు పరుస్తున్నారని, ఇవన్నీ ప్రస్తుత ప్రభుత్వం సవరించాల్సిన అవసరముందన్నారు. ఈ సదర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సంఘ గౌరవాధ్యక్షులుగా కెఆర్ సూర్యనారాయణ, అధ్యక్షులుగా బి కేదారేశ్వరరావు, సహాధ్యక్షులుగా కె రాధాకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా ఎ థామస్, తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మరో ముఖ్య అతిథిగా కార్యక్రమంలో పాల్గొన్న బాజీ పఠాన్ మాట్లాడుతూ

ప్రతి చిన్న విషయంపైనా అన్యాయంగా శిక్షలు విధిస్తున్నారని, ఈ విధానాలు వెంటనే విస్మరించాలని కోరారు. ఏపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరి జి నాగసాయి పాల్గొన్నారు. న్యాయశాఖకు చెందిన రామచంద్రరావు ఎన్నికల అధికారిగా వ్యవహరించారు.

# తిరుపతి సాగునీటి ప్రాజెక్టులపై ప్రభుత్వం దృష్టి

## సోమశిల-స్వర్ణముఖి ప్రాజెక్టు పై అధ్యయనం


మేర్లపాక తూము,ఎస్ ఎస్ కెనాల్ పనులపై ఇరిగేషన్ అధికారులతో కలసి పరిశీలిస్తున్న కలెక్టర్.వివరిస్తున్న ఇఇ

**శ్రీకాళహస్తి,ఆగస్టు 3 ప్రభాతవార్త** తిరుపతి జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి శాశ్వత సాగునీటి సదుపాయం కోసం ప్రభుత్వం ఆదేశించింది. ఈ నేపధ్యంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్లు ఇరిగేషన్ అధికారులతో కలసి సోమశిల-స్వర్ణముఖి కాలువ పూర్తిచేయటానికి అవసరమైన నిధుల మంజూరుకు సంబంధించి నివేదికలు రూపొందించనున్నారు. తిరుపతిజిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించి సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు జిల్లా కలెక్టర్‌తో సమీక్షించనున్నారు. ఈ నేపధ్యంలో కలెక్టర్ వెంకటేశ్వర్లు ఇరిగేషన్ ఇఇ మదనగోపాల్, తెలుగుగంగ ఇంజనీర్లుతో కలసి తెలుగుగంగ నుంచి అల్లూరుపాడు ప్రాజెక్టుకు లిఫ్ట్ అక్కడ నుంచి గ్రావిటీ మీద సుమారు 90 కిలో మీటర్ల కాలువ పరిస్థితిని పరిశీలించారు. ఇక్కడ నుంచి శ్రీకాళహస్తికి సుమారు 15కిలో మీటర్ల దూరంలోని మేర్లపాక వద్ద గల ప్రాజెక్టుకు నీటిని లిఫ్ట్ చేయనున్నారు.

**ఎస్ఎస్ కెనాల్ చరిత్ర:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని 7 చెరువులకు ఒక టిఎంసి నీటిని అందించి లక్ష ఎకరాల కు అదనపు సాగునీటి వసతి కల్పించుటకు 2004లో అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి పర్యటన సందర్భంగా ఎస్ ఎస్ కెనాల్‌కు భరోసా ఇచ్చారు. వెంటనే బడ్జెట్‌లో రూ.434 కోట్లు నిధులు కేటాయించారు. ఈనేపధ్యంలో తెలుగుగంగ నుంచి నీటిని లిఫ్ట్ ద్వారా రాపూరుకు సమీపంలోని అల్లూరుపాడు రిజర్వాయర్‌కు నీటిని అందించి అక్కడ నుంచి గ్రావిటి మీద శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని మేర్లపాక వద్ద చెరువుకు అందించటం జరుగుతుంది. ఈ కాలువ నీటిని నిల్వ చేయటానికి ఏడు చెరువులను రిజర్వాయర్లుగా మార్చుటకు నిర్ణయించి అమలు చేసారు. అయితే ప్రభుత్వాలు మారినపుడల్లా అలైన్ మెంట్ మార్చుకుంటూ ప్రాజెక్టు ఆలస్యం చేసారు.

**తిరుపతిజిల్లాలో ప్రాజెక్టుల దుస్థితి:** తిరుపతి జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించి గత ఐదేళ్ళుగా నిర్లక్ష్యం చేసారు. ప్రస్తుతం తిరుపతి, తిరుమలకు మంచినీటిని అందించు ప్రాజెక్టులకు సంబంధించి పరిశీలిస్తే ఇలా ఉన్నాయి. దీర్ఘకాలంగా ప్రభుత్వం వద్ద బూజుపట్టిన ఫైళ్ళకు సంబంధించిపరిశీలిస్తే గాలేరు నగరి ప్రాజెక్టులో అంతర్భాగమైన పనులు ఎక్కడవిక్కడ ఆగాయి. ఇక బాలాజి రిజర్వాయర్ పరిస్థితి పరిశీలిస్తే ఈ ప్రాజెక్టు పూర్తి అయితే తిరుపతి, తిరుమలకు మంచినీటిని పుష్కలంగా అందించవచ్చు. కానీ ఐదేళ్లుగా ఈ ప్రాజెక్టుకు సంబంధించి ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. ఈ పథకానికి ప్రాజెక్టు వ్యయం రూ.585కోట్లు కాగా ఇందులో అటవీశాఖ క్లియరెన్స్‌కు రూ.135కోట్లు అవసరమౌతుంది. ఈ నిధులు కేటాయిస్తే మొదటి దశ పనులు పూర్తి అవుతాయి. ఇక తిరుపతి, తిరుమలకు మంచినీటిని అందించే మరో ప్రాజెక్టు మల్లిమడుగు. ఈ రిజర్వాయర్ శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ఏర్పేడు మండలంలో సాగునీరు అందిస్తుంది. ఈ ప్రాజెక్టుకు సంబంధించి రూ.285 కోట్లుతో పనులు చేపట్టారు. అయితే కాంట్రాక్టర్ ఈ అంచనాలు 2019 నాటి రేట్లు కాబట్టి ప్రస్తుతం చేపట్టడం సాధ్యం కాదని పలుమార్లు అధికారులకు మొరబెట్టుకున్నారు.

**మేర్లపాక లిఫ్ట్ ప్రాజెక్టు:** శ్రీకాళహస్తి నియోజకవర్గ రైతులకు సాగునీరు రాపూరు, వెంకటగిరి నియోజకవర్గాల్లో సాగునీటితో పాటు మంచినీటి అవసరాలను తీర్చే బహుళార్ధ సాధక ప్రాజెక్టు సోమశిల-స్వర్ణముఖి ప్రాజెక్టుఈ ప్రాజెక్టుకు సంబంధించి క్షేత్రస్థాయిలో పరిస్థితి ఏమిటో జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు ఇరిగేషన్ ఇఇ మదనగోపాల్‌తో కలసి సుమారు 90 కిలో మీటర్ల కాలువ పనులను పరిశీలించారు. అల్లూరుపాడు రిజర్వాయర్ నుంచి 90కిలో మీటర్ల దూరంలోని శ్రీకాళహస్తి నియోజకవర్గం మేర్లపాక వద్ద బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు నీటిని అందిస్తారు. ఇక్కడ నుంచి అవసరమైతేస్వర్ణముఖిలోకి లిఫ్ట్ చేసి పరివాహాక ప్రాంతాల్లో భూగర్భజలాలను పెంచాలన్నది లక్ష్యం. అయితే ఈ ప్రాజెక్టుకు సంబంధించి రూ.285కోట్లుతో నిర్మాణం చేపట్టుటకు రూపకల్పన చేసారు. అయితే పనులు చేస్తున్న కాంట్రాక్టర్ రూ.35కోట్లు బిల్లులు సమర్పిస్తే కేవలం గత ప్రభుత్వం రూ.4కోట్లు మాత్రమే విడుదల చేసారు. దాంతో ఈ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులు అర్ధాంతరంగా ఆగిపోయాయి. ఇక తిరుపతిజిల్లాలోని తూర్పు మండలాల్లో మరో మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టుకాళంగి. ఈ ప్రాజెక్టుకు సంబంధించి సుమారు పది సంవత్సరాల ముందు రూ.48కోట్లతో అంచనా ప్రతిపాధనలు ప్రభుత్వానికి పంపారు. రెండు ప్రభుత్వాలుమారినా నిధుల అతీగతి లేదు.

**5న సింఎంతో సమీక్ష:** తిరుపతిజిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించి ఈ నెల 5 సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు సమీక్షించనున్నారు. ఆయనకు ఇక్కడి ప్రాజెక్టులు, అలాగే వాటి దుస్థితిపై అగాహన ఉంది. మరి రైతుల సంక్షేమానికి ప్రభుత్వం నిధులు ఎంత మాత్రం మంజూరు చేస్తుందో వేచి చూడాలి.

# దుర్గమ్మ సేవలో విజయవాడ ఎంపి కేశినేని చిన్ని


ఎంపి కేశినేని చిన్నికి దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న ఇఓ



**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 3, ప్రభాత'వార్త' :** ఆషాడమాసం సందర్భంగా దుర్గమ్మకు ఆషాడం సారె ను ఆలయ శానిటేషన్ విభాగం వారు ఆషాడం సారె అందించారు. శనివారం వారు ఇఓ కెఎస్ రామారావును కార్యక్రమానికి ఆహ్వానించగా ఈఓ జమ్మిదొడ్డి వద్ద పూజలాచరించి ఆషాడం సారె ను దుర్గమ్మ ఆలయానికి ఊరేగింపుగా తీసుకువచ్చారు. అక్కడ మేళతాళాలు, మంగళవాయిద్యాలతో వేదపండితుల మంత్రోచ్ఛారణలు, మంగళవాయిద్యాలతో ఘనస్వాగతం పలికి శ్రీ అమ్మవారి వద్దకు తోడ్కొని వెళ్లారు. అక్కడ శ్రీ అమ్మవారి వద్ద పూజలాచరించిన అనంతరం మహామండపం లోని 6వ అంతస్తులోని దుర్గమ్మవారి వద్దకు వారు వెళ్ళి అక్కడ ఆషాడం సారెను శ్రీ అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు ఆషాడం సారెకు పూజలు నిర్వహించి వారికి వేదాశీర్వచనాలు అందించారు. కార్యక్రమంలో ఆలయ ఏఇఓ లీలాకుమార్, స్థానాచార్యులు విష్ణుబొట్ల శివప్రసాదశర్మ, కార్యనిర్వహక ఇంజనీర్ లింగం రమాదేవి, వైదిక సిబ్బంది మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

**- దుర్గమ్మ సేవలో విజయవాడ ఎంపి:** దుర్గమ్మను శనివారం విజయవాడ ఎంపి కేశినేని చిన్ని దంపతులు దర్శించుకున్నారు. వారికి ఆలయ ఇఓ కెఎస్ రామారావు దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేద పండితులు వేదా శీర్వచనం పలికారు.

**- దుర్గమ్మను దర్శించుకున్న తాళ్లాయ పాలెం శివ స్వామి:** దుర్గమ్మ ను శనివారం తాళ్ళాయ పాలెం శివస్వామీజి దర్శించుకున్నారు. ఆయనకు ఇఓ కెఎస్ రామారావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం దుర్గమ్మవారం ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటో ప్రసాదాలు అందించారు.

**- నిత్యాన్నదాన పథాకినికి విరాళం:** దుర్గమ్మ ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి తాడేపల్లికి చెందిన ముళ్ళపూడి వేంకటసత్య భగవాన్ శనివారం రు.1,01,116ల విరా ళాన్ని ఇఓ కెఎస్ రామా రావు కు అందించారు. ఆయనకు దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసి, దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేద పండితులు వేదా శీర్వచనం పలికారు.

**- అలరించిన నృత్యవైభవం:** దుర్గమ్మ ఆలయంలో ధర్మపథంలో భాగంగా నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శనివారం విజయవాడకు చెందిన శ్రీ వేంకటేశ్వర ఆర్ట్స్ అకాడమికి చెందిన చింతా వేంకట శివరామ కృష్ణకుమార్ నేతృత్వంలో శిష్యబృందం వినాయకకౌతం, కొలువైతివా, అఖిలాండేశ్వరి, మహాకనకదుర్గ, బృందావన నిలయే,

శ్రీరామరామేతి, జయజనార్ధన, జయముజయము కృష్ణశబ్దం, శివతరంగం, థిల్లానా, విష్ణుస్తుతి, సతులారా, అదివో అల్లదివో, గోవిందాశ్రిత లకు అనుగుణంగా నృత్యరీతులను హృద్యంగా ప్రదర్శించి భక్తుల మన్ననలందుకున్నారు.

**- నేడు దేవస్థానం సిబ్బందితో దుర్గమ్మకు ఆషాడం సారె:** దుర్గమ్మకు ఆదివారం పవిత్ర ఆషాడమాసం ముగింపు సందర్భంగా ఆలయ సిబ్బంది యావన్మంది కలిసి ఆషాడం సారె సమర్పిస్తారని ఇఓ కెఎస్ రామారావు తెలిపారు.

# తిరుమలలో సమాచారమంత్రి పార్థసారధి



**తిరుమల,ఆగస్ట్ 3ప్రభాతవార్తప్రతినిధి:** రెండు రోజుల తిరుమల, తిరుపతి పర్యటనలో భాగంగా శనివారం రాత్రి రాష్ట్రసమాచార పౌర సంబంధాలు, గృహనిర్మాణశాఖల మంత్రి కొలుసు పార్థసారధి తిరుమలకు చేరుకున్నారు. మంత్రికి తిరుమలలో టిటిడి రిసెప్షన్ ఓఎస్‌డి సత్రానాయక్, తిరుపతి జిల్లా సమాచార పౌరసంబంధాల అధికారి బాలకొండయ్య, గృహనిర్మాణ అధికారి వెంకటేశ్వరరావు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. ఆదివారం ఉదయం స్వామివారిని దర్శించుకోనున్నారు.

# అందరికీ శుభాలు కలగాలి - తిరుమలేశుని దర్శనంలో ప్రముఖులు



**తిరుమల,ఆగస్ట్ 3ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ శుభాలు కలగాలని వేడుకున్నట్లు ప్రముఖులు తెలిపారు. శనివారం ఉదయం హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కృష్ణమోహన్, కేంద్ర మానవహక్కుల కమిషన్ చైర్‌పర్సన్ విజయభారతిసహాని, ఎమ్మెల్యే బండారు శ్రావణి కుటుంబంతో కలసి వేర్వేరుగా వేంకటేశ్వర స్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# మున్నూరు కాపు సంఘం అపెక్స్ కౌన్సిల్ చైర్మన్‌గా విప్ ఆది శ్రీనివాస్

**హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త:** మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అపెక్స్ కౌన్సిల్ చైర్మన్‌గా వేములవాడ ఎమ్మెల్యే విప్ ఆదిశ్రీనివాస్ ఎంపికయ్యారు. మాజీమంత్రి గంగుల కమలాకర్ స్థానంలో చైర్మన్ నియామకం జరిగింది. ఎంపి వద్దిరాజు రవిచంద్ర ఆధ్వర్యంలో జరిగిన అపెక్స్‌కౌన్సిల్ సమావేశంలో ఆదిశ్రీనివాస్ నియమక నిర్ణయం తీసుకున్నారు. శ్రీనివాస్ ఇప్పటికే వేములవాడలో మున్నూరు కాపులకోసం విశాలమైన వసతులతో వసతి గృహం మున్నూరు కాపు భక్తులకోసం నిర్మించారు. ఆయన సామాజికంగా అభ్యున్నతి కోసం జడ్పీటిసి స్థాయి నుంచే పలు కార్యక్రమాలు చేస్తూ ఉమ్మడి కరీంనగర్ జిల్లావ్యాప్తంగా మున్నూరు కాపుల రాజకీయ ఆర్థిక అభివృద్ధికి బాటలు వేశారు.

# తెలంగాణ సేఫ్ సర్వీస్‌కు భారీగా ఆదరణ

## ఐదు నెలల్లో 10,958 మంది డౌన్‌లోడ్.. గూగుల్‌లో 4.8 స్టార్ రేటింగ్

**హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త:** ఒంటరి మహిళలు ప్రయాణ సమయాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు ఏదైనా ఆపద వస్తే ఏ విధంగా పోలీసుల సహాయం తీసుకోవాలనే దానిపై రాష్ట్ర మహిళా భద్రతా విభాగం రూపొందించిన తెలంగాణ సేఫ్ (ట్రావెల్ సేఫ్) అనే యాప్‌కు మహిళల నుంచి భారీగా ఆదరణ లభిస్తోంది. గత మార్చి నెల 12వ తేదీన సిఎం రేవంత్ రెడ్డి ఈ యాప్‌ను ఆవిష్కరించడం తెలిసిందే.

మహిళల భద్రతకు మహిళా భద్రతా విభాగం తీసుకుంటున్న అనేక చర్యల్లో తెలంగాణ సేఫ్ కూడా ఒకటిగా నిలిచింది. గడచిన ఐదు నెలల వ్యవధిలో రాష్ట్ర వ్యాప్తంగా బస్సులు, రైళ్లు, ట్రావెల్స్ సంస్థల వాహనాలలో ప్రయాణించిన మహిళలు అనేక సందర్భాలలో తెలంగాణ సేఫ్ యాప్ సేవలను వాడుకుని రక్షణ పొందారు. ఈ యాప్‌ను డౌన్ లోడ్ చేసుకున్న మహిళలు ఆదపలో వుంటే 100 లేదా మహిళా భద్రతా విభాగం, షీ టీమ్స్ వాట్సాప్ నంబర్లకు ఫోన్ చేస్తే సమీపంలోని పోలీసులు ఐదు నిమిషాల వ్యవధిలో బాధితులకు అండగా నిలుస్తున్నారని ఒక అధ్యయనంలో తేలింది. ఇప్పటి వరకు ఈ యాప్ ద్వారా 17,263 వాహనాలను పోలీసులు ట్రాక్ చేశారు. ఈ యాప్‌కు గూగుల్‌లో 4.8 స్టార్ రేటింగ్ లభించడం గమనార్హం. ఇదే సమయంలో అనేక మంది మహిళలు ఈ యాప్‌పై తమ అభిమానాన్ని చాటుకున్నారు. కొందరు బాధితులు తాము దీనివల్ల పొందిన లబ్దిని కొనియాడారు. కాగా ఈ యాప్‌కు ఆదరణ పెరుగుతుండడంపై రాష్ట్ర మహిళా భద్రతా విభాగం అదనపు డిజి శిఖా గోయల్ సంతోషం వ్యక్తం చేశారు. మహిళలు ప్రయాణాల సందర్భంలో ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ముఖ్యంగా నేరగాళ్ల నుంచి మహిళల రక్షణకు ఈ యాప్ రక్షణ కవచంగా వుంటుందని ఆమె తెలిపారు.



ర్యాలీ నిర్వహిస్తున్న బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులు

# బ్రాండ్ విజిబిలిటీ పెంచాలని బిఎస్ఎన్ఎల్ ఉద్యోగుల ర్యాలీ

**హైదరాబాద్ (బేగంపేట), ఆగస్టు 3, ప్రభాతవార్త:** బిఎస్ఎన్ఎల్ బ్రాండ్ విజిబిలిటీ పెంచాలని కోరుతూ శనివారం బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులు ర్యాలీ నిర్వహించారు. ప్యాట్నీలోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయం నుంచి మహాత్మా గాంధీ రోడ్డులోని గాంధీ విగ్రహం వరకు ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా బిఎస్ఎన్ఎల్ పీజీఎం ఏరియా-1 అధికారి ఎం.చంద్రశేఖర్ మాట్లాడుతూ బిఎస్ఎన్ఎల్ అందిస్తున్న ఉత్తమ సేవలను ప్రజలు ప్రోత్సహించాలని కోరారు. బిఎస్ఎన్ఎల్ అంటే మారుమూల పల్లె నుంచి మెట్రోపాలిటన్ సిటీల వరకు ప్రతి ప్రాంతంలో ఎన్నో యేళ్లుగా సేవలు అందిస్తూ ప్రజలతో మమేకమైందని, విజిబిలీటీని పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉత్తర మండలం డిజిఎం నర్సింహులు, ఎజిఎంలు కెవిఎస్ సుధాకర్ రావు, గోపాల్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శులు ఇక్బాల్, సంపత్ కుమార్, నర్సింగరావు, బాలకృష్ణ, వినయ్ కుమార్‌లతోపాటు బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# విధ్వంసం, పునర్నిర్మాణం అంటూ కాలయాపన

## ప్రభుత్వంపై బిజెపి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి ధ్వజం

**హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త:** తెలంగాణ విధ్వంసం, పునర్నిర్మాణం అంటూ కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని బిజెపి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి మండిపడ్డారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసి మీడియా సమావేశంలో మాట్లాడారు. బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని తిట్టడం తప్ప ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఏం చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. సిఎం రేవంత్‌రెడ్డి నేర్చుకోవాల్సిన అంశాలు చాలా ఉన్నాయన్నారు. బ్లాక్‌టికెట్‌లు అమ్మేవారు కూడా మంచిగా మాట్లాడుతారని, శాసనసభలో ఎమ్మెల్యేలు అసభ్యంగా మాట్లాడటం బాధకరం అన్నారు. తమ ప్రభుత్వంపై చాలా అప్పులున్నాయని ముఖ్యమంత్రి, మంత్రులు అంటున్నారు. లక్షన్నర కోట్లతో మూసిని ఎలా ప్రక్షాళన చేస్తారని ప్రశ్నించారు.

మంత్రుల పేషీలో 20 మందిని ఎందుకు నియమించుకున్నారంటూ నిలదీశారు. అసెంబ్లీలో సిఎం, మంత్రులు ఎవరికి తోచినట్లు వారు మాట్లాడుతుంటే ప్రధాన అంశాలపై స్పష్టత వస్తుందని అడిగారు. రిటైర్‌మెంట్ అయినప్పటికీ ప్రధాన బాధ్యతల్లో నియమించుకుంటే వారికి వృత్తిపట్ల ఏం భయం వస్తుందని ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై సభలో ఏం చర్చించారో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. జిహెచ్ఎంసి పరిధిలో వచ్చే పైసలు హైదరాబాద్‌లోనే ఖర్చు చేస్తున్నారా అంటూ ప్రశ్నించారు. ఎన్ఆర్ఈజిఎస్ కేంద్ర నిధులతోనే సిసి రోడ్లు నిర్మిస్తున్నారని గుర్తు చేశారు. కేంద్ర ప్రాజెక్టులు కళ్ల ముందు కనిపిస్తుంటే నిధులు ఇవ్వలేదని ఎలా అంటారని ప్రశ్నించారు. ఆయా పార్టీల ఎమ్మెల్యేలను సభలో ముఖ్యనేతలే దారిలో పెట్టాలన్నారు. నిరుద్యోగం, పేపర్ లీకేజీ, రోడ్ల ధ్వంసం, అమరుల చావుకు వీటన్నింటికి కెసిఆర్ ప్రభుత్వమే కారణం అన్నారు. మాజీ మంత్రి కెటిఆరన ప్రజా సమస్యలపై పోరాడాలని, ఆయన భాష మార్చుకోవాలని సూచించారు. అమరుల శవాలపై పేలాలు ఏరుకోవడం మానుకోవాలని సూచించారు. అమరవీరుల పేరుతో కాలయాపన చేయడం తప్ప తెలంగాణకు బిఆర్ఎస్ నేతలు ఏం చేశారని నిలదీశారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, సిఎం రేవంత్‌రెడ్డి ఎందుకు కలవరని ప్రశ్నించారు. కిషన్‌రెడ్డి వద్దకు వెళ్లి కలిస్తే కిరీటం పోతుందా? అంటూ ప్రశ్నించారు.



# సైన్స్ ఉపాధ్యాయులకు బిఐఎస్ రెండు రోజులపాటు శిక్షణ

**హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త:** సైన్స్ బోధనలో భారతీయ ప్రమాణాలను మిళితం చేయాలని, తద్వారా విద్యార్థుల్లో శాస్త్రీయ నైపుణ్యాలను పెంపొందించాలని బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ హైదరాబాద్ శాఖాధిపతి పివి శ్రీకాంత్ కోరారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చేల్ మల్కాజిగిరి పరిధిలో స్టాండర్డ్స్ క్లబ్స్ ఏర్పాటైన రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలలు, కేంద్రీయ విద్యాలయాల సైన్స్ ఉపాధ్యాయులకు ప్రమాణాలతో సైన్స్ బోధన అంశంపై రెండు రోజుల పాటు బిఐఎస్ శిక్షణ ఇచ్చింది. ఈ కార్యక్రమంలో పివి శ్రీకాంత్ మాట్లాడుతూ బిఐఎస్ విద్యార్థులకు నాణ్యతా ప్రమాణాలపై అవగాహన కల్పించడంతో పాటు బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దేందుకు దేశ వ్యాప్తంగా 10వేలు, తెలంగాణాలో 190 పాఠశాలల్లో స్టాండర్డ్స్ క్లబ్‌లను ఏర్పాటు చేసిందన్నారు. ఈ క్లబ్ ద్వారా విభిన్న పోటీల్లో భాగస్వామ్యం చేయటం, భారతీయ ప్రమాణాలపై పూర్తి అవగాహన కల్పించడంతో పాటు పరిశ్రమల సందర్శనకు తీసుకుని వెళ్తున్నట్లు తెలిపారు. వస్తువులపై బిఐఎస్ ముద్ర, బంగారు ఆభరణాలపై హాల్మార్కు, ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తులకు రిజిస్ట్రేషన్ మార్కులను బిఐఎస్ జారీ చేస్తుందన్నారు. ఇవి లేకుండా ఎవరు వస్తువుల కొనుగోలు జరపవద్దన్నారు. ఫిర్యాదుల కోసం బిఐఎస్‌యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. బిఐఎస్ శాస్త్రవేత్తలు రాకేష్, కెవిన్, ఏవిఎస్‌సి శాస్త్రీలు పలు అంశాలపై ఉపాధ్యాయులకు శిక్షణ అందించారు.

# సమాచారం అందించేలా ప్రభుత్వ శాఖలను ఆదేశించండి

## సిఎంను కోరిన బిసి కమిషన్ ఛైర్మన్ వకుళాభరణం

**హైదరాబాద్ (నాంపల్లి), ఆగస్టు 3, ప్రభాతవార్త :** రాష్ట్ర బిసి కమిషన్ వివిధ అధ్యయనాలలో భాగంగా కోరే సమాచారాన్ని, వివరాలను అడిగిన వెంటనే అందించి సహకరించేలా అయా ప్రభుత్వశాఖలకు,

జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీచేయాలని తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ ఛైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయనకు పలుపత్రాలు అందజేసి నట్లు వకుళాభరణం పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో బిసి రిజర్వేషన్లను నిర్ణయించడానికి, అలాగే ప్రభుత్వం ఇచ్చిన టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్ మేరకు ఆయా ప్రభుత్వ విభాగాలను సమాచారం ఇవ్వాలని బిసి కమిషన్ ఎప్పటికప్పుడు లేఖలను వ్రాయడం జరుగుతుందని,

త్వరగా కమిషన్‌కు వివరాలు అందినట్లుయితే సకాలంలో అందజేయడానికి వీలుంటుందని అన్నారు. ప్రస్తుతం లోకల్‌బాడీ ఎన్నికలకు వీలైనంత త్వరగా నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తుందని, ఈ నేపథ్యంలో ఇటీవల ముఖ్యమంత్రి అధ్యక్షతన సచివాలయంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ అంశంపై అధికారులు, బిసి కమిషన్ ఛైర్మన్‌తో రెండుసార్లు సమా వేశం నిర్వహించారు.

ఈ దిశగా డా. వకుళాభరణం కమిషన్ చేస్తున్న అధ్యయనం,

తదితర అంశాలను ముఖ్యమంత్రికి కలిసి లికితపూర్వకంగా పత్రాలను అందజేసినట్లు తెలిపారు.

# డిఎస్సీ-2024లో ముందుగా జనరల్ ర్యాంకింగ్ జాబితా విడుదల చేయాలి

## కౌన్సెలింగ్‌కు నేడు తుది గడువు

**హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లోని ఉపాధ్యాయుల ఖాళీలను భర్తీ చేయడానికి నిర్వహిస్తున్న డీఎస్సీ-2024లో మొదట జనరల్ ర్యాంకింగ్ లిస్టును విడుదల చేయాలని డీఎస్సీ అభ్యర్థుల సంఘం డిమాండ్ చేసింది. ముందుగా జనరల్ ర్యాంకింగ్ లిస్టు ప్రకటించిన తరువాతనే 1:3 జాబితాను ప్రకటించాలని కోరుతూ పాఠశాల విద్య కమిషనర్‌కి శనివారం వినతిపత్రం ఇచ్చినట్టు సంఘం నాయకులు రాంమోహన్‌రెడ్డి తెలిపారు. గతంలో టీజీపీఎస్ నిర్వహించిన టీఆర్‌టీ నియామకాల సమయంలో, ఇతర అన్ని రకాల పరీక్షలకి జనరల్ ర్యాంకింగ్ లిస్టు ఇచ్చిన తరువాతనే 1:2, 1:3 జాబితాను ప్రకటించారని వారు గుర్తు చేశారు. కానీ ఇటీవల గురుకుల బోర్డు వారు అందుకు విరుద్ధంగా జనరల్ ర్యాంకింగ్ లిస్టు ఇవ్వకుండానే నేరుగా 1:2 జాబితాను ఇచ్చారని గుర్తుచేశారు. పూర్తి పారదర్శకంగా ఉండటానికి మరియు అభ్యర్థులకి క్లారిటీ కోసం డీఎస్సీలో జిల్లాల వారీగా జనరల్ ర్యాంకింగ్ లిస్టు వివరాలు ఇచ్చిన తరువాతనే.. నోటిఫికేషన్‌లో పేర్కొన్నట్టు 1:3 జాబితాను ప్రకటించాలని కమిషనర్‌ని కోరినట్టు వారు తెలిపారు.



### విదేశీ ఆటగాళ్లు హ్యాండిస్తే

# రెండేళ్లు నిషేధం

### ఐపిఎల్ వేలంలో కీలక మార్పులు

**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025కు సంబంధించి త్వరలో జరగబోయే మెగా వేలంలో కీలక మార్పులు చోటు చేసుకోనున్నాయి. ఈ మెగా వేలానికి సంబంధించి భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ), ఇండియన్ ప్రీమియర్‌లీగ్ గవర్నింగ్ కౌన్సిల్ (ఐపిఎల్‌జిసి) కఠినమైన నిర్ణయాలు తీసుకునేందుకు సిద్ధమైనట్లు తెలియవచ్చింది. ఇందులో భాగంగా చట్టబద్ధమైన కారణం లేకుండా ఓ విదేశీ ప్లేయర్ సీజన్‌కు దూరమైతే అతనిపై రెండేళ్ల పాటు నిషేధం విధించే అవకాశాన్ని పరిశీలిస్తోంది. చట్టబద్ధమైన కారణాలలో అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్‌లు, గాయం, ఫ్యామిలీ కమిట్‌మెంట్స్ ఉన్నాయి. ఇక మెగా వేలంలో పాల్గొనే ప్లేయర్ల పేర్లను తప్పనిసరిగా నమోదు చేసుకో వాల్సి ఉంటుంది. అలాగే ఈ మెగా ఆక్షన్‌లో ఆటగాళ్లు అన్‌సోల్డ్‌గా మిగిలిపోతే తదుపరి ఏడాది జరిగే మినీ వేలంలో పాల్గొనడానికి అర్హులుగా ఉంటారనే నిబంధనలను అమలు చేసే దిశగా క్రికెట్ కంట్రోల్ బోర్డు ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. కాగా ఇండియన్ ప్రీమియర్ లీగ్ మెగా వేలంలో కొనుగోలు చేసిన తర్వాత అందుబాటులో ఉండని విదేశీ ప్లేయర్లను నిషేధించాలని సన్ రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీ సిఇఒ కావ్య మారన్ ఇటీవల బిసిసిఐ-ఐపీఎల్‌జిసి ఇండియాలోని ఫ్రాంచైజీల యాజమాన్యాలతో నిర్వహించిన సమావేశంలో పలు డిమాండ్లు ముందుంచారు. గాయంతో దూరమైతే ఫర్వాలేదు కానీ, ఇతరత్రా కారణాలతో సీజన్‌కు అందుబాటులో లేకపోతే సీరియస్ యాక్షన్ తీసుకునేలా నిబంధనలు చేయాలని సూచించింది. శ్రీలంక ఆల్ రౌండర్ హసరంగ కారణంగానే కావ్య ఈ వ్యాఖ్యలు చేసిందని తెలుస్తోంది. గత ఐపీఎల్ మెగా వేలంలో హసరంగను సన్ రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీ 1.5 కోట్ల రూపాయలకు దక్కించుకుంది. కానీ గాయం కారణంతో హసరంగ ఐపీఎల్-2024 నుండి తప్పుకున్నాడు. అయితే 2023 వరకూ రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరుతో హసరంగకు 10 కోట్ల రూపాయల కాంట్రాక్ట్ ఉండేది. కానీ రాయల్ ఛాలెంజర్స్ వదులుకోవడంతో వేలంలోకి వచ్చిన హసరంగ తక్కువ ధర పలికాడు. దీంతోనే అతను గాయం కారణం చెప్పి ఐపీఎల్-2024 సీజనుకు దూరమయ్యాడనే అభిప్రాయం ఫ్రాంచైజీ యాజమాన్యంలో ఉంది. వాస్తవంగా హసరంగా ఒక్కడు మాత్రమే కాకుండా కొందరు విదేశీ ప్లేయర్లు ఐపీఎల్‌లో తెలివిగా వ్యవహరిస్తున్నారు. మెగా వేలానికి కాకుండా, మినీ వేలానికి మాత్రమే అందుబాటులోకి వస్తున్నారు. మినీ ఆక్షన్‌లో భారీ ధర సొంతం చేసుకుంటున్నారు 2018-24 మధ్యలో రెండు సార్లు మెగా వేలం జరిగింది. ఈ మెగా వేలంలో అత్యధికంగా 15.25 కోట్ల రూపాయలు. 2022లో ఈ భారీ మొత్తాన్ని ముంబై ఇండియన్స్ ఇషాన్ కిషన్‌పై వెచ్చించింది. కానీ 2024 సీజన్ కోసం నిర్వహించిన మినీ వేలంలో మిచెల్ స్టార్క్ 24.75 కోట్ల రూపాయలు, ప్యాట్ కమిన్స్ 20.50 కోట్ల రూపాయల మేర భారీ ధర పలికారు. ఈ ఆస్ట్రేలియా స్టార్ ఆటగాళ్లు వ్యూహాత్మకంగా మినీ వేలంలోనే పేర్లను నమోదు చేసుకుంటారనే విమర్శలు కూడా ఉన్నాయి. ఇక కనీస ధరకే అమ్ముడు పోయిన కొందరు విదేశీ ప్లేయర్లు లీగ్ నుండి తప్పుకున్న సందర్భాలు కూడా ఉన్నాయి సదరు ప్లేయర్ వ్యక్తిగత మేనేజర్ ఎక్కువ ధర ఇస్తే ఫ్రాంచైజీలకు అందుబాటులో వస్తామని తెలిపిన ఉదంతాలు ఉన్నాయని ఈ సమావేశంలో కొన్ని ఫ్రాంచైజీలు ఫిర్యాదులు చేశాయి. వేలంలో పాడుకొన్న తదుపరి ఎవరైనా విదేశీ ప్లేయర్ ఐపీఎల్ సీజను నుండి వైదొలగితే దాని ప్రభావం జట్టుపై తీవ్రంగా చూపుతోంది.

# మరో పతకం వేటలో భారత్

### బ్యాడ్మింటన్‌లో సెమీస్‌కు లక్ష్యసేన్

### ఆర్చరీలో దీపిక పతక ఆశలు ఆవిరి

### చేజారిన మనూ హ్యాట్రిక్ పతకం

### మిక్స్‌డ్ ఆర్చరీలో ధీరజ్-అంకిత ఓటమి

**ఢిల్లీ:** విశ్వ క్రీడల్లో భారత్ తరపున మరో సంచలనం. బ్యాడ్మింటన్‌లో దేశానికి పతకం పట్టుకొస్తారని భావించిన స్టార్ షట్లర్లంతా తీవ్ర నిరాశ పరిచి క్వార్టర్స్ పోరుకంటే ముందే ఇంటిబాటపట్టినా అసలు అంచనాలే లేని యువ షట్లర్ లక్ష్య సేన్‌మాత్రం సెమీ ఫైనల్స్‌కు అర్హత సాధించాడు. పురుషుల సింగిల్స్ మ్యాచ్‌లో లక్ష్యసేన్ 19-21, 21-15, 21-12తో చైనీస్ తైపీకి చెందిన చో టీన్ చెన్‌పై గెలిచి సెమీస్‌కు దూసుకెళ్లడమే కాకుండా ఒలింపిక్స్‌లో ఈ క్రీడ నుండి సెమీ




ఫైనల్స్‌కు అర్హత సాధించిన తొలి పురుష షట్లర్‌గా నిలిచాడు. మొదటి సెట్‌ను త్రుటిలో కోల్పోయినప్పటికీ తర్వాత పుంజుకున్న అతడు రెండు సెట్లలోనూ పూర్తి ఆధిపత్యం చెలాయించి ప్రత్యర్థికి చుక్కలు చూపించాడు. సేన్ గెలుపుతో ఈ మెగా ఈవెంట్‌లో భారత్ మరో పతకం వేటలో ఉన్నట్లే అయింది. సెమీస్‌లో సేన్‌సింగపూర్‌కు చెందిన లోకీన్‌యి, డెన్మార్క్‌కు చెందిన విక్టర్ అక్సెల్సెన్ మధ్య జరిగే మ్యాచ్ విజేతతో తలపడతాడు. ఈపోరులో నెగ్గితే భారత్‌కుకనీసం రజతం ఖాయమవ్వనుండగా, అందులోఓడితే కాంస్యమైనాపట్టుకొచ్చే ఛాన్స్ ఉంది.

**క్వార్టర్స్‌లో దీపికా ఓటమి**

పారిస్ ఒలింపిక్స్‌లో క్వార్టర్స్‌కు చేరుకుని భారత్ సీనియర్ ఆర్చర్ దీపికా కుమారి పతకంపై ఆశలు అడియాశలయ్యాయి. విశ్వక్రీడల్లో రెండోసారి క్వార్టర్ ఫైనల చేరిన దీపిక సెమీ ఫైనల్‌కు మాత్రం హర్హత సాధించలేకపోయింది. శనివారం దక్షిణ కొరియా ఆర్చర్‌ను హైయస్ చేతిలో 4-6తో ఓటమి పాలైంది దాంతో ఆమెపై కోట్లాది మంది పెట్టుకున్న ఒలింపిక్ మెడల్ నమ్మకం వమ్ము అయింది. కాగా ఇప్పటికే మహిళల వ్యక్తిగత ఆర్చరీలో ఆమె రెండు సార్లు ఒలింపిక్ మెడల్స్ గెలిచిన జర్మనీ క్రీడాకారిణి మిచ్చెల్లి క్రొప్పన్‌ను 6-4 తేడాతో ఓడించింది. దీపికా తొలి రౌండ్‌లో మంచి స్టార్ట్ ఇచ్చింది. అన్ని 9 పాయింట్లు స్కోర్ చేసింది. కీలకమైన దశలో ప్రత్యర్థి మిచ్చెల్లిపై ఆధిపత్యాన్ని సాధించింది. సెకండ్ సెట్‌లో ఇద్దరు అర్చర్లు 27స్కోర్ చేశారు. మూడవ సెట్‌లో దీపికాలీడింగ్ తీసుకున్నది. నాలుగో సెట్‌ను క్రొప్పన్ గెలుచుకుంది. దీంతో ఫైనల్ సెట్ ఆసక్తికరంగా మారింది. కానీ దీపికా కుమారి అద్భుత ప్రదర్శనతో క్వార్టర్స్‌కు ఎంట్రీ ఇచ్చింది. కాగా మరో షూటర్ భజన్ కౌర్ ప్రీక్వార్టర్స్‌లోనే ఓటమి చవిచూసింది.

**నిరాశ మిగిల్చిన షూటర్ మనూ**

భారత్ యువ షూటర మనూ భాకర్ ఓటమి పాలై హ్యాట్రిక్‌కు బ్రేక్ పడి చరిత్రకు అడుగు దూరంలో నిలిచిపోయింది. ఒలింపిక్స్ చరిత్రలో అత్యధికంగా మూడు వ్యక్తిగత పతకాలు గెలిచిన మొట్టమొదటి భారత ప్లేయర్‌గా నిలుస్తుందని భావించిన భారత్‌కు నిరాశే మిగిలింది. ప్యారిస్ ఒలింపిక్స్-2024లో తొలుత 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ వ్యక్తిగత విభాగంలో కాంస్య పతకం గెలిచిన 22 ఏళ్ల మనూ, 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్ విభాగంలో సరబ్‌జోత్ సింగ్‌తో కలిసి మరో కాంస్యం కైవసం చేసుకుంది. తాజాగా శనివారం జరిగిన 25 మీటర్ల స్పోర్ట్స్ పిస్టల్ విభాగంలోనూ పతక రేసులో మనూ నిలిచింది. ఆదిలో కాస్త వెనుకబడ్డా, తర్వాత పుంజుకుననఆమె కాంస్య పతకానికి చేరువగా వచ్చింది. అయితే మూడు, నాలుగు స్థానాల కోసం జరిగిన ఎలిమనేషన్ ప్లే ఆఫ్‌లో దురదృష్టవశాత్తూ మనూ ఓడిపోయింది.

**ఆర్చరీలో చే జారిన కాంస్యం**

విశ్వక్రీడల్లో భారత్ ఆర్చర్లకు మరోసారి నిరాశ తప్పలేదు. 36 ఏళ్ల ఒలింపిక్స్ ఆర్చర్ చరిత్రలో తొలిసారి సెమీఫైనల్‌కు చేరి పతక ఆశలు రేపిన మన మిక్స్‌డ్ ఆర్చర్ జట్టు చివరకు నాలుగో స్థానంతో సరిపెట్టుకుంది. సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ ఒలింపిక్స్ ఆర్చరీలో సెమీ ఫైనల్స్‌కు చేరిన భారత్ మిక్స్‌డ్ జట్టు పతకం పట్టే అవకాశాన్ని చేజార్చుకుంది. బొమ్మదేవర ధీరజ్-అంకిత భకత్ జోడీ ప్యారిస్ క్రీడల్లో నాలుగో స్థానంలో నిలిచింది. రికర్వ్ మిక్స్ టీమ్ విభాగంలో కాంస్య పతకం కోసం జరిగిన పోరులో ధీరజ్-అంకిత ద్వయం 2-6తో (37-38, 35-37,38-34, 35-37) అమెరికాకు చెందిన బ్రాడీ ఎలీసన్-క్యాసికాఫ్‌హోల్ట్ జంట చేతిలో ఓడింది. ధీరజ్ గురి అంచనాలకు తగ్గట్లుగా సాగినా, ఒత్తిడికి గురైన అంకిత పలుమార్లు గురితప్పడం ఫలితంపై ప్రభావం చూపించింది. నాలుగు సెటల్‌లో కలిపి అంకిత రెండు సార్లు 7 పాయింట్లు సాధించడంతో జట్టు విజయవకాశాలను ప్రభావితం చేసింది. తొలి సెట్‌లో అంకిత 7, 10 పాయింట్లు సాధించగా, ధీరజ్ రెండు 10లు నమోదు చేశాడు. ప్రత్యర్థి ఆర్చర్లు 10, 9, 9, 10 పాయింట్లు సాధించి ముందంజ వేయగా, రెండో సెట్‌ను కూడా అంకిత 7 పాయింట్లతో ప్రారంభించింది. ఈసారి కూడా ప్రత్యర్థిదే పై చేయి కాగా, మూడో సెట్‌లో అంకిత 10, 9, ధీరజ్ 9, 10 పాయింట్లు గురిపెట్టారు. ప్రత్యర్థి జంట 10, 7, 9, 8 పాయింటున చేసి వెనుకబడింది. ఇక నాలుగో సెట్‌లో అంకిత రెండు బాణాలకు ఎనిమిదేసి పాయింట్లు రాగా, ధీరజ్ 9, 10 పాయింట్లు గురిపెట్టాడు. అయితే వరుసగా 10, 9, 9, 9 పాయింట్లు సాధించిన అమెరికా జట్టు కాంస్య పతకం కైవసం చేసుకుంది. దీంతో సెమీ ఫైనల్లో దక్షిణ కొరియా జోడీ చేతిలో ఓడిన ఈ జోడీ కాంస్య పతక పోరులో అమెరికా ద్వయం చేతిలో ఓడి రిక్తహస్తాలతో వెనుదిరిగింది.



### శ్రీలంక మ్యాచ్ పరిణామాలతో..

# టీమిండియాలో దూబేపై వేటు

### రెండో వన్డే జట్టులో మార్పులు

**ఢిల్లీ:** వన్డేలో భాగంగా శ్రీలంకతోఆడుతున్న మ్యాచ్‌ల పర్యవసానం టీమిండియాలో అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ భారత్-శ్రీలంక తలపడిన గత రెండు మ్యాచ్‌లు టైగా మారడం గమనార్హం. ఓడిపోయే మ్యాచ్‌లో గొప్పగా పోరాడి మూడో టీ 20ను టీమిండియా టైగా ముగించింది. ఇక సులువుగా గెలిచే తొలి వన్డేలో మాత్రం తడబడి ప్రత్యర్థితో విజయాన్ని పంచుకుంది. అయితే తొలి వన్డేలో చేజారిన గెలుపును రెండో వన్డేలో దక్కించుకోవాలని టీమిండియా పట్టుదలతో సన్నద్ధమవుతోంది. మరోవైపు ఈ పర్యటనలో తొలిసారి భారత్ విజయాన్ని అడ్డుకున్న ఆతిధ్య జట్టు శ్రీలంక అదే ఉత్సాహంతో రెండో మ్యాచ్‌లో గెలవాలని భావిస్తోంది. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా కొలంబో వేదికగా ఆదివారం రెండో మ్యాచ్ ప్రారంభం కానుంది. అయితే స్లో పిచ్‌కు తగ్గట్లుగా తుది జట్టు కూర్పును సిద్ధం చేయాలని భారత్ భావిస్తోంది. ఈ నేపథ్యంలోనే పేస్ ఆల్ రౌండర్ శివమ్ దూబే స్థానంలో స్పిన్ ఆల్‌రౌండర్ రియాన్ పరాగ్‌ను జట్టులోకి తీసుకోవాలని భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు భావిస్తోంది. జింబాబ్వే పర్యటనలో అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేట్రం చేసిన 22 ఏళ్ల పరాగ్ 6 టీ 20లు ఆడాడు. అయితే ఫాస్ట్ బౌలర్లు మహ్మద్ సిరాజ్, అర్షదీప్ సింగ్ మాత్రమే తుది జట్టులో కొనసాగుతుండడంతో బ్యాకప్ పేసర్‌గా దూబెకు తొలి వన్డేలో అవకాశం ఇచ్చారు. కానీ కొలంబో పిచ్ స్పిన్‌కు బాబా అనుకూలిస్తోంది. తొలి వన్డేలో ఆడిన తుది జట్టుతోనే రెండో వన్డేలో బరిలోకి దిగే ప్లాన్-బి కూడా ఉంది. ఈ క్రమంలో రిషభ్ పంత్, హర్షిత్ రాణా, ఖలీల్ అహ్మద్ బెంచ్‌కే పరిమితం కానున్నారు. శ్రీలంకతో రెండో వన్డేకు భారత్ తుది జట్టు ఈ విధంగా ఉండే అవకాశాలు ఉన్నాయి. రోహిత్ శర్మ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, వాషింగ్టన్ సుందర్, కేఎల్ రాహుల్; అక్షర్ పటేల్; రియాన్ పరాగ్/ శివమ్ దూబె, కుల్‌దీప్ యాదవ్, మహమ్మద్ సిరాజ్, అర్షదీపన సింగ్ ఉంటారని అంచనా.

## డిపిఎల్ బ్రాండ్ అంబాసిడర్‌గా సెహ్వాగ్

**ఢిల్లీ:** ఢిల్లీ ప్రీమియర్ లీగ్ ప్రారంభ సీజన్ బ్రాండ్ అంబాసిడర్‌గా భారత్ మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ నియమితులయ్యాడు. ఈ మేరకు ఢిల్లీ ప్రీమియర్ లీగ్ (డీపీఎల్) శనివారం ఒక ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించింది. ఇక ఢిల్లీలోని అత్యుత్తమ ప్రతిభావంతులైన యువ క్రికెటర్లను ఒకే గొడుగు కిందకు తీసుకురావాలని ఢిల్లీ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ (డీడీసిఎ) లక్ష్యంగా పెట్టుకుంది. ఈ నేపథ్యంలో ఢిల్లీ ప్రీమియర్ లీగ్‌ను ప్రారంభించింది. ప్రీమియర్ లీగ్ ప్రారంభ ఎడిషన్‌లో 6 ఫ్రాంచైజీలు భాగం కానున్నాయి.

# వాణిజ్యం


# రూ.1.25 లక్షల కోట్లు బెజోస్ సంపద ఆవిరి

**వాషింగ్టన్, ఆగస్టు 3:** మాంద్యం భయాలు అమెరికా మార్కెట్లను ముంచేశాయి. అంతర్జాతీయ భౌగోళిక అనిశ్చితులతో అగ్రరాజ్య సూచీలు భారీగా పతనమయ్యాయి. ఫలితంగా దిగ్గజ కంపెనీ షేర్లు కుంగాయి. దీంతో ఒక్క రోజులోనే ప్రపంచ కుబేరుల సంపద భారీగా ఆవిరైంది. ముఖ్యంగా ఇ-కామర్స్ దిగ్గజం అమెజాన్ షేర్ల పతనంతో ఆ సంస్థ అధినేత జెఫ్ బెజోస్ సంపదలో ఏకంగా రూ.1.25 లక్షల కోట్లు ఆవిరయ్యాయి. అమెరికా కాలమానం ప్రకారం శుక్రవారం నాటి ట్రేడింగ్‌లో అమెజాన్ షేర్లు 8.8శాతం మేర నష్టాలను చవిచూశాయి. దీంతో బెజోస్ నికర సంపద 15.2 బిలియన్ డాలర్ల మేర తగ్గి 191.5 బిలియన్ డాలర్లకు పడిపోయిందని బ్లూమ్‌బర్గ్ బిలియనీర్స్ సూచి వెల్లడించింది. అమెజాన్ అధిపతి ఒక్కరోజులో ఈ స్థాయి నష్టాన్ని చూడడం ఇది మూడోసారి కావడం విశేషం. అంతకుముందు 2019 ఏప్రిల్ 4న తన విడాకుల ప్రకటన చేసిన నేపథ్యంలో ఆయన సంపద 36 బిలియన్ డాలర్ల మేర కుంగింది. ఆ తర్వాత 2022 ఏప్రిల్‌లోనూ అమెజాన్ షేర్లు 14శాతం మేర పతనమైనప్పుడు, బెజోస్‌కు భారీ నష్టం వాటిల్లింది. ఇక శుక్రవారం ఒక్కరోజే ప్రపంచంలోనే 500మంది అత్యంత సంపన్నుల మొత్తం నికర సంపదనలో ఏకంగా 134 బిలియన్ డాలర్ల మేర ఆవిరైంది. బిలియనీర్ ఎలాన్ మస్క్ 6.6 బిలియన్ డాలర్లు, ఒరాకిల్ కార్పొరేషన్ సహ వ్యవస్థాపకుడు లారీ ఎల్లిస్ 4.4బిలియన్ డాలర్ల నష్టాన్ని చవిచూశారు. మెటా అధిపతి మార్క్ జుకర్‌బర్గ్, గూగుల్ సహ వ్యవస్థాపకులు సెర్గీ బ్రిన్, ల్యారీ పేజ్ 3 బిలియన్‌డాలర్ల చొప్పున కోల్పోయారు. బ్లూమ్‌బర్గ్ బిలియనీర్స్ సూచి ప్రకారం, ప్రస్తుతం 235బిలియన్ డాలర్ల నికర సంపదతో టెస్లా అధినేత ఎలాన్ మస్క్ ప్రపంచ కుబేరుల జాబితాలో అగ్రస్థానంలో ఉన్నారు. బెజోస్ రెండో స్థానంలో ఉండగా, 182 బిలియన్ డాలర్లతో బెర్నార్డ్ ఆర్నాల్ట్ మూడో స్థానంలో కొనసాగుతున్నారు. మార్క్‌జుకర్‌బర్గ్, బిల్‌గేట్స్ తర్వాత స్థానాల్లో ఉన్నారు.



## ఎలక్ట్రిక్ వాహనాలపై సబ్సిడీ పథకం గడువు పెంపు

**న్యూఢిల్లీ, ఆగస్టు 3:** ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఎలక్ట్రిక్ వాహనాలకు డిమాండ్ అమాంతం పెరిగింది. ముఖ్యంగా భారతదేశంలో ప్రజలు పెరుగుతున్న పెట్రోల్ ధరల దెబ్బకు ఎలక్ట్రిక్ వాహనాలను ఆదరిస్తున్నారు. ప్రభుత్వాలు కూడా పెరుగుతున్న కాలుష్యం నుంచి రక్షణ ఎలక్ట్రిక్ వాహనాలపై ప్రత్యేక సబ్సిడీలను అందిస్తున్నాయి. దీంతో ఎలక్ట్రిక్ వాహనాలు ప్రజలకు తక్కువ ధరకే అందుబాటులో ఉంటున్నాయి. అయితే భారత ప్రభుత్వం ఇటీవల ఎలక్ట్రిక్ మొబిలిటీ ప్రమోషన్ స్కీమ్ (ఈఎంపిఎస్) 2024 పొడిగింపును ప్రకటించింది. గ్రీన్ మొబిలిటీని ప్రోత్సహించడంతో పాటు పర్యావరణ పరిరక్షణ కోసం ఈ స్కీమ్‌ను పెంచుతున్నట్లు స్పష్టం చేసింది. వాస్తవానికి జులై 31న ముగియనున్న ఈ పథకం ఇప్పుడు సెప్టెంబర్30 వరకు అమల్లో ఉంటుంది. ఈ నేపథ్యంలో ఇఎంపిఎస్ గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. ఏప్రిల్ 1న ప్రారంభమైన ఈఎంపిఎస్ 2024కి మొదట రూ.500 కోట్ల బడ్జెట్ కేటాయింపులు జరిగాయి. ఈ బడ్జెట్ ఇప్పుడు రూ.778 కోట్లకు పెరిగింది. ఈ పథకం 5,60,789 ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలుకు మద్దతు ఇచ్చేలా అందు బాటులో ఉంచారు. అయితే ఈ-రిక్షాలు, ఈ-కార్ట్‌లు వంటి ఎలక్ట్రిక్ త్రీ-వీలర్‌లను కూడా ప్రస్తుతం ఈ పథకం పరిధి లోకి



తీసుకొచ్చారు. అందువల్ల బడ్జెట్ పెరిగిందని నిపుణు లు చెబుతున్నారు. అధునాతన సాంకేతికతలను ప్రోత్సహించడానికి అధునాత బ్యాటరీలతోకూడిన ఎలక్ట్రిక్ వాహనాలకు మాత్రమే ప్రస్తుతం ప్రోత్సాహకాలను అందిస్తున్నారు. ఈ పథకం పరిమిత ఫండ్‌తో ఉంటుంది. ఇఎంపిఎస్ 2024లో కేటాయించిన సబ్సిడీ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనంలో ప్రతి కెడబ్ల్యూహెచ్ బ్యాటరీ సామర్థ్యంపై రూ.5000 గా ఉంటే, 2 కెడబ్ల్యూహెచ్ బ్యాటరీతో కూడిన ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనంపై రూ.10వేలు సబ్సిడీని అందిస్తున్నారు. అయితే ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలకు గరిష్ట సబ్సిడీ కూడా రూ.10వేలకే పరిమితంచేశారు. 2024బడ్జెట్‌లో భారతీయ మార్కెట్లోని ఎలక్ట్రిక్ వాహనాల రంగాన్ని మరింత బలోపేతం చేసేలా కీలక చర్యలు తీసుకున్నారని మార్కెట్ నిపుణులు వివరిస్తున్నారు.

## యుపిఐ పేమెంట్స్ రూ.20.64 లక్షల కోట్లు..

**న్యూఢిల్లీ, ఆగస్టు 3:** దేశంలో డిజిటల్ పేమెంట్స్ భారీగా పెరుగుతోన్నాయి. ముఖ్యంగా యూపీఐతో భారీగా లావాదేవీలు కొనసాగుతున్నాయి. డిజిటల్ ఆర్థికవ్యవస్థ అభివృద్ధిలో యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యుపిఐ) చాలా ముఖ్యమైన పాత్రపోషిస్తుంది. యుపిఐ ద్వారా చెల్లింపు చేయడం చాలా సులభంకావడంతో చాలా మంది యుపిఐని వాడుతున్నారు. నెల నెలకు యుపిఐ పేమెంట్స్ పెరుగుతోన్నాయి. జులైలో యుపిఐ చెల్లింపులు భారీగా పెరిగాయి. జులైలో యుపిఐ లావాదేవీలు కొత్త రికార్డును సృష్టించాయి. ఈ నెలలో యుపిఐ ద్వారా 1,444 కోట్ల లావాదేవీలు జరిగాయి. రూ.20.64 లక్షల కోట్లు ఒక ఖాతానుంచి మరో ఖాతాకు బదిలీ అయ్యాయి. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ) గణాంకాల ప్రకారం జూన్‌లో రూ.20.07 లక్షల కోట్ల లావాదేవీలు జరిగాయి. మేలో యుపిఐ ద్వారా రూ.20.44 లక్షల కోట్లు బదిలీ అయ్యాయి. యుపిఐ ద్వారా లావాదేవీలు రూ.20లక్షల కోట్లు దాటడం ఇది వరుసగా మూడోసారి. వార్షిక ప్రాతిపదికన జులై 2023లో యుపిఐ ద్వారా మొత్తం 9,964 కోట్ల లావాదేవీల ద్వారా రూ.15.33 లక్షల కోట్లు బదిలీ అయ్యాయి. గత సంవత్సరతో పోలిస్తే యుపిఐ లావాదేవీల సంఖ్యలో 45 శాతం, మొత్తంలో 35శాతం పెరుగుదల నమోదు అయింది. జూన్ 2024లో యుపిఐ ద్వారా 1,389 కోట్ల లావాదేవీల ద్వారా రూ.20.07 లక్షల కోట్ల బదిలీ అయ్యాయి. జూన్ నెలతో పోలిస్తే జులై నెలలో లావాదేవీల సంఖ్య 3.96 శాతం పెరుగుదల నమోదు అయింది. మొత్తం 2.84 శాతం పెరుగుదల ఉంది. యుపిఐని నియంత్రించే నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ప్రతి నెలా ప్రారంభంలో దేశవ్యాప్తంగా యుపిఐ లావాదేవీల గణాంకాలను విడుదల చేయడం విశేషం. ఎన్పీసిఐ భారతదేశంలో యుపిఐని నియంత్రిస్తుంది. యుపిఐ అనేది వర్చువల్ చెల్లింపు సేవ, దీనిద్వారా మీరు క్యూఆర్ కోడ్ ద్వారా ఎలాంటి బ్యాంకు ఖాతా, నంబర్ లేకుండానే ఒక ఖాతా నుంచి మరొక ఖాతాకు డబ్బును బదిలీ చేయవచ్చు.




## టెలికం సంస్థలకు ట్రాయ్ కొత్త రూల్స్..

**ముంబై, ఆగస్టు 3:** టెలికం కంపెనీలు తప్పనిసరిగా పాటించాల్సిన కొత్త నిబంధనలను టెలికం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) తాజాగా విడుదల చేసింది. ఈ నిబంధనలు పాటించని కంపెనీలకు జరిమానా విధించనున్నట్లు స్పష్టం చేసింది. ఇక ట్రాయ్ తీసుకొచ్చిన కొత్త సేవా నిబంధనల ప్రకారం, జిల్లా స్థాయిలో నెట్‌వర్క్ అంతరాయం కలిగితే పోస్ట్ పెయిడ్ కస్టమర్లకు అద్దెపై రిబేటు ఇవ్వాల్సి ఉంటుంది. అదే ప్రీపెయిడ్ వినియోగదారులకు అయితే కనెక్షన్ చెల్లుబాటు గడువు పెంచాలి. నెట్‌వర్క్ అంతరాయం 24 గంటలకు మించితే సర్వీసు ప్రొవైడర్లు అద్దెలో కొంత భాగాన్ని రిబేటుగా ఇవ్వాల్సి ఉంటుంది. పోస్ట్ పెయిడ్ వినియోగదార్లకు వచ్చే బిల్ సైకిల్లో వాటిని చూపించాలి. 12గంటలకుపైగా అంతరాయం ఉన్నా అద్దెలో రిబేటు లేదా వ్యాలిడిటీ కొనసాగింపునకు దానికి ఒక రోజుగానే పరిగణించాల్సి ఉంటుంది. వారం రోజుల్లోగా నెట్‌వర్క్ సమస్య లేకుండా చేయాలి. ప్రకృతి వైపరీత్యాల సందర్భంలో మాత్రమే ఈ ప్రయోజనాలను అందించాల్సిన అవసరం ఉండదు. నాణ్యతా ప్రమాణాలను పాటించడంలో విఫలమైతే కంపెనీలకు కనీస అపరాధ రుసుమును రూ.50వేల నుంచి రూ.లక్షకు పెంచింది ట్రాయ్. నిబంధనల ఉల్లంఘనల గ్రేడ్లను బట్టి రూ.లక్ష, రూ.2లక్షలు, రూ.5లక్షలు, రూ.10లక్షల మేర జరిమానాను విధిస్తుంది. ప్రైమరీ, సెల్యులార్ మొబైల్ సర్వీసెస్, బ్రాడ్ బ్యాండ్ సేవలు, బ్రాడ్ బ్యాండ్ వైర్లెస్ సేవలకు ట్రాయ్ కొత్త నిబంధనలు అమల్లోకి వస్తాయి.




## కాగ్నిజెంట్ ఫలితాల జోష్

**ముంబై, ఆగస్టు 3:** భారత ఐటి కంపెనీల్లో సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లను అధిక వేతనాలతో నియమించుకోవడం పై తీవ్ర వివాదాన్ని సృష్టించిన కాగ్నిజెంట్ సంస్థ తన త్రైమాసిక ఫలితాలను విడుదల చేసింది. ప్రస్తుతం చాలా మంది మార్కెట్లో వీటిని దేశీయ టెక్ కంపెనీలైన టిసిఎస్, హెచ్‌సిఎల్, విప్రో, ఇన్ఫోసిస్ సంస్థల ఫలితాలతో పోల్చి చూస్తున్నారు. అమెరికా ప్రధాన కార్యాలయంగా పనిచేస్తు న్న కాగ్నిజెంట్ జూన్ త్రైమాసిక లాభం 22.2 శాతం పెరిగి 566 మిలియన్ డాలర్లకు చేరుకుంది. అంతకు ముందు త్రైమాసికంలో 546 మిలియన్ డాలర్లుగా ఉంది. ఇవి భారతీయ ఐటిసేవల కంపెనీల కంటే ఎక్కువగా ఉండడం విశేషం. జూన్ త్రైమాసికంలో కాగ్నిజెంట్ ఆదాయం 4.85 బిలియన్ డాలర్లకు పెరిగింది. యేడాది కిందట ఇదే త్రైమాసికంలో కంపెనీ ఆదాయం 4.89 బిలియన్ డాలర్లుగా ఉంది. అయితే ఇక్కడ గమనించాల్సి న విషయం ఏమిటంటే కాగ్నిజెంట్ సిఇఒగా రవికుమార్ బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి కంపెనీ పనితీరు యాక్టివ్‌గా కొనసాగుతోంది. అయితే తర్వాతి కాలంలో కంపెనీ తన వ్యాపార ప్రయోజనం కోసం కార్యకలాపాలను అమెరికా కేంద్రంగా మార్చేసింది. ప్రస్తుతం అమెరికన్ కంపెనీగా కొనసాగుతున్నప్పటికీ కాగ్నిజెంట్ భారతదేశంలోనే ఎక్కువ మంది ఉద్యోగులను కలిగి ఉంది. కంపెనీ భవిష్యత్ అంచనాలను గమనిస్తే, 2024లో 19.3నుంచి 19.5 బిలియన్ డాలర్ల మధ్య ఆదాయాన్ని ఆశిస్తోంది. ఈ క్రమంలో జూన్ త్రైమాసికంలో మొత్తం ఉద్యోగుల సంఖ్య 8100 తగ్గి 3,36,300కి పడిపోయిందని పేర్కొంది. అలాగే అట్రిషన్ రేటు గతయేడాది ఇదేకాలంలో 19.9శాతం నుంచి ప్రస్తుతం పరిశీలనలో ఉన్న త్రైమాసికంలో 13.6శాతానికి చేరుకుంది. కాగ్నిజెంట్ జూన్ త్రైమాసిక లాభం 22.2శాతం పెరగడంతో దాని దేశీయ పోటీదారుల పరిస్థితి ఎలా ఉందనే కంప్యారిజెస్ పెరిగింది. ఈక్రమంలో టిసిఎస్ జూన్ త్రైమాసిక లాభం రూ.12,040 కోట్లుగా నమోదైంది. ఇదియేడాది ప్రాతిపదికన 9శాతం వృద్ధిని నమోదు చేసింది. అలాగే హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ నికర లాభం 20శాతం పెరిగి రూ.4,257 కోట్లకు చేరుకోగా, ఇన్ఫోసిస్ కేవలం 7.1శాతం వృద్ధితో రూ.6,368 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. ఇదే సమయంలో విప్రో ఏకీకృత నికర లాభం 4.6శాతం వృద్ధితో రూ.3,003 కోట్లుగా నమోదైంది.




## సావరిన్ గోల్డ్ బాండ్స్ ధర ఫిక్స్ చేసిన ఆర్‌బిఐ

**న్యూఢిల్లీ, ఆగస్టు 3:** దేశంలో చాలామంది ఇన్వెస్టర్లు డిజిటల్ రూపంలో గోల్డ్ కొనుగోలు చేసిన విషయం విదితమే. ఈ క్రమంలో రిజర్వ్‌బ్యాంకు ఆగస్టు5, 2016న జారీ చేసిన సావరిన్ గోల్డ్ బాండ్స్ రిడెమ్షన్ ధరను ప్రకటించింది. ఈ క్రమంలో సెంట్రల్ బ్యాంకు ఆగస్టు 5, 2024న మెచ్యూర్ అయ్యే సావరిన్ గోల్డ్ బాండ్స్ రిడెంప్షన్ ధరను గ్రాముకు రూ.6,938గా నిర్ణయించింది. ఇది వాస్త వంగా జారీ చేసిన ధర కంటే 122 శాతం అధికం. వాస్తవానికి ఆర్‌బిఐ ఆగస్టు 2016లో గోల్డ్‌బాండ్లను గ్రాము ధర రూ.3,119తో జారీచేసింది. ఈ క్రమంలో ఇన్వెస్టర్లు తమ పెట్టుబడిపై వార్షికంగా 2.75శాతం వడ్డీ రాబడిని కూడా అందుకున్నారు. దీనిని కూడా పరిగణనలోకి తీసుకుంటే 2016 ఆగస్టు సిరీస్ గోల్డ్ బాండ్స్ కొన్ని వ్యక్తుల రాబడి మొత్తం 144శాతం కంటే కొంచెం ఎక్కువకు చేరుకుంది. ఈ క్రమంలో వడ్డీ మొత్తం నేరుగా బాండ్ హోల్డర్ల ఖాతాలకు పంపబడుతుంది. రిజర్వ్ బ్యాంకు ప్రస్తుత రేటును జులై 29-ఆగస్టు 2, 2024రోజున మార్కెట్ విక్రయ ధర సగటును ప్రస్తుత రిడెంప్షన్ ధరగా నిర్ణయించింది. ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం సబ్‌స్క్రిప్షన్ వ్యవధికి ముందు వారంలో ఇండియా బులియన్ అండ్ జ్యుయెల్లర్స్ అసోసియేషన్ లిమిటెడ్ ప్రచురించిన 999 స్వచ్ఛత బంగారం ముగింపు ధర సాధారణ సగటు ఆధారంగా ఎస్‌జిబిల ధర నిర్ణయించబడుతుంది. వాస్తవానికి బంగారంపై పెట్టుబడులు పెట్టాలనుకునే వ్యక్తులు భౌతిక బంగారాన్ని హోల్డ్ చేయడానికి ప్రత్యామ్నాయంగా ఈ బాండ్లు ప్రవేశపెట్టబడ్డాయి. ప్రభుత్వం తరపున ఈ బాండ్ల జారీ అధికారంగా ఆర్‌బిఐ కలిగి ఉంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14